VISALAANDHRA Phone No. 75301 ఉదయం ★★★ Regd. No. H/VJ/47

విశాలాంధ్ర

704620

సంపుటి 25 సంచిక 101 | విజయవాడ 26—7—75 శనివారం | 6 పేజీలు 25 పైసలు

విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
నెలకు	రు. 7-50	రు. 8-10
3 నెలలకు	22-50	24-30
6 నెలలకు	44-00	47-60
సంవత్సరమునకు	88-00	95-20

ఆదివారంతో సహా దినపత్రిక 25 పైసలు

వెయ్యి రూపాయల నాణాలు
ముద్రణకు లోక్‌సభలో బిల్లు

న్యూఢిల్లీ, జూలై 25

వెయ్యి రూపాయల నాణాలు ముద్రించడానికి అనుమతి కోరుతూ నేడు లోక్‌సభలో బిల్లును ప్రవేశపెట్టారు.

భారత నాణాలముద్రణా చట్టం మేరకు వంద రూపాయలను మించి నాణాలు ముద్రించడంపై ఆంక్షలున్నాయి. చట్టాన్ని సవరించి ఆంక్షలను తొలగించడానికి బిల్లును ప్రతిపాదించారు.

దేశంలో ఇప్పటికి 10, 20, 50 రూపాయల నాణాలు మాత్రమే చెలామణిలో వున్నాయి.

ప్రభుత్వరంగ పెట్టుబడుల పెరుగుదలకు అవకాశాలు
లోక్‌సభకు సమర్పించిన 1975-76 వార్షిక ప్రణాళిక పత్రంలో వివరణ

న్యూఢిల్లీ, జూలై 25

ధరల స్థిరీకరణ ప్రయత్నాలు ఆశించిన ఫలితాల్ని యిచ్చినట్లయితే ప్రభుత్వ రంగంలో పెట్టుబడులు పెట్టే వేగం గణనీయంగా వుండగలదని 1975-76 సంవత్సరానికి సంబంధించి ప్రకటించిన వార్షిక ప్రణాళికలో పేర్కొన్నారు.

ఈ సంవత్సర ప్రణాళిక రెండవ వార్షిక కార్యక్రమాన్ని లోక్‌సభకు ప్రణాళికా శాఖ స్టేట్ మంత్రి ఐ. కె. గుజ్రాల్ సమర్పించారు.

ప్రభుత్వం తీసుకున్న వివిధ చర్యలు, తీసుకోబోయే చర్యల ఫలితంగా ప్రైవేటు రంగం పెట్టుబడులు కూడా పెరగవచ్చునని ప్రణాళిక తెలిపారు. తత్ఫలితంగా ఆర్థిక రంగంలో మొత్తం పెట్టుబడులు గత కొన్ని సంవత్సరాలలో సాధించిన దానికన్నా ఎక్కువగా వుండవచ్చును.

1975-76 వార్షిక ప్రణాళిక పెట్టుబడులు రు. 5978 కోట్లు వుంటాయి. 1974-75 సంవత్సరం పెట్టుబడులకన్నా యీ పెట్టుబడులు 24 శాతం ఎక్కువ. ప్రభుత్వరంగ విస్తర్ల ఉత్పత్తుల విలువ, అలాగే ప్రభుత్వ రంగ అదనపు నిల్వలకు వాణిజ్య బాంకు లిచ్చే అప్పులను పరిగణనలోకి తీసుకున్నట్లయితే ప్రణాళిక పెట్టుబడులు రు. 5978 కోట్ల కన్నా చాలా ఎక్కువగా వుంటాయి.

ఆర్థిక వ్యవస్థనుండుపున్న అనివార్యమైన అవసరం స్థిరత్వంతోపాటు అభివృద్ధిని సాధించటమని ప్రణాళికా పత్రంలో పేర్కొన్నారు. అభివృద్ధి వ్యూహాన్ని రూపొందించేటప్పుడు ఆర్థిక వ్యవస్థను ఎదుర్కొనే భాగంగా పంపిణీ పరిగణనలను దృష్టిలో వుంచుకోవాలని పత్రంలో చెప్పారు.

వాతావరణ పరిస్థితులు అనుకూలంగా [illegible] పెరుగుతుందని భావించిన పక్షంలో 1975-76లో ఆహార ధాన్యాల ఉత్పత్తి 1140 లక్షల టన్నులు వుంటాయి. నూనె విత్తనాలు, ప్రత్తి, జనుము సంబంధించి 10 లక్షల టన్నులు, 60 లక్షల బేళ్ళు, 67 లక్షల బేళ్ళుగా పెట్టుకున్నారు. ఈ లక్ష్యాలను సాధించినట్లయితే వ్యవసాయ ఆర్థిక వ్యవస్థ సంతృప్తికరమైన అభివృద్ధి రేటును సాధించగలదు.

పారిశ్రామిక రంగంలో బొగ్గు ఎరువులు, పెట్రోలియం ఉత్పత్తులకు ప్రణాళికలో ప్రాధాన్యత నివ్వటం జరిగింది. గత సంవత్సరంతో పోల్చితే ఈ సంవత్సరం పారిశ్రామిక పెరుగుదల ఎక్కువగా వుంటుందని ప్రణాళికా పత్రంలో వూహించటం జరిగింది.

1974-75 రెండవ అర్థ భాగంలో ధరల పెరుగుదల ధోరణి తగ్గుముఖం పట్టినప్పటికీ యిది నిరంతరం ఆందోళన కలిగించే అంశంగానే మిగిలివున్నది. నిత్యావసర వస్తువుల ప్రభుత్వ పంపిణీ యంత్రాంగాన్ని క్రమబద్ధం చేయటం, పటిష్టం చేయటంతోపాటు పంపిణీ వ్యయాన్ని తగ్గించటం, ముఖ్యంగా నిర్మాణ, నిర్వహణ పద్ధతులను మెరుగుపరచుకోవాలని ప్రణాళిక సూచించింది.

ప్రస్తుత పరిస్థితిలో ప్రభుత్వమే కొన్ని వస్తువుల ధరలు హెచ్చించటంపట్ల చాలా జాగ్రత్తగా వుండాలని, యితర వస్తువుల ధరల హెచ్చింపు ప్రభావాన్ని కట్టి కార్యకలాపాలపై ప్రభావాన్ని దృష్టిలో వుంచుకుని ఇటువంటి నిర్ణయాలు చేయవలసి వుంటుంది.

వాణిజ్యలోటు, చెల్లింపుల పరిస్థితిని ప్రస్తావిస్తూ దిగుమతుల బిలు పెరగటానికి త్వరితంగా రు. 1096 కోట్ల వాణిజ్యలోటు ఏర్పడటానికి ఇంధనం, ఎరువులు, ఆహారం, నాన్ ఫెర్రస్ లోహాల దిగుమతుల ప్రభావమే కారణం. ఒక్క ఆహార ధాన్యాల దిగుమతికే 1974-75లో రు. 650 కోట్లు వ్యయమయిందని ప్రణాళికాపత్రం వివరించింది.

ఎగుమతివ్యూహంలో కీలక రంగాలలో అధారపడటాన్ని తగ్గించుకునేందుకు గట్టి చర్యతోపాటు ఎంపిక చేసుకున్న రంగాలలో ముందుకుపోయే విధంగా వుండాలి. నూనె వినియోగాన్ని తగ్గించేందుకు ప్రత్యేక ధరల విధానాలను కొనసాగించాలి. నూనె స్థానే బొగ్గు వినియోగించే ప్రోత్సాహాన్ని కొనసాగించాలి. ఆహార ధాన్యాల ఉత్పత్తి, సేకరణను పెంచే కార్యక్రమాలకు, విధానాలకు ప్రత్యేక ప్రాధాన్యత నివ్వాలి.

ఆహారధాన్యాల ఉత్పత్తి లక్ష్యం తగ్గింపు

న్యూఢిల్లీ, జూలై 25

1975-76 సంవత్సరానికి మనదేశంలో 114 కోట్ల టన్నుల ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేయాలనే లక్ష్యంగా పెట్టుకున్నారు.

గత సంవత్సరపు లక్ష్యం 118 కోట్ల టన్నులు.

ఉత్పత్తిలక్ష్యాన్ని, అవసరమైన ఉత్పత్తిని దృష్టిలో పెట్టుకొని తగ్గించటం జరిగిందని 1975-76 పార్లమెంటుకు సమర్పించిన వార్షిక ప్రణాళికలో తెలుపబడింది.

పార్లమెంటు సమావేశం పొడిగింపు

న్యూఢిల్లీ, జూలై 25

జూలై 28తో ముగియవలసిన లోక్‌సభ సమావేశాల్ని మూడు రోజులపాటు, రాజ్యసభ సమావేశాల్ని రెండు రోజులపాటు పొడిగించటం జరిగింది.

పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ కె. రఘురామయ్య నేడు లోక్‌సభలో ప్రకటించారు.

ఈ మార్పు ప్రకారం జూలై 31 వరకు లోక్‌సభ, 30వ తేదీ వరకు రాజ్యసభ సమావేశం జరుగుతాయి.

రాజ్యసభ సమావేశ పొడిగింపు విషయం రాజ్యసభలో పార్లమెంటరీ వ్యవహారాల స్టేట్ మంత్రి శ్రీ ఓమ్ మెహతా తెలియజేశారు.

మీసా నిబంధనల దుర్వినియోగం జరుగదు
హోం మంత్రి హామీ

న్యూఢిల్లీ, జూలై 25

మీసా నిబంధనలను అధికారులు దుర్వినియోగం చేయకుండా ప్రభుత్వం తగు జాగ్రత్తలు తీసుకున్నదని హోం మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు లోక్‌సభలో హామీ యిచ్చారు.

మీసా క్రింద సంక్రమించే అధికారాలను జాగ్రత్తగా ప్రయోగించాలని ముఖ్యమంత్రులందరికీ ప్రధాని సలహా యిచ్చారని అయన అన్నారు. బిల్లును సభ ఆమోదించింది.

సభ ఆమోదించిన బిల్లు ప్రకారం మీసా క్రింద అరెస్టు చేయబడిన వారెవరైనా శాసన్‌లా, సాధారణ్‌లా, వ్యక్తి స్వేచ్ఛ క్రింద కోర్టులకు వెళ్ళడానికి వీలులేదు.

డిటెన్యూల కుటుంబాలవారు జైలులో గల తమ వ్యక్తిని కలుసుకోవడానికి వీలు లేదని వచ్చిన ఆరోపణలను హోంమంత్రి ఖండించారు. వారిని కుటుంబ సభ్యులు, లాయరు కలుసుకోవటాన్ని క్రమబద్ధం గావించటం జరుగుతుందని అయన అన్నారు.

కొలంబో, జూలై 25

ఉభయ దేశాల మధ్య తిరిగి క్రికెట్ పోటీలను ప్రారంభించాలన్న భారత ప్రతిపాదనను పాకిస్తాన్ తిరస్కరించింది.

పాక్ క్రికెట్ కంట్రోల్ బోర్డు ఈ మేరకు భారత బోర్డుకు కేబుల్ పంపించింది.

ఆర్థిక నేరస్థులు కోర్టుల కెళ్ళకుండా చర్యలు
సుబ్రహ్మణ్యం వెల్లడి

న్యూఢిల్లీ, జూలై 25

పన్నుల ఎగవేత లాంటి ఆర్థిక నేరాలపై జరిగే దర్యాప్తును ఆటంకపరచేందుకు స్వార్థపరులు కోర్టులకు వెళ్ళకుండా కాపాడేందుకు అవసరమైతే రాజ్యాంగాన్ని కూడా సవరించడం కూడా జరుగుతుందని ఆర్థిక మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడు లోక్‌సభలో వెల్లడించారు.

ఆర్థిక (సవరణ) బిల్లుపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ ప్రభుత్వం ఈ అంశాన్ని పరిశీలిస్తున్నదని ఆయనన్నారు.

సాలీనా ఎనిమిదివేల రూపాయల వరకు ఆదాయంగల వారికి ఆదాయపన్ను మినహాయింపు యివ్వడానికి ఉద్దేశించబడిన ఈ బిల్లును సభ ఆమోదించింది.

వ్యక్తి స్వేచ్ఛకు సంబంధించిన అంశమైతే సహజంగా కోర్టులు అవసరమైన రక్షణ యిస్తాయి. కాని ఆర్థిక నేరాలకు సంబంధించిన ప్రత్యేకంగా దర్యాప్తు జరుగుతున్న దశలో కోర్టులకు వెళ్ళి స్టే తెచ్చుకోవటం జరుగుతున్నదని అది దర్యాప్తును దెబ్బతీస్తున్నదని అయన అన్నారు.

ఈ సందర్భంగా పెద్ద పెద్ద సంస్థల పని తీరుపై సర్కార్ కమిషన్ నివేదికను ఆయన ప్రస్తావించారు.

20 కోట్ల ఆస్తుల స్వాధీనం

గత రెండు సంవత్సరాల్లో ఆదాయపు పన్ను శాఖ జరిపిన 20 వేల దాడులలో దాదాపు రు. 20 కోట్ల ఆస్తి స్వాధీనం చేసుకోవటం జరిగిందని యిది సముద్రంలో పిడికెడు లాంటిదనీ, స్వాధీనం చేసుకొన్న రికార్డులను పరిశీలించినచో గుప్త ధనం ఎంతో బయటపడవచ్చునని ఆయన అన్నారు.

ఈ బిల్లు క్రింద ప్రధాని ప్రకటించిన ఆర్థిక కార్యక్రమంలోని ఒక అంశాన్ని అమలు పెడుతున్నామన్నారు.

ఈ బిల్లు మధ్యతరగతి ప్రజలకు సహాయకారిగా వుండగా ఆర్థిక కార్యక్రమంలో మిగతా అంశాలు పేద ప్రజలకు ప్రయోజనం చేకూర్చుతాయని ఆయన అన్నారు.

ఆదాయపు పన్ను మినహాయింపు పరిధి పదివేల రూపాయలకు పెంచాలనే డిమాండును శ్రీ సుబ్రహ్మణ్యం తిరస్కరించారు.

పదివేల రూపాయల వేతనం పొందే వుద్యోగికి రెండువేల రూపాయల మేరకు కోత వుంటుందని అందువలన అతడు పన్ను చెల్లించవలసిన పని వుండదని మంత్రి అన్నారు.

సాలీనా పదకొండువేల రూపాయల ఆదాయం గల వ్యక్తి 900 యిన్స్యూరెన్సు ప్రావిడెంటు ఫండ్ కట్టినచో అతడు కూడా ఎటువంటి పన్ను చెల్లించాల్సిన పని లేదని ఆయన అన్నారు.

తర్వాత శ్రీయుతులు రామావతార శాస్త్రి, ఎస్. ఎమ్. బెనర్జీ (కమ్యూనిస్టులు) కె. సూర్యనారాయణ, ఎస్. ఆర్. దామని, కార్తిక్ ఒరాన్, పి. కె. ఘోష్, రామ్‌జీలాల్ వర్మ, రామగోపాలరెడ్డి, యం. పి. దాదా, ఎస్. ఎస్. మహాపాత్ర, సి. భట్టాచార్య (అంతా కాంగ్రెస్) జి. విశ్వనాథన్ (డి. ఎం. కె) రామ్ హెడా (ఇండి)లు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్‌కు 800 టన్నుల కాగితం
విద్యార్థులకు ఎక్సర్‌సైజ్ పుస్తకాలకై

న్యూఢిల్లీ, జూలై 25

ఎక్సర్‌సైజు పుస్తకాలు ముద్రించి విద్యార్థులకు కంట్రోల్ రేట్లకు అమ్మడానికి గాను కేంద్ర పరిశ్రమల మంత్రిత్వశాఖ వివిధ రాష్ట్రాల కో-ఆపరేటివ్ కన్స్యూమర్ ఫెడరేషన్‌లకు 12వేల టన్నుల తెల్లకాగితం కేటాయించింది.

ఆంధ్రప్రదేశ్‌కు 800 టన్నులు, గుజరాత్‌కు 800 టన్నులు, కేరళకు 80 టన్నులు, కర్నాటక్‌కు 700 టన్నులు, బీహార్‌కు 700 టన్నులు, తమిళనాడుకు 1300 టన్నులు, ఉత్తరప్రదేశ్‌కు 1800 టన్నులు, పశ్చిమ బెంగాల్‌కు 1000 టన్నులు, ఒరిస్సాకు 400, పంజాబ్‌కు 400, రాజస్థాన్‌కు 300 టన్నుల వైట్‌ప్రింట్ కేటాయించారు.

పిడుగుపడి ఏడుగురు మృతి
తమిళనాడులో

మద్రాసు, జూలై 25

తమిళనాడులోని అనేక ప్రాంతాలలో భారీ వర్షాలవలన పిడుగులు పడినందువల్ల వారం రోజులలో ఏడుగురు వ్యక్తులు తమ ప్రాణాలను కోల్పోయారు.

6 గురు వ్యక్తులు పిడుగుపాటు వలన మరణించగా, ఒక బాలుడు గోడ కూలి పడినందున మరణించాడు.

తమిళనాడు రాష్ట్రమంతటా గత మూడు రోజులుగా ఎడతెరిపిలేని వర్షాలు పడ్డాయి.

మదురై జిల్లాలోని తిరుపరన్ కుండ్రం, వప్పూర్ గ్రామాలలో పిడుగుపడి నలుగురు వ్యక్తులు మరణించారు.

తిరునల్వేలి జిల్లా, కలాకడ్ గ్రామంలో పిడుగుపడి యిద్దరు స్త్రీలు మృతిచెందారు. రామనాథపురం జిల్లా ఇదాయిక తూకలో గోడ కూలి ఒక బాలుడు మరణించాడు.

చెంగల్‌పట్‌లో
పిడుగుపడి బాలుని మృతి

చెంగల్‌పట్‌కు 8 కి. మీ. దూరంలో వున్న అవుతూర్ గ్రామంలో పిడుగుపడి 5 సంవత్సరాల బాలుడు మరణించాడు. మరో యిద్దరికి గాయాలు తగిలాయి.

గాయపడ్డవారిని ఆసుపత్రిలో చేర్పించారు.

గుడిమీద పిడుగు

గత బుధవారంనాడు దక్షిణ శ్రీలంకలోని ఒట్టిగాడు గ్రామంలోని ఒక గుడిపై పిడుగుపడి 5 గురు వ్యక్తులు మరణించారు. అనేకమందికి గాయాలు తగిలాయని పోలీసు వర్గాలు తెలియజేశాయి.

పిడుగుపడిన సమయంలో 50 మంది భక్తులు గుడిలో వున్నారు.

కె.జి.ఆర్. అయ్యర్ మృతి

గౌహతి, జూలై 25

అస్సాం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. జి. ఆర్. అయ్యర్ నేడు హృద్రోగంతో మరణించారు. అయన వయస్సు 55. భార్య, ఇద్దరు కూతుర్లు వున్నారు.

అయన గౌహతి మెడికల్ కాలేజి ఆసుపత్రిలో మరణించారు.

ఆగస్టు 15లో మిగులు భూమి అప్పగించాలి
కాంగ్రెస్ వాదులందరికీ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుని విజ్ఞప్తి

హైదరాబాద్, జూలై 25

ఆగస్టు 15 లోగా తమ వద్దగల మిగులు భూమిని కాంగ్రెస్ వాదులంతా అప్పగిస్తూ డిక్లరేషను దాఖలు చేయాలని వచ్చే పదిహేను రోజులలోగా తమ వద్దగల మిగులు భూమిని అప్పగిస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావును ఆదర్శంగా తీసుకోవాలని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ వెంకట నారాయణ నేడు విజ్ఞప్తి చేశారు.

జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు, జిల్లా పరిషత్ ఛైర్మన్లు, పంచాయతి సమితి అధ్యక్షులు, రాష్ట్రస్థాయి వ్యవసాయ సంస్థల ఛైర్మన్లను ఆయన పై విధంగా కోరారు.

డిక్లరేషన్లు అన్ని సకాలంలో పూర్తి అయ్యేటట్లుగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, జిల్లా పరిషత్ ఛైర్మన్లు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తర్వాత సంస్థకు గల మంది పేరున పంపాలని ఆయన అన్నారు.

కమిటీ అధ్యక్షులు తమ వద్దగల మిగులు భూమిని రెండు వారాలలోగా అప్పగించాలని జూలై 22న రాష్ట్ర మంత్రివర్గం చేసిన నిర్ణయాన్ని సమర్థిస్తూ లెజిస్లేచర్ పార్టీ కార్యదర్శి శ్రీ పుల్లారెడ్డి ప్రస్తావించారు.

ఈ వరకు పూరించవలసిన ఒక ప్రొఫార్మాను కూడా సర్క్యులర్‌తోపాటు జతపరిచారు.

కాంగ్రెస్ శాసన సభ్యులకు ఆదేశం

హైదరాబాదు, జూలై 25

వచ్చే సెప్టెంబరు నెలాఖరులోగా తమ వద్దగల మిగులు భూమిని తమకు సంబంధించిన ల్యాండ్ ట్రిబ్యునల్స్‌కు అప్పగించాలని ప్రదేశ్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ తమ శాసనసభ్యులందరిని ఆదేశించింది.

ల్యాండ్ ట్రిబ్యునల్స్‌కు అప్పగించినట్లు లెజిస్లేచర్ పార్టీ ఆఫీసుకు తెలియజేయాలని సర్క్యులర్‌లో తెలియజేసింది.

మంత్రులు, యం. పి. లు, ఎం. ఎల్. ఎ. లు, యం. యల్. సి. లు జిల్లాపరిషత్ ఛైర్మన్లు, పంచాయతీసమితి అధ్యక్షులు, జిల్లాకాంగ్రెస్

ప్రధాన మంత్రితో లక్ష్మణ్‌దాస్ భేటీ

న్యూఢిల్లీ, జూలై 25

ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ మంత్రి శ్రీ [illegible] లక్ష్మణదాస్ నేడు ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీని కలుసుకున్నారు. ఆమె ప్రకటించిన 20 అంశాల ఆర్థిక కార్యక్రమాన్ని రాష్ట్రంలోని పంచాయితీరాజ్ సంస్థల ద్వారా సత్వరం అమలు జరుపుతామని శ్రీ లక్ష్మణ్‌దాస్ హామీ యిచ్చారు.

ప్రధాన మంత్రికి మద్దతు ప్రకటిస్తూ 40 వేల మంది రాష్ట్ర పంచాయితీరాజ్ కో-ఆర్డినేషన్ కమిటీ వుద్యోగులు ఆమోదించిన తీర్మానాన్ని అయన శ్రీమతి గాంధీకి సమర్పించారు.

శ్రీ లక్ష్మణదాస్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ డి. కె. బారువాను కూడా కలుసుకున్నారు. ఎ. ఐ. సి. సి. ప్రకటించిన విధానాలను త్వరితంగా [illegible] పంచాయితీరాజ్ సంస్థల ద్వారా అమలు జరిపేందుకు తోడ్పడవలసిందిగా శ్రీ బారువాను కోరారు.

యూనియన్ మంత్రులు శ్రీయుతులు జగజీవన్‌రామ్, ఉమాశంకర్ దీక్షిత్, కె. బ్రహ్మానందరెడ్డి, కె. రఘురామయ్య, కె. సి. పంత్, షానవాజ్ ఖాన్, శంకర్ దయాళ్‌శర్మ, ఐ. కె. గుజ్రాల్, ఎ. పి. శర్మలను కూడా శ్రీ లక్ష్మణదాస్ కలుసుకున్నారు.

అపోలో భువికి రాక
ఫోర్డ్‌కు బ్రెజ్నెవ్ అభినందన సందేశం

హ్యూస్టన్, జూలై 25

ముగ్గురు ఆస్ట్రోనాట్లతో అమెరికా అంతరిక్ష నౌక అపోలో నేటి తెల్లవారుజామున సురక్షితంగా పసిఫిక్ సముద్రంలో దిగింది.

మొదట అపోలో దిగగానే నీళ్ళలో 8 [illegible] దూసుకుపోయింది. తర్వాత బెలూన్ల సాయంతో తిన్నగా పైకి తేలింది.

నౌక కమాండర్ "మేమంతా సవ్యంగా వున్నామని" తెలిపారు.

కమాండర్ థామస్ స్టాఫర్డు మొదట అపోలో నౌకనుండి బయటకు వస్తుండగా నౌకలోనుండి సైనిక సంగీతం వినిపించారు.

తర్వాత మిగతా ఇద్దరు ఆస్ట్రోనాట్లు బయటకు వచ్చారు.

ముగ్గురూ ప్రక్కనేవున్న నౌకపైకి ఎక్కి డెక్ మీద నడిచారు.

కమాండర్ స్టాఫర్డు మైక్రోఫోన్ వద్ద కెళ్ళి "అపోలో కార్యక్రమం గొప్పగా ముగిసింది. దోలెజు దౌత్య కార్యక్రమం అందులో జరిగింది" అన్నారు.

ఈ సందర్భంగా ప్రపంచంలో అనేకమందికి నేను కృతజ్ఞతలు తెలపాలి అన్నారు.

తరువాత అమెరికా అధ్యక్షుడు ఫోర్డు టెలిఫోన్‌లో ఆస్ట్రోనాట్లతో మాట్లాడుతూ వారికి సుస్వాగతం పలికారు.

ప్రస్తుత అంతర్జాతీయ సహకారానికి మీ కార్యక్రమం ఒక నూతన పరిణామాన్ని సంతరింప చేసింది." అని ఫోర్డు అన్నారు.

బ్రెజ్నెవ్ అభినందనలు

మాస్కో, జూలై 25

అపోలో భూమిపై దిగిన సందర్భంగా సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి లియోనిడ్ బ్రెజ్నెవ్ అమెరికా అధ్యక్షుడు ఫోర్డుకు అభినందన సందేశం పంపారు.

అయన తన సందేశంలో అంతర్జాతీయ శాంతిస్థాపన, దౌత్యప్రాముఖ్యతయూ, సోవియట్ అమెరికా సంబంధాల ప్రాధాన్యతను ప్రస్తావించారని టాస్ తెలిపింది.

లియోనిడ్ బ్రెజ్నెవ్ ముగ్గురు అపోలో ఆస్ట్రోనాట్లను కూడాఅభినందిస్తూ సందేశం పంపారు.

అమెరికాకు సోవియట్ చంద్రశిలలు

మాస్కో, జూలై 25

చంద్ర శకటం లూనా-20 చంద్రశిలల రెండు ముక్కలను సోవియట్ యూనియన్ నిన్న అమెరికాకు బహూకరించింది.

1972లో లూనా-20 యీ చంద్రశిలలను సేకరించుకుని తిరుగొచ్చింది. ఒక చంద్రశిల బరువు 37.4 మిల్లీగ్రాములు, మరో చంద్రశిల బరువు 43.4 మిల్లీగ్రాములు వున్నాయి.

సోవియట్ విజ్ఞానశాస్త్ర అకాడమీ ఉపాధ్యక్షుడు ఎ. పి. వినోగ్రాడోవ్ యీ చంద్రశిలలను ఇక్కడి అమెరికా రాయబార కార్యాలయంలోని శాస్త్రవిభాగ కౌన్సిలర్ ఎగాన్ లోర్టిమ్నర్‌కు అందజేశారు.

చంద్రశిలల నమూనాలను మార్పిడి చేసుకోవాలనే సోవియట్-అమెరికా ఒప్పందంలో భాగంగా యీ నమూనాలను అందచేయటం జరిగింది.

భవిష్యత్ పరిశోధనలపై అధ్యయనం

మానవుడితో రోదసి పరిశోధనల అధ్యయనంపై అమెరికా, సోవియట్ అంతరిక్ష శాస్త్ర నిపుణులు యీ సంవత్సరం ఆఖరులో సమావేశమవుతారని సోవియట్ విజ్ఞానశాస్త్ర అకాడమీ తాత్కాలిక అధ్యక్షుడు వ్లాడిమిర్ కొటెల్నికోవ్ చెప్పారు.

ఈ విషయమై రెండుదేశాలమధ్య రెండు నెలలక్రితమే అంగీకారం కుదిరిందని పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ ఆయనన్నారు.

ఉమ్మడి కార్యక్రమాన్ని రూపొందించేందుకుగాను ఒక అనుభవం నుండి మరొకరికి ఎంత లాభకరమో అధ్యయనం చేయటం జరుగుతుందని యిదే పత్రికా గోష్ఠిలో పాల్గొన్న అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ ఉపాధ్యక్షుడు లౌన్‌డాన్స్ అన్నారు.

రేపో మాపో నివేదిక
కాంగ్రెసు సబ్ కమిటీచే

న్యూఢిల్లీ, జూలై 25

ప్రధాని నూతన ఆర్థిక కార్యక్రమం అమలులో ప్రజలను పాల్గొనేలా చేయడానికి ఉద్దేశించి ఏర్పాటు చేయబడిన సబ్ కమిటీ ఒకటి రెండు రోజులలోనే తన నివేదిక అందచేయబోతున్నది.

ఏడుగురు సభ్యులుగల సబ్ కమిటీ నేడిక్కడ సమావేశమయి గంటన్నరసేపు చర్చించింది.

అనంతరం సబ్ కమిటీ కన్వీనర్, ఎ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ పి. వి. నరసింహారావు విలేకరులతో మాటాడుతూ సబ్ కమిటీకి వివిధ ప్రాంతాలనుంచి అనేక సలహాలు, సూచనలు వచ్చాయని వాటిని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని తెలిపారు.

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ నిర్ణయం మేరకు ఈ సబ్ కమిటీని ఏర్పాటుచేసిన విషయం పాఠకులకు తెలిసిందే.

సెలెక్టు కమిటీచే లోక్‌సభకు నివేదిక

న్యూఢిల్లీ, జూలై 25

కస్టమ్స్ టారిఫ్ బిల్లుకు సంబంధించిన సెలెక్టుకమిటీ నేడు లోక్‌సభకు తన నివేదిక సమర్పించింది.

సబ్‌కమిటీ కస్టమ్స్ టారిఫ్ బిల్లుకో కొద్దిగా మార్పులు చేసింది.

టర్కీపై ఆయుధ సరఫరా ఆంక్షల రద్దుకు తిరస్కృతి:
అమెరికా పార్లమెంట్ తీర్మానం

వాషింగ్టన్, జూలై 25

టర్కీకి ఆయుధ సరఫరాపై ఆంక్షలు ఎత్తివేసేందుకు అమెరికా అధ్యక్షుడు గెరాల్డ్ ఫోర్డు ప్రతిపాదించిన రాజీ ఒప్పందాన్ని ప్రతినిధుల సభ 223, 206 ఓట్లతో తిరస్కరించింది.

గత ఫిబ్రవరిలో సైప్రస్ సంక్షోభం సందర్భంగా, ఆయుధ సరఫరాపై ఆంక్షలు విధించటం జరిగింది.

ఆయుధ సరఫరా [illegible] ప్రతినిధుల సభను అంగీకరింపచేసేందుకు ఫోర్డు, విదేశాంగమంత్రి హెన్రీ కిసింజర్‌లు కోరారు. అయన ఆంక్షలను ఎత్తివేసేందుకు అనుకూలంగా 45-44 ఓట్లతో సెనేట్ అంగీకరించింది.

ఆయుధ సరఫరాపై ఆంక్షలు కొనసాగించటంవల్ల [illegible] ప్రమాదం తెచ్చిపెడుతుందని ఫోర్డు, కిసింగర్‌లు వాదించారు.

అజోర్స్ దీవులలో అల్లర్లు
పోర్చుగల్ నౌక పయనం వార్తల ఖండన

లిస్బన్, జూలై 25

అజోర్స్ దీవులలోని టెర్సిరా దీవిలో తిరుగుబాటును అణచివేసేందుకు పోర్చుగీసు నౌకాదళాలను పంపించినట్లు వచ్చిన వార్తలను అధికార వర్గాలు ఖండించాయి.

టెర్సిరా దీవికి 320 కిలోమీటర్ల దూరంలో వున్న సావ్ మిగ్యుల్ దీవిలోనే పోర్చుగల్ యుద్ధనౌక వున్నదని యీ వర్గాలు చెప్పాయి. టెర్సిరా వద్ద అమెరికా వైమానిక స్థావరం వున్నది.

టెర్సిరా గవర్నర్, మేయర్, యితర స్థానిక అధికారులు రాజీనామా చేసిన తర్వాత యుద్ధ నౌకను పంపించినట్లు లిస్బన్ వార్తా పత్రికలు ప్రకటించాయి. స్థానిక రేడియో స్టేషనును తిరుగుబాటుదారులు స్వాధీనం చేసుకున్నట్లు పత్రికలు తెలిపాయి.

టెర్సిరా దీవిలో వాతావరణం పూర్తిగా ప్రశాంతతో నిండి వున్నదని కమ్యూనిస్టు పార్టీ అనుకూల దినపత్రిక తెలిపింది.

ఈ వర్గాలపై వ్యాఖ్యానించేందుకు లిస్బన్‌లో సైనికాధికారులు నిరాకరించారు.

బొగ్గు కార్మికుని మృతి

కొత్తగూడెం, జూలై 25

ఈ నెల 21న ఏడవ ఇంక్లయిన్‌లో పనిచేస్తుండగా బాపాని చంద్రయ్య అనే బొగ్గు కార్మికుడు అకస్మాత్తుగా మరణించాడు.

చావు కారణం తెలియరాలేదు. అయన వెనుక భార్య, నలుగురు కుమార్తెలు వున్నారు.

సింగరేణి బొగ్గుగని కార్మికుల సెంట్రల్ కౌన్సిల్ అయన మృతికి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసింది.

వాహనాలకు సైలెన్సర్స్
పోలీసు కమిషనర్ ప్రకటన

హైదరాబాదు, జూలై 25

సాధ్యమైనంత మేరకు శబ్దాన్ని తగ్గించడానికి వాహనాలకు సైలెన్సర్స్ అమర్చాలని పోలీసు కమీషనర్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

మోటారు వాహనాలకు సైలెన్సర్స్ అమర్చుకోకపోవటం నిబంధనల ప్రకారం నేరమని దీనిని ఉల్లంఘించినవారిపై కేసు పెట్టటం జరుగుతుందని అయన అన్నారు.

కాలంలోగా సైలెన్సర్స్ అమర్చాలని, వారం రోజుల తరువాత సైలెన్సర్స్ లేని వాహనాలను పట్టివేయటం జరుగుతుందని ఆయన అన్నారు.

పటిష్ఠవంతంగా పంపిణీ యంత్రాంగం
సివిల్ సప్లయిస్ కమిషనర్ల సమావేశంలో కేంద్ర మంత్రులు శ్రీ చటోపాధ్యాయ, శ్రీ జార్జి ఉద్ఘాటన

న్యూఢిల్లీ, జూలై 25

కంట్రోలు వస్త్రం యితర నిత్యావసర వస్తువులను బలహీనవర్గాలకు సరఫరా చేసే పంపిణీ వ్యవస్థను పటిష్ఠం చేయవలసిన అవసరం ఎంతైనా వున్నదని కేంద్ర వాణిజ్యమంత్రి శ్రీ డి. పి. చటోపాధ్యాయ, సివిల్ సప్లయిస్ స్టేట్ మంత్రి శ్రీ ఎ. సి. జార్జిలు నేడిక్కడ అన్నారు.

రాష్ట్రాల కోఆపరేటివ్ సొసైటీల రిజిస్ట్రార్లు, ఆహారం, సివిల్ సప్లయిస్ కమిషనర్లు, వినియోగదారుల సహకార సంఘాల ఫెడరేషన్ అధ్యక్షుల రెండు రోజుల సమావేశంలో పై మంత్రులు ప్రసంగించారు.

జాతీయ వినియోగదారుల సహకార ఫెడరేషన్ ఏర్పాటుచేసిన ఈ సమావేశం కంట్రోలు వస్త్రం, యితర నిత్యావసర వస్తువులను కొన్ని పట్టణాలలో పంపిణీకి సంబంధించిన సమస్యలపై సమావేశం చర్చిస్తుంది.

కంట్రోలు వస్త్రం ఉత్పత్తి పరిశీలనకు ముఖ్యంగా బలహీనమైన మిల్లులను, జాతీయ కార్పొరేషన్ మిల్లులను దెబ్బతీయకుండ కొన్ని చర్యలు తీసుకోవటం జరుగుతుందని చటోపాధ్యాయ తన ప్రసంగంలో హామీ యిచ్చారు.

కంట్రోలు వస్త్రం ఉత్పత్తిలో యిప్పుడు గణనీయమైన నష్టం వస్తున్నదని, ప్రత్యేకంగా బలహీన మిల్లులకు, జాతీయ కార్పొరేషన్ మిల్లులకు ఎక్కువ నష్టం వస్తున్నదన్నారు. నిల్వల విడుదలలో జాప్యం, చెల్లింపులు లేకపోవటం ఫలితంగా మిల్లు నిధులు స్తంభించిపోకుండా చూడాలన్నారు.

కంట్రోలు వస్త్రం నిల్వలు మిల్లుల వద్ద 90 వేల బేళ్ళ స్టాకు నిల్వ చేయబడివున్నవని తెలిపారు. ఒకనెల ఉత్పత్తికిమించి నిల్వలు పేరుకుపోకుండా కంట్రోలు వస్త్రం పంపిణీ చేసే పథకాన్ని కోఆపరేటివ్ సొసైటీలు రూపొందించాలని శ్రీ చటోపాధ్యాయ కోరారు.

కంప్యూటర్ల నిర్వహణ కార్పొరేషన్
హైదరాబాద్ కేంద్రంగా ఏర్పాటుకు నిర్ణయం

న్యూఢిల్లీ, జూలై 25

కంప్యూటర్ల నిర్వహణ కార్పొరేషన్‌ను ఏర్పాటుచేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

విదేశాల నుండి దిగుమతి చేసుకొన్న కంప్యూటర్ల గురించి ప్రత్యేక శ్రద్ధ అవసరమని ఎలక్ట్రానిక్స్ శాఖ సిఫారసుపై కార్పొరేషన్ ఏర్పాటు చేసినట్లు అధికార ప్రతినిధి వివరించారు.

హైదరాబాద్‌లో ప్రధాన కార్యాలయం కలిగి వుండే కార్పొరేషన్ దిగుమతి చేసుకొన్న అన్ని కంప్యూటర్ల నిర్వహణ బాధ్యతను స్వీకరిస్తుంది.

ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో మార్పులు
మెక్సికో, శ్రీలంక విజ్ఞప్తి

కొలంబో, జూలై 25

అంతర్జాతీయ సంక్షోభాలను, వివాదాలను తొలగించటంలో సహాయపడేందుకుగాను ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో గణనీయమైన మార్పులు చేయాలని మెక్సికో, శ్రీలంకలు కోరాయి.

వర్ధమాన దేశాల్లో నెలకొనివున్న ఆర్థిక పరిస్థితిని పరిగణనలోకి తీసుకున్న తర్వాత రెండు దేశాలు యీ విజ్ఞప్తి చేశాయి.

మెక్సికో అధ్యక్షుడు లూయిస్ ఎచవేరియా శ్రీలంక పర్యటన సందర్భంగా వెలువడిన సంయుక్త ప్రకటనలో యీ విషయాలను తెలియచేశారు.

దేశాల ఆర్థిక హక్కులు బాధ్యతల నిబంధనావళి సూత్రాల ఆధారంగా నూతన ఆర్థిక వ్యవస్థను ఏర్పాటుచేయవలసివున్నదని చర్చల సందర్భంగా మెక్సికో అధ్యక్షుడు, శ్రీలంక ప్రధాన మంత్రి శ్రీమతి బండారునాయకే అంగీకరించారని సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

అరాచకానికి దారితీసే పరిస్థితుల నివారణ

ఉత్పత్తి పెంపుకు నూతన అవకాశాలను వినియోగిస్తామని ప్రధాని

న్యూఢిల్లీ, జూలై 24

తన ప్రభుత్వానికి వ్యతిరేకంగా కొన్ని ప్రతిపక్షాలు సాగించిన ఆందోళన జయప్రదమై ఉంటే దేశంలో విపరీతమైన అలజడి, విచ్ఛిన్నం చివరికి అరాచకం తప్పి ఉండేదని ప్రధాని శ్రీమతి గాంధీ అన్నారు.

ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం తీవ్రచర్యలు తీసుకోవడం అనివార్యమైందని మెక్సికన్ జర్నలిస్టులిచ్చిన ఇంటర్వ్యూలో ఆమె చెప్పారు.

అత్యవసర పరిస్థితిని ఎత్తివేసే తేదీ ఎప్పుడో చెప్పలేనన్నారు. కానీ ఈ అవకాశాన్ని తీసుకుని మా ప్రణాళికల్లో కార్యక్రమాలను అమలుపరచదలచుకుంటున్నాం అన్నారు.

దేశాన్ని ఏకతాటిపై నిలబెట్టేందుకు కాంగ్రెస్ తప్ప మరొక పార్టీ లేదు. ప్రముఖం పేర ప్రజల మెజారిటీలు కాంగ్రెసుతో ఉన్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్న చిన్న వర్గాలు తాము తమ స్వార్థ ప్రయోజనాలకు ముప్పు వచ్చిందనుకుంటున్నారు. అల్లకల్లోలం ఉంటే దాన్ని అవకాశం చేసుకోవచ్చునని తీవ్ర మితవాదులూ, తీవ్ర అతివాదులూ ఏకమై చేరారు.

గత వారాలుగా విపరీతమయిన అరాచకం, హింసాకాండ పెరుగుతున్నాయి. ఏదో ఆందోళన, సమ్మె లేకుండా ఒక్కరోజైనా గడవలేదు అందువల్ల ఈ తీవ్ర చర్య అవసరమయింది.

విశృంఖలత

ప్రజాస్వామ్యమంటే బాధ్యత. అంతే గాని అందరికీ విశృంఖలత కాదు. భావ ప్రకటనా స్వాతంత్ర్యం, సభా స్వేచ్ఛలను అనుమతించడం ప్రభుత్వ బాధ్యత, అయితే ప్రభుత్వ పనితీరును స్తంభింప చేయకుండా ఉండే బాధ్యత ప్రతిపక్షాలకూ కొంత ఉంది.

కాని ఇక్కడున్నది కేవలం స్వేచ్ఛ కాదు, విశృంఖలత. ప్రజాస్వామ్యం ఇచ్చే స్వేచ్ఛనే వాడుకుని ప్రజాస్వామ్యాన్నే నాశనం చేయబోయారు. ముఖ్యంగా మాకు వ్యతిరేకంగా ఈ పార్టీలు కొన్నింటికి ప్రజాస్వామ్యంపై ఎన్నడూ నమ్మకం లేదు.

క్రమశిక్షణ

అత్యవసర పరిస్థితివల్ల మేం చెప్పకుండానే క్రమశిక్షణ వచ్చింది. ఈ కొత్త వాతావరణాన్ని వినియోగించుకుని ఉత్పత్తిని పెంచాలని, నూతన కార్యకలాపాలు చేపట్టాలని ఆశిస్తున్నాం.

భారత విధానాన్ని ప్రధానంగా అలీన విధానాన్ని ఎన్నడూ వ్యతిరేకించే కొన్ని దేశాలున్నమాట నిజం.

ప్రస్తుత పరిస్థితులలో వారు నిర్వహించే పాత్ర ఏమిటో చెప్పడం కష్టం. కొందరు ప్రతిపక్ష సభ్యులకు విదేశీ డబ్బు ముట్టింది,

ఇల్లు మారేనాటి ఇబ్బందులు

"ఒక ఇంటి నుండి మరో ఇంటికి మారాలంటేనే ఎన్నో ఇబ్బందులొస్తాయి. మరి 60 కోట్ల మంది ప్రజలు ఒక యుగం నుండి మరో యుగానికి మారాలంటే కష్టాలు తప్పవు" అని శ్రీమతి గాంధీ అన్నారు.

తన నివాస గృహానికి వచ్చిన మహిళలనుద్దేశించి ఆమె మాట్లాడారు. ప్రభుత్వం కొన్ని చర్యలు తీసుకోక తప్పింది కాదని, ఇది తాత్కాలికమైన అవసరమేనని అన్నారు. నూతన ఆర్థిక కార్యక్రమం అమలుకు మహిళలు తోడ్పడాలన్నారు.

విదేశీ వత్తాసు వచ్చింది, కొన్ని విదేశీ శక్తులు వారికి సహకరిస్తున్నారని ప్రచారం చేశారు.

నియంత

ఇక నన్ను నియంత అని పిలవటం గురించి. ఏ చర్యలూ తీసుకోక ముందు మంచి ప్రతిపక్షం ఆ మాట చెపుతోంది. నాలుగేళ్ళ క్రితం ఎన్నికల్లోనూ, తర్వాత మేం అంత పెద్ద మెజారిటీతో గెలిచిన తర్వాత కూడా, వారా వివాదం ఇస్తూనే ఉన్నారు.

గాంధీజీ చెప్పిన అహింసా విధానాన్ని నమ్ముతారా లేక భారత్ ఆయుధాల నిల్వను నమ్ముతారా అని ఒక విలేకరి ప్రశ్నించగా "మేము మధ్యేమార్గం కూడా అనుసరిస్తాము" అని శ్రీమతి గాంధీ సమాధానమిచ్చారు.

నిరాయుధీకరణ

ప్రపంచంలో మొత్తం నిరాయుధీకరణ జరగాలని భారత్ కృషి చేస్తోంది. పొరుగువారైతే దురాక్రమణను ఎదుర్కోలేని స్థితిలో మేం ఉండలేం అన్నారు.

భారత రక్షణ వ్యయం పెరుగుతున్నదని గురించి ప్రశ్నించగా, "[illegible] సంవత్సరాల్లో రక్షణ, [illegible] భారత్ తగిన శ్రద్ధ చూపలేదు. రెండు దురాక్రమణలను ఎదుర్కొన్న తర్వాతనే మేం రక్షణకు కేటాయింపులు ఎక్కువ చేయాల్సి వచ్చింది. తర్వాత యుద్ధాలను మేం తిప్పికొట్టాల్సి వచ్చిందన్నారు.

ఫాసిజం

ఫాసిజం అంటే ఒక చిన్న ముఠా ఒక మెజారిటీ అధికారాన్ని ఎలాగో ఒక విధంగా హస్తగతం చేసుకోవాలనుకోవడం, ప్రజా

స్వామ్యాన్ని నాశనం చేయజూసింది. ఒక వర్గం ప్రయోజనాలకే పని చేసింది.

"మేమిక్కడ అలాంటి దేమీ చేయలేదు. స్వేచ్ఛాయుతమైన ఎన్నికలలో నెగ్గాము. పార్లమెంటులో మూడింట రెండు వంతుల మెజారిటీ మాకుంది. అయినాసరే ప్రతిపక్షంలో చిన్న ముఠా ప్రభుత్వ విధానాన్ని అపహాస్యం చేస్తోంది.

"[illegible] మా సైన్యాన్ని రెచ్చగొడుతున్నారు. పారిశ్రామిక కార్మికులను రెచ్చగొడుతున్నారు. స్కూళ్ళు, కాలేజీలు వంటి సంస్థల్లో హింసా చర్యలకు పాల్పడాలని విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారు."

అటంబాంబు

భారత దేశానికి అటంబాంబు లేదు. మరే ఇతర బాంబూ లేదు.

కానీ మా శాస్త్రజ్ఞుల జ్ఞాన వికాసం తెలుసుకోకుండా నిరోధించాలని మేం కోరుకోవడం లేదు, ఆ విజ్ఞానాన్ని దేశాభివృద్ధికి వినియోగించాలనుకుంటున్నాం.

మహిళ

అడుగున పడి ఉన్నవారి ఉద్యమంలో భాగమే మహిళా విముక్తి ఉద్యమం.

జులై 31 న కేరళ అసెంబ్లీ సమావేశం

తిరువనంతపురం, జూలై 24

కేరళ శాసనసభ జూలై 31 వ తేదీ ఉదయం 9 గంటలకు సమావేశమౌతుందని నేడు అధికార ప్రకటన తెలియజేసింది.

ఆర్డినెన్సుల స్థానంలో మూడు బిల్లులు, 39 వ రాజ్యాంగ సవరణ బిల్లు ధృవీకరణ సభ పరిశీలనకు రావచ్చునని తెలుస్తున్నది.

12 నెలల కాలంలో రు. 50 లక్షలు గడించిన స్మగ్లర్

బొంబాయిలో అరెస్టు

బొంబాయి, జూలై 24

పేరుమోసిన స్మగ్లర్, హాజీ మస్తాన్ సన్నిహితుడు అయిన యూపేంద్రసింగ్ బక్షిని నేటిరాత్రి అరెస్టు చేసినట్టు కస్టమ్స్ అధికారులు పి. టి. ఐ. కి. తెలిపారు.

ఇంతకాలం ఢిల్లీ, రాజస్థాన్ల మధ్య తిరుగుతూ బక్షి అరెస్టునుంచి తప్పించుకుంటున్నాడు

గత 12 నెలల కాలంలో స్మగ్లింగ్ ద్వారా బక్షి మొత్తం రు. 50 లక్షలు గడించాడని వారు తెలిపారు.

11మంది అధికార తొలగింపు

యు. పి. ప్రభుత్వంచే

లక్నో జూలై 24

అసమర్థత తదితర కారణాల ప్రాతిపదికగా రాష్ట్ర రవాణా శాఖకు చెందిన 11 మంది అధికార్లను ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఉద్యోగం నుండి తొలగించినట్లు నేటిక్కడ విడుదలైన అధికార ప్రకటన తెలిపింది.

వీరిలో ముగ్గురు గెజిటెడ్ ఆఫీసర్లు కూడా ఉన్నారు.

హామీల అమలుకు గడువు

కేంద్ర హోంశాఖ ఆదేశం

న్యూఢిల్లీ, జూలై 24

పార్లమెంటులో ప్రభుత్వం ఇచ్చిన హామీలనన్నింటిని మూడు మాసాలలోగా అమలు చేయాలని కేంద్ర హోంశాఖ తన అధికారులను ఆదేశించింది.

వీలైనంత వరకు కాలపరిమితి లోగా అన్ని చర్యలూ తీసుకోవాలని కోరింది.

అనివార్య కారణాల వల్ల గడువు లోగా హామీలను నెరవేర్చలేక పోయినట్లయితే వ్యవధిని పొడిగించుటానికి పార్లమెంటు అనుమతి కోరాలనికూడా ఆదేశించారు.

ఎరువుల ధరలు తగ్గింపుకై విజ్ఞప్తి

ఖమ్మం, జూలై 22

రసాయనిక ఎరువుల ధరలను తగ్గిస్తూ ఇటీవల ప్రభుత్వం ప్రకటన చేసినా, ఇంతవరకూ అమలులోకి రాలేదు.

ప్రైవేటు డీలర్లు, సహకార సంస్థలు ఆ ఉత్తర్వులు పంపలేదని కారణంగా పాత ధరలకే అమ్ముతున్నారు.

గత సంవత్సరం రసాయనిక ఎరువుల ధరలు విపరీతంగా పెరిగినందువల్ల రైతులు అనేక ఇబ్బందులకు గురికావలసి వచ్చింది.

ప్రభుత్వం ఈ విషయంలో ఏమాత్రం ఆలస్యం చేయకుండా ప్రకటించిన రేట్లకే ఎరువులను అమ్మేటట్లుగా చూడాలని ఖమ్మం జిల్లా రైతుసంఘ కార్యదర్శి శ్రీ కర్నాటి కృష్ణయ్య విజ్ఞప్తి చేశారు.

బోటు డ్రైవర్ల ట్రేడ్ యూనియన్ సమావేశం

కాకినాడ జూలై 21

కోస్టల్ ఆంధ్ర మెకనైజుడు బోటు డ్రైవర్స్ అండ్ లస్కర్స్ ట్రేడ్ యూనియన్ సమావేశం జూలై 9 న ఇక్కడ శ్రీ మల్లాడి స్వామి అధ్యక్షతన జరిగింది.

ప్రధాని ఆర్థిక పథకానికి సమావేశం తన సమర్థనం తెలియజేసింది

లీజుల్లోను బోటుల చేపల వేటకునంపే పద్ధతిని అధికారికంగా అమలు జరపాలని, [illegible] కోటవన్నటికి దానిని అమలు జరిపించవలసిందని [illegible] లీజుల్లో బోటుపై నిర్బంధంవల్ల అదనంగా ఒక అస్కారును నియమించి ముగుసు అన్కార్లు పొందవలసిన అవసరం లేదని, ఆ నటుగురికి పంచుకున్న ఆ కమ పద్ధతిని రక్షించాలని ఈ సమావేశంలో ఒక తీర్మానం ఆమోదించారు.

యూనియన్ ఉపాధ్యక్షులు శ్రీ కరి కృష్ణమ్మ, సంయుక్త కార్యదర్శి శ్రీ బొడ్డపల్లి రామరాజు, సభ్యుడు శ్రీ బాడి నాగేశ్వరరావు ప్రభృతులు మత్స్య పారిశ్రామికుల సాధక బాధకాలను వివరించారు. యూనియన్ లో సభ్యులుగా చేరి దాని ఎదుగుదలకు కృషి చేయవలసిందని వారు బోటు డ్రైవర్లకు, అస్కార్లకు విజ్ఞప్తి చేశారు.

ఆరోగ్యశిక్షణా కేంద్రం

కాళహస్తి, జూలై 22

సత్యవేడు సమితిలోని చిన్న పాండూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ల శిక్షణా శిబిరాన్ని సమితి అధ్యక్షులు శ్రీ యస్. ఆర్. కన్నయ్యరెడ్డి, ప్రారంభించారు. 40 రోజుల ఈ కార్యక్రమంలో డాక్టరు, హెల్త్ సూపర్ వైజర్ [illegible] కార్యకర్తలకు వైద్యము, ప్రసూతి చికిత్స, మాతా శిశు సంరక్షణ, కుటుంబనియంత్రణ అంటు వ్యాధుల గురించి శిక్షణ ఇస్తున్నారు

జమ్మూ కాశ్మీర్ ప్రభుత్వోద్యోగులకు కరువుభత్యం పెంపు

శ్రీనగర్, జూలై 24

నెలకు రు. 950 వరకు వేతనం పొందుతున్న తన ఉద్యోగులకు జమ్మూ కాశ్మీర్ ప్రభుత్వం కరువుభత్యాన్ని పెంచివేసింది,

రాష్ట్రశాసన మండలిలో ముఖ్యమంత్రి తరపున రాష్ట్రరెవెన్యూ మంత్రి శ్రీ సోనం నర్బూ ఒక ప్రకటన చేస్తూ కరువు భత్యం పెంపువల్ల రాష్ట్రప్రభుత్వానికి సంవత్సరానికి రు. 3.6 కోట్లు అదనంగా ఖర్చవుతుందని ఆయన చెప్పారు.

హోం గార్డులతో సహా రెగ్యులర్ ప్రభుత్వ ఉద్యోగులందరికి రు. 15 నుండి రు. 20 వరకు పెరుగుతాయని ఆయన చెప్పారు.

ఈ పెరుగుదల జూన్ ఒకటవ తేదీ నుండి అమలులోకి వస్తుంది.

పెన్షనర్లు, రోజువారీ వేతనం పొందే పర్మినెంట్ చేయబడిన కార్మికులకు, గ్రామ చౌకీదార్లకు కూడా సహాయం చేయటం జరుగుతుందని ఆయనన్నారు.

చంద్రగిరి పంచాయతీ సమితిలో కొరత పరిస్థితులు

తిరుపతి, జూలై 22

చిత్తూరు జిల్లా చంద్రగిరి పంచాయతీ సమితిలో తిండి కరువు, నీటి కొరతలను చర్చించేందుకై యీ నెల 10 న అత్యవసర సమితి సమావేశము జరిగినది. శ్రీ పట్టాభి రామిరెడ్డి అధ్యక్షత వహించారు, చంద్రగిరి ఆర్. డి. వో, తహసీల్దారు ప్రత్యేకముగా హాజరైనారు.

మల్లవరం అధ్యక్షులు శ్రీ వెంకట రామానాయుడు మాట్లాడుతూ సమితి పరిధిలోని ఆర్థిక పల్లెల్లో ప్రభుత్వ నుండి నీటి బావులు లేవని చెప్పారు. అన్ని బావులు దాదాపు ఎండిపోయినవి. కూతంబ్రపేట, బాకరాపేట, 3 ఫర్లాంగుల దూరంనుండి నీళ్ళను బావులనుండి తెచ్చుకుంటున్నారు. సమితి యందు బోర్లువేయమని పంపిన రిగ్గు రెండు నెలలు పనిచేసి 3 బోర్లు వేసినది. చంద్రగిరి మల్లవరంలలో భూమిలో 80 అడుగుల వరకు హోల్సు దింపి వాటిని అలాగేవదిలివేశారు. బోర్లువేయు అధికారులు ఎవరితోను సంప్రదించలేదు. వారి ఇష్టము వచ్చినట్లు వేస్తూ కాలాన్ని శ్రమను వృధా చేస్తున్నారు, వేయబడిన బోరులు చెడిపోతే మరల రిపేరు చేసేదిలేదు. ఈ కారణమువలన రిగ్గు ప్రజలు పూర్తిగా ఉపయోగించుకుండలేదు. సమితిలో వున్న మొత్తం 130 గ్రామాలలో చౌక ధాన్యపు అంగళ్ళు 1 గ్రామాలలో మాత్రమే వున్నవి. వీటిలో 1 లేక 1½ మూట చెక్కెర యివ్వటం [illegible] అందేం, అన్నారాందన్లలో పంచాయితీలో 18 గ్రామాలున్నవటికి బియ్యంగాని చెక్కెరగాని యివ్వటంలేదని వివరించారు.

శ్రీపి రామకృష్ణ, శ్రీ భానుదీవరెడ్డి, శ్రీ చెంచురెడ్డి శ్రీ రఘునాథరెడ్డి వగైరా పరిశీలించు తాలూకా ఆఫీసుకు చిన్న పి.ఎల్ సప్లయిస్ అధికారులు [illegible] ఏవిధముగ ప్రజలను పీడిస్తున్నది వివరించారు

అన్నీ విన్న ఆర్. డి. వో శ్రీరామమూర్తి సమాధానమిస్తూ రిగ్గు పనిచేయు విషయమును జిల్లా కలెక్టరుతో సంప్రదించి సక్రమముగా అది పనిచేయునటు సమితి అన్ని గ్రామాలలో బోర్లు వేయునట్లు గట్టి ప్రయత్నం చేస్తామని చెప్పారు డీ.ఎస్ [illegible] అధికారిపై యిటీ ఫిర్యాదులు రావటంతో వారిపై తగిన చర్య తీసుకుంటామని హామీ యిచ్చారు. చౌక ధాన్యపు అంగళ్ళను అన్ని గ్రామాలకు పెంచేందుకు ప్రయత్నిస్తామంటూ తక్కువ గ్రామాలకు దానిని కష్టమని చెప్పారు.

శ్రీమతి ఇందిరాగాంధీ 20 సూత్రముల కార్యక్రమమును, అత్యవసర పరిస్థితి విధింపును ఎత్తిచూపుతూ శ్రీ రఘునాథ రెడ్డి ప్రతిపాదించిన తీర్మానము ఏకగ్రీవముగా ఆమోదించబడినది.

410 బస్తాల సిమెంట్ అమ్మకం

కాంగ్రెస్, కమ్యూనిస్టుపార్టీల ఆధ్వర్యాన

చిలకలూరిపేట, జూలై 24

చిలకలూరిపేటలో కమ్యూనిస్టుపార్టీ, కాంగ్రెసు కార్యకర్తలు, 410 బస్తాల సిమెంటును స్వాధీనం చేసుకొని కంట్రోలు రేటుకు అమ్మించారు.

ఈనెల 21న సిమెంటు డీలర్ల [illegible] చెందిన 190 బస్తాల సిమెంటును, శ్రీ నాగ వెంకట విజయదుర్గా ట్రాన్స్ పోర్టు కంపెనీకి చెందిన 60 బస్తాల సిమెంటును రెండు గిడ్డంగుల నుండి స్వాధీనం చేసుకొని కంట్రోలు రేటుకు బస్తా రు. 18.75 చొప్పున చిల్లరగా అమ్మించారు.

నేడు సిమెంటు వ్యాపారి కొత్తూరు కోటయ్య గిడ్డంగి నుండి మరో 160 బస్తాలను స్వాధీనపరచుకొని కంట్రోలు రేటుకు అమ్మించారు.

ఈ కార్యక్రమానికి కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీయుతులు కనం నరసింగరావు, చెరుకుపల్లి మోహనరావు, నంగినేని సుబ్బారావు, [illegible] నాగయ్య, వి. వీరయ్య, కాంగ్రెసు నాయకులు అందెల జాకబ్ గాంధీ, దారా ముస్తాఫా నాయకత్వం వహించారు.

పులివెందుల కాల్వ వచ్చే సంవత్సరానికి పూర్తి

ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాదు, జూలై 24

తుంగభద్ర హైలెవెల్ కెనాల్ ప్రాజెక్టు పథకంలో భాగంగా కడప జిల్లాలోని మూడు కోట్ల రూపాయల వ్యయంతో కూడిన పులివెందుల కాలువ వచ్చే సంవత్సరానికి పూర్తవుతుంది

ఈ విషయాన్ని ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు చెప్పినట్లుగా అయిన్ని ఈరోజు కలుసుకున్న మాజీ శాసనసభ్యులు శ్రీ డి. నారాయణ రెడ్డిగారు.

ఈ పథకం పూర్తయితే పులివెందుల తాలూకాలోని [illegible] ప్రాంతాల్లో 20 హెక్టార్ల భూమికి నీటి పారుదల సౌకర్యం కలుగుతుంది.

నాల్గవ తరగతి ఉద్యోగుల విజ్ఞప్తి

నందికొట్కూరు, జూలై 21

నాల్గవ తరగతి ఉద్యోగుల గృహ నిర్మాణాల కోసం పెట్టుకున్న దరఖాస్తులను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా నందికొట్కూరు నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం నాయకులు యిటీవల తహసిల్దారును కలుసుకొని విజ్ఞప్తి చేశారు.

ఈ విషయమై వెంటనే తాను తగిన చర్యలు తీసుకోగలనని తహసీల్దారు ప్రతినిధివర్గానికి హామీ యిచ్చారు.

ఇండ్ల స్థలాల ఒక్కొక్కరికి ఐదు సెంట్ల చొప్పున భూమి యివ్వటానికి, 500 రూపాయల చొప్పున ఋణసహాయం చేయుటానికి కూడా తహసీల్దారు హామీ యిచ్చారు

తహసీల్దారును కలుసుకున్నవారిలో సంఘ కార్యదర్శి శ్రీ టి వాసుకొండయ్య, అధ్యక్షులు శ్రీ జి నరసింహాచారి, కోశాధికారి శ్రీ యస్. కె. మౌలాలి వున్నారు.

అత్యవసర అధికారాల అమలు

గుజరాత్ ముఖ్యమంత్రి వివరణ

గాంధీనగర్, జూలై 24

కేంద్రం ప్రకటించిన అత్యవసర అధికారాలను, ఆర్థిక కార్యక్రమ చర్యలను తమ ప్రభుత్వం అమలుపరచడం లేదన్న ప్రతిపక్ష విమర్శను గుజరాత్ జనతా ఫ్రంట్ ముఖ్యమంత్రి శ్రీ బాబూభాయ్ పటేల్ నేడు శాసనసభలో త్రోసిపుచ్చారు.

1975-76 సంవత్సరం బడ్జెట్ పై రెండురోజులు జరిగిన చర్చను ముగిస్తూ ఆయన పై విధంగా అన్నారు. గత నెల 26 న అత్యవసర పరిస్థితి ప్రకటించింది లగాయితు తమ ప్రభుత్వం ఇప్పటికి 700 మందిని నిర్బంధించిందని కేంద్రం ఆదేశాలను అమలుపరుస్తున్నామనుటకు అదే నిదర్శనమని ఆయన అన్నారు.

అరెస్టయినవారిలో సిండికేట్, జన సంఘ్, సోషలిస్టుపార్టీ, బి ఎల్. డి, లోక్ సంఘర్ష సమితులకు చెందినవారున్నారు.

[illegible] ఉపసంహరించుకున్నందుకు ఆ విషయమై కూడా తాము తగిన చర్యలు తీసుకున్నామన్నారు

అనధికార తీర్మానం త్రోసివేత

స్వార్థపరవర్గాలు, విచ్ఛిన్నకర శక్తుల అక్రమ కార్యకలాపాలను యథాతథంగా కొనసాగిస్తున్నాయని వారిపై తగిన చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్న [illegible] రాష్ట్ర ప్రభుత్వం అభినందిస్తున్నదని పేర్కొంటూ ప్రవేశపెట్టిన అనధికార తీర్మానాన్ని గుజరాత్ శాసనసభ తిరస్కరించింది

కాంగ్రెస్ సభ్యులు శ్రీ అమీర్ సింగ్ చౌదరి ప్రతిపాదించిన అనధికార తీర్మానాన్ని మూజువాణి ఓటుతో సభ తిరస్కరించింది

నిషేధించబడిన సంస్థలకు చెందినవారిని 11 మందిని అధికార్లు అరెస్టు చేశారని అంతకుముందు హోంమంత్రి సభకు తెలిపారు.

ఖమ్మం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు [illegible] మంజూరుచేసిన ఋణాలను కలెక్టర్ శ్రీ పి.ఎ.ఆర్.కె. ప్రసాద్ చెక్కురూపంలో అందజేస్తున్నారు. వేదికపై అర్బన్ బ్యాంకు అధ్యక్షులు మహ్మద్ ఇస్మాయిల్, కో-ఆపరేటివ్ ఆఫీసర్ మహమ్మద్ అలీ ఉన్నారు.

అంగోలాలో పెకింగ్ విచ్ఛిన్న చర్యలు

మాస్కో, జూలై 25

అంగోలా ప్రస్తుత పరిణామాలలో పెకింగ్ విధ్వంసక చర్యలను చేస్తున్నదని టాస్ ఎత్తిచూపింది.

టాస్ రాజకీయ వ్యాఖ్యాత అంగోలా పరిణామాలపై ఒక వ్యాసంరాస్తూ చైనా పాత్రను ఖండించారు

ఆయనింకా ఇలా పేర్కొన్నారు:

అంగోలాకు పెకింగు పెనుమంటలు చేరవేస్తున్న ఆయుధాలతో నయా వలసవాద శక్తులు దేశంలోని నిజమైన దేశభక్త శక్తులతో పోరాడుతున్నారు. అంగోలాలోని అనంత సహజ సంపద తమ చేతిలోనుండి జారకుండా వుండేందుకు అమెరికా బహుళజాతి గుత్తసంస్థలు తోడ్పడుతున్న అభివృద్ధి నిరోధక వ్యవస్థ "అంగోలా జాతీయ విముక్తి సంఘటన (ఎఫ్. ఎన్. ఎల్. ఎ) చైనా ఆయుధాలను అందజేస్తోంది. అందుచేతనే యీ సంఘటన అంగోలా పాపులర్ లిబరేషన్ మూవ్ మెంట్ (ఎం. పి. ఎల్. ఎ) ను ప్రధాన శత్రువుగా భావిస్తోంది. ఎం. పి ఎల్. ఎ. సామ్రాజ్యవాద వ్యతిరేక విధానాన్ని అనుసరిస్తూ, అంగోలాలో వాస్తవమైన ప్రజాతంత్రం ఏర్పరచాలని పూనుకొన్న సంస్థ

ఎఫ్. ఎన్. ఎల్. ఎ. [illegible] నుండి ఆయుధాలు దండిగా వున్నాయని [illegible] లేకుండా చెప్పుకున్నారని [illegible] ప్రకటిస్తున్నారు.

[illegible] ప్రపంచంలో భయోత్పాతం కలిగిస్తున్న [illegible] సేనలకు చైనా నిపుణులు శిక్షణ యిస్తున్నారు. అంగోలాలోని ఆఫ్రికను ప్రజ [illegible] విముక్తి చేయుటగాక ఆక్రమణ కారి సైన్యాలు, [illegible] అంగోలాలో శాంతిస్థాపన అక్కరలేదని చెపుతున్నట్లు [illegible] స్వాతంత్ర్యం, అభివృద్ధి కోసం పోరాడే వారందరికీ మిత్రమునని చెప్పుకుంటూ పెకింగు నిజానికి అమెరికను సామ్రాజ్యవాదంతో జత కలుస్తూంది. నయావలస వాదుల వాదులకు తోడ్పడుతోంది.

హాస్టళ్లకు నిత్యజీవితావసర వస్తువులు

కేంద్రం సూచన

న్యూఢిల్లీ, జూలై 24

విద్యార్థులకు కంట్రోలు ధరలకు నిత్య జీవితావసర వస్తువులను సరఫరా చేసేందుకు వెంటనే పథకాన్ని రూపొందించి, అమలు చేయవలసిందిగా కేంద్ర పౌర సరఫరాలశాఖ అన్ని రాష్ట్రాలలోని సహకార సంఘాలను సలహా యిచ్చింది.

[illegible] కేంద్రాలలోని విశ్వవిద్యాలయాలు, డిగ్రీ కళాశాలలలోని విద్యార్థుల హాస్టళ్ళకు, అనుమతి పొందిన లాడ్జింగ్ లకు సరుకులు సప్లయి చేసేందుకు చర్యలు తీసుకోవలసిందిగా రాష్ట్ర వినియోగదారుల సహకార సంఘాల సమాఖ్యలు [illegible] సహకార సంఘాలను కోరింది.

హాస్టళ్లు, లాడ్జింగ్ హౌస్ లలో నివసించే విద్యార్థులకు స్టోర్సును నెలకొల్పేందుకు అద్దె ప్రాతిపదికగా తగిన ఏర్పాటు చేయవలసిందిగా విద్యాశాఖ రాష్ట్ర ప్రభుత్వాలకు లేఖలు వ్రాస్తున్నది.

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ ప్రకటించిన ఆర్థిక కార్యక్రమంలో ఈ అంశం ఒక భాగమైనందున ఈ విషయానికి అత్యంత ప్రాధాన్యత యిస్తున్నారు.

ఢిల్లీలో ఈ పథకం యిప్పటికే అమలులో వుంది. సూపర్ బజార్లు, ఢిల్లీ విశ్వవిద్యాలయం, జవహర్ లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం హాస్టళ్లకు నిత్యజీవితావసర వస్తువులను కంట్రోలు ధరలకు సరఫరా చేస్తున్నాయి. దీనివల్ల విద్యార్థుల ఆహారం [illegible] పెరగకుండా, అందుకు అయ్యే ఖర్చు కూడా తగ్గింది.

సహకార సంఘాలు, ఇతర సంస్థలు యీ పథకాన్ని స్వయంగా అమలు చేయడానికి తీసుకోవలసిన చర్యలపై రేపు ఇక్కడ ప్రారంభం కానున్న రెండు రోజుల సమావేశంలో చర్చించనున్నారు.

తిరుపతి వద్ద 300 బస్తాల బియ్యం స్వాధీనం

తిరుపతి, జూలై 22

తిరుపతి పట్టణమునుంచి మద్రాసుకు కర్నాటక రాష్ట్రానికి బియ్యాన్ని దొంగతనంగా రవాణా చేస్తున్నారనే అనుమానంతో రాష్ట్ర విజిలెన్సు అధికార్లు శ్రీ సుదర్శనస్వామి, [illegible] శ్రీ రంగనాధంశెట్టి శ్రీ రాగాలశెట్టిలు గిడ్డంగులను తనిఖీచేసి ఒక్కొక్క గిడ్డంగినుండి మూడు వందల బస్తాల బియ్యాన్ని హరిజనాభివృద్ధి కార్పొరేషన్ కు అందించారు.

'శోభ' సంపాదకుని మృతి

'తిరుపతి శోభ' వారపత్రిక సంపాదకులు శ్రీ సుందర లక్ష్మీనారాయణశెట్టి నిన్న గుండెనొప్పి జబ్బుతో రుయా ఆస్పత్రిలో మరణించారు.

రు. 1000 వేతనం గల ఉద్యోగులకు ఇ.ఎస్.ఐ. సౌకర్యం

రాజ్యసభచే బిల్లు ఆమోదం

న్యూఢిల్లీ జూలై 24

ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సూరెన్సు స్కీం (ఇ యస్ ఐ) సౌకర్యాలను నెలకు వెయ్యి రూపాయల వరకు జీతం వచ్చే వారికికూడా వర్తింపజేస్తూ రాజ్యసభ నేడొక బిల్లును ఆమోదించింది.

ప్రస్తుత యీ సౌకర్యం నెలకు రు. 500 జీతం వస్తున్న వారికే ఉంది.

ఈ బిలు 1948 ఇ. ఎస్. ఐ చట్టాన్ని సవరిస్తుంది అంతేగాక ఈ పథకం కింద చెల్లింపులు ఎగవేసేవారికి మరింత కఠిన శిక్షలు విధించేట్లు చేస్తుంది. ఈ పథకం క్రింద బకాయిలు పడిన పరిశ్రమలను ఎవరైనా కొనుగోలు చేస్తే వారే ఆ బకాయీలు చెల్లించాల్సి ఉంటుంది.

బిల్లుపై జరిగిన సంక్షిప్త చర్చకు కార్మిక మంత్రి శ్రీ రఘునాధరెడ్డి సమాధానమిచ్చారు,

"ప్రస్తుత వేతన స్థాయి దృష్ట్యా రు.500 ఏ మితి చాలా తక్కువగా ఉందని, ఈ పథకం సౌకర్యాలను మరింత మంది ఉద్యోగులకు విస్తరించాలని పదే పదే డిమాండ్లు వచ్చాయని అన్నారు.

20 మందికి పైగా కార్మికులున్న పరిశ్రమలకు ఇ. ఎస్. ఐ. పథకాన్ని ఆంధ్రప్రదేశ్, పశ్చిమబెంగాల్, హర్యానా, కేరళ, పంజాబ్ వర్తింపజేశాయి. ఇతర రాష్ట్రాలకు ఈ విషయమై చెప్పడం జరుగుతుంది [illegible] మెడికల్ సర్టిఫికెట్లతో కొందరు ఈ సౌకర్యాన్ని దుర్వినియోగం చేశారని ఫిర్యాదులు వచ్చాయి. [illegible] అలాంటి సమయం చేయకుండా ట్రేడ్ యూనియన్ నాయకులు చూడాలి

మెడికల్ రిప్రజెంటేటివ్లకు ఉద్యోగ భద్రత

మెడికల్ రిప్రజెంటేటివ్లు, సేల్స్ రంగంలోని వారికి ఉద్యోగ భద్రతకు కొన్ని సౌకర్యాలు కలిగించే బిలును రాజ్యసభ నేడు ఆమోదించింది.

మెడికల్ రిప్రజెంటేటివ్లకు [illegible] వారిని కూడా మానవులుగా చూడాలని [illegible] కార్మికమంత్రి శ్రీ రఘునాథ రెడ్డి విజ్ఞప్తి చేశారు. సేల్స్ ప్రమోషన్ ఎంప్లాయీస్ (సర్వీసు పరిస్థితుల) బిల్లును ఆయన ప్రవేశ పెట్టారు.

పారిశ్రామిక వివాదాల చట్టం క్రింద కార్మికులకు అందే కొన్ని సౌకర్యాలను మెడికల్ రిప్రజెంటేటివ్లకు విస్తరించాలని రాజ్యసభ దరఖాస్తుల కమిటీ 13 వ నివేదికలో సిఫార్సు చేసింది. భారత మెడికల్ రిప్రజెంటేటివ్ల ఫెడరేషన్ 1972 లో ఈ కమిటీకి దరఖాస్తు పెట్టుకుంది.

సూడాన్ నిర్ణయం: వివరాలకోసం భారత్ నిరీక్షణ

న్యూఢిల్లీ జూలై 24

భారతదేశంతో వాణిజ్య సంబంధాలను తెగతెంచుకోవాలని సూడాన్ తీసుకున్న నిర్ణయానికి సంబంధించి సవివరమైన సమాచారాన్ని ఖార్తూమ్లోని భారత రాయబార కార్యాలయం నుండి పొందేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది.

రెండుదేశాల మధ్య ఒప్పందం ప్రకారం భారత దేశానికి సూడాన్ ప్రత్తి ఎగుమతులు జరగనందున వాణిజ్య సంబంధాలను తెంచుకుంటున్నట్లు జూలై 20 వ తేదీన సూడాన్ ప్రకటించింది

భారతదేశంతో సూడాన్ కు పెద్ద వాణిజ్య లోటు వున్నది. ఈ లోటు భర్తీకిగాను ప్రత్తి మినహా మరొకటి [illegible] సూడాన్ వద్ద లేదు. పొడుగుపింజ ప్రత్తి అధికంగా దేశంలో ఉత్పత్తి పెరిగినందున సూడాన్ ప్రత్తికోసం డిమాండ్ తగ్గింది

ఖార్తూమ్లోని భారత రాయబారినుండి సవివర సమాచారం అందిన తర్వాతనే భారత్ ఏదైనా చర్య తీసుకుంటుందని అధికార వర్గాలు తెలిపాయి

కె.బి.యన్. కాలేజి ప్రైవేట్ట్యూషన్ రద్దు

విజయవాడ, జూలై 24

స్థానిక కాకరపర్తి భావన్నారాయణ కళాశాలలో యీ సంవత్సరంనుండి ప్రైవేట్ ట్యూషను పూర్తిగా రద్దు చేసినట్లు ప్రిన్సిపాల్ శ్రీ యస్. సుందరం ఒక ప్రకటనలో తెలియజేశారు.

విద్యా ప్రమాణాలను పెంపొందించుటకు విద్యార్థులలో క్రమశిక్షణ పెంపొందించుటకు ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా యీ నిర్ణయం తీసుకొన్నట్లు తెలిపారు.

పాకిస్తాన్ నౌక భావనగర్ రాక

భావనగర్, జూలై 23

ఉభయ దేశాలమధ్య ఇటీవల కుదిరిన వాణిజ్య ఒప్పందం మేరకు పాకిస్తాన్ నుండి ప్రత్తిని తీసుకొని రెండవనౌక భావనగర్ కు చేరుకుంది.

సిమెంట్ రవాణాపై కేంద్ర సబ్సిడీ

న్యూఢిల్లీ, జూలై 24

సిమెంట్ రవాణాపై కేంద్ర ప్రభుత్వం నేడు ప్రకటించిన సబ్సిడీ ప్రకారంగా కొండ ప్రాంతాలలోగల 53 జిల్లాల ప్రధాన కేంద్రాలు, మైదాన ప్రాంతాలలోగల 15 జిల్లాల ప్రధాన కేంద్రాలలోని వినియోగదారులకు తక్కువ ధరలకు సిమెంట్ లభిస్తుంది

రైల్వే స్టేషన్లు లేని జిల్లాల ప్రధాన కేంద్రాలకు, కొండ జిల్లాలో రైల్వే స్టేషన్లకు 50 కిలోమీటర్ల కన్నా పైగా దూరంలో గల జిల్లాల ప్రధాన కేంద్రాలకు ప్రభుత్వం సబ్సిడీ యిస్తుంది ఈ కేంద్రాలకు రోడ్డు మార్గంద్వారా సిమెంటు రవాణాకు అయ్యే మొత్తాన్ని కేంద్రం సబ్సిడీ గా యిస్తుంది

టారిఫ్ కమిషన్ సిఫారసుల ప్రాతిపదికగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నది

ప్రభుత్వం మంజూరు చేసే సబ్సిడీ రు. 14 లక్షల నుండి రు. 15 లక్షల వరకు వుంటుంది

11 మంది అధికార్ల డిస్మిస్

గౌహతి జూలై 24

అస్సాంలో పొంతనలేనంత ఆస్తులు కలిగివుండటం, అవినీతి చర్యలకు పాల్పడ్డారన్న ఆరోపణలపై అస్సాం ప్రభుత్వం 11 మంది అధికారులను డిస్మిస్ చేసింది.

ఆరోపణల తీవ్రత దృష్ట్యా ప్రత్యేక అధికారాలను వినియోగించి రాష్ట్రప్రభుత్వం యీ చర్య తీసుకున్నట్లు అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు.

ఒక పి డబ్ల్యూ. డి. సూపరింటెండింగ్ ఇంజనీరు, ఇద్దరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, [illegible] సబ్ డివిజనల్ ఇంజనీరు, ఇరిగేషన్ శాఖలోని ఇద్దరు సబ్ డివిజనల్ అధికారులు ఒక డి. యస్. పి, ఒక యస్. పి. డిస్మిస్ చేయబడ్డారని ఆయన చెప్పారు.

నీటిపారుదల ఇరిగేషన్ శాఖలోని మరో సబ్ డివిజనల్ అధికారిపై నిర్బంధంగా పదవీ విరమణ చేయించినట్లు ఆయన తెలిపారు.

కేరళలో చేనేత పరిశ్రమ అభివృద్ధికి నూతనకార్యక్రమం

ప్రభుత్వం నియమించిన కమిటీచే సిఫార్సు

తిరువనంతపురం, జూలై 25

కేరళలో చేనేత పరిశ్రమ అభివృద్ధికి రు.21.77 కోట్ల కార్యక్రమాన్ని మూడేళ్ళలో అమలుపరచాలని రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ప్రత్యేక కమిటీ సిఫార్సు చేసింది.

ఈ కార్యక్రమం అమలు జరిపితే రాష్ట్రంలోని ఒక్క మగ్గం కూడా [illegible] చేనేత కార్మికుల్లో 60 శాతం మందిని చేనేత సహకార రంగంలోకి తీసుకురావడం జరుగుతుంది

అంతేగాక చేనేత పరిశ్రమను స్వయం ప్రాతిపదికపై పునర్వ్యవస్థీకరించడం జరుగుతుంది. చేనేత కార్మికులకు కూడా [illegible] కార్మికులకు లభించే అదనపు సౌకర్యాలు, లాభాలు లభిస్తాయి.

కమిటీ అందజేసిన నివేదికను కేంద్రం ఆమోదానికి పంపవలసివుంది.

కమిటీ ప్రతిపాదించిన కార్యక్రమంలో చేనేత వస్త్రాల ఉత్పత్తి పెంపుకూ, మార్కెటింగ్ సౌకర్యాల అభివృద్ధికికూడా చర్యలు సూచించారు.

ప్రాథమిక సహకార సంఘాలు ఉత్పత్తి కేంద్రాలుగా పనిచేయాలని కాగా ఎపెక్స్ సొసైటీలు మార్కెటింగ్ బాధ్యతలను నిర్వహించాలని కమిటీ తన నివేదికలో సూచించింది.

ఇటీవల ప్రధాని శ్రీమతి గాంధీ ప్రకటించిన 20 అంశాల నూతన ఆర్థిక కార్యక్రమంలో చేనేత పరిశ్రమ అభివృద్ధి కూడా ఒక భాగమే.

చేనేతపరిశ్రమ అభివృద్ధికి ప్రత్యేక డైరెక్టరేట్ ను నెలకొల్పాలని రాష్ట్రాన్ని ఆరు మండలాలుగా విభజించి ఒక్కొక్క మండలానికి డిప్యూటీ డైరెక్టరును అధికారిగా నియమించాలని కమిటీ సూచించింది.

లేబర్ కోర్టుల అధికార పరిమితిపై సుప్రీంకోర్టు తీర్పు

న్యూఢిల్లీ, జూలై 24

యాజమాన్యం "దర్యాప్తు" జరిపిన అనంతరం ఒక కార్మికుని పని నుండి డిస్మిస్ చేసినట్లయితే, ఆ దర్యాప్తు సరిగా జరిగిందా లేదా అన్న విషయాన్ని పరిశీలించే అధికారం లేబరు కోర్టులకు ఉన్నదని సుప్రీంకోర్టు నేడు తీర్పిచ్చింది.

దర్యాప్తు సక్రమంగా జరిగినట్లు లేబరు కోర్టు అభిప్రాయ పడినట్లయితే తర్వాత ఎలాంటి సమస్యా తలెత్తదని అయితే దర్యాప్తు సక్రమంగా జరగలేదని అభిప్రాయపడిన పక్షంలో సాక్ష్యాధారాలను తిరిగి దాఖలు చేయడానికి యజమాని, కార్మికుడు యిరువురికి అవకాశం కల్పించాలని సుప్రీం కోర్టు ఆదేశించింది.

తొలగించబడిన ఒక కార్మికుని తిరిగి చేర్చుకోవలసిందిగా పూనా లేబర్ కోర్టు ఒక ప్రయివేటు కంపెనీని ఆదేశించిన మీదట పై పెట్టుకున్న అప్పీలు సందర్భంగా సుప్రీంకోర్టు పై తీర్పు ఇచ్చింది.

భద్రతా సంఘం ఆమోదం

ఐ. రా. స, జూలై 24

సినాయ్లో శాంతిదళాల ఉనికిని మూడు మాసాలపాటు పొడిగిస్తూ ప్రవేశపెట్టబడిన తీర్మానాన్ని ఐ.రా.స. భద్రతా సంఘం నేటి రాత్రి ఆమోదించింది.

అంతర్జాతీయ మహిళాసంవత్సరం

వయోజన మహిళలకు 69 పాఠశాలల నిర్వహణ

కృష్ణాజిల్లా మహిళాసమాఖ్య నిర్ణయం

విజయవాడ, జులై 22

అంతర్జాతీయ మహిళా సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ మహిళాసమాఖ్య నిరక్షరాస్యులైన మహిళల్ని అక్షరాస్యుల్ని చేసేందుకు ఒక బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టింది. రాష్ట్ర వ్యాపితంగా వందలాదిసంఖ్యలో వయోజన మహిళలకోసం నిర్వహించే పాఠశాలలో భాగంగా ఈ జిల్లాలో 69 పాఠశాలలను నిర్వహించాలని కృష్ణాజిల్లా మహిళాసమాఖ్య నిర్ణయించింది.

నిన్న ఇక్కడ జరిగిన మహిళా కార్యకర్తల విస్తృత సమావేశానికి శ్రీమతి రత్నకుమారి అధ్యక్షత వహించారు. సమావేశానికి విజయవాడ పట్టణం, దివి, బందరు, నూజివీడు, తిరువూరు తాలూకాల నుండి గన్నవరం, కంకిపాడు బ్లాకులనుండి 125 మంది [illegible] వచ్చారు.

సమావేశ ప్రారంభంలో కార్మికనాయకులు కాదా కృష్ణమూర్తి మరణం పట్ల సంతాపసూచకంగా మౌనం పాటించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తూ హత్యారాజకీయాలతో ప్రజాతంత్రశక్తుల్ని కలుషితం చేస్తున్నవారిని శిక్షించాల్సిందిగా కోరారు.

జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి జె. యస్. ఆర్. ఆంజనేయశాస్త్రి ప్రస్తుత రాజకీయ పరిస్థితిని వివరించారు.

ప్రదేశ్ సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీమతి సరళాదేవి అంతర్జాతీయ మహిళా సంవత్సర ప్రాముఖ్యతను, ప్రస్తుత పరిస్థితిలో మహిళల కర్తవ్యాన్ని వివరించారు. భారత జాతీయ మహిళా సమాఖ్య తీసుకున్న కార్యక్రమం, అందుకనుగుణంగా ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య తక్షణ కార్యక్రమంగా తీసుకున్న మహిళల వయోజన పాఠశాలలు జిల్లాలో సరిపిగా ప్రారంభించాల్సిందిగాను, హైదరాబాదు మహిళా ప్రదర్శనకు మహిళలను సమీకరించాల్సిందిగాను, పెద్ద ఎత్తున [illegible] కార్యక్రమాన్ని చేపట్టవలసిందిగాను విజ్ఞప్తి చేశారు. సభ్యత్వాన్ని రెట్టింపు చేసి నిధుల్ని [illegible] వసూలుచేయవలసిందిగా కోరారు.

జిల్లాలో నిర్వహించవలసిన బాధ్యతను రాష్ట్ర మహిళా సమాఖ్య కార్యదర్శి రాజకుమారి వివరించారు. తదితరులు రత్నకుమారి, రామకోటమ్మ, తదితరులు [illegible] ప్రద, పి. నిర్మల, ఎ. కమలకుమారి, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో [illegible] నెలలో సెప్టెంబరు నెలలో సేకరించాలని. 18 ప్రత్యేక బస్సులలో 600 మంది మహిళలు హైదరాబాదు ప్రదర్శనకు వెళ్ళాలని సమావేశం నిర్ణయించింది.

అనంతరం శ్రీమతి [illegible] రత్నకుమారి అధ్యక్షురాలుగా, జి. ఎం. సుబ్బమ్మ, పి. జయప్రద ఉపాధ్యక్షులుగా, ఎ. రాజకుమారి ప్రధాన కార్యదర్శిగా, ఎ. కమల, డి. నిర్మల కార్యదర్శులుగా, జె. యాల్ సుందరమ్మ కోశాధికారిగా మరో 8 మందితో జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

మహిళలకు సమానపనికి సమానవేతనం ఇవ్వాలని వ్యవసాయ కార్మికులకు న్యాయమైన వేతనాలివ్వడానికి వీలుగా కనీస వేతనచట్టంలో నిర్ణయించిన కనీస వేతనాలు అమలు జరపాలని వీటిని అమలుపరిచేందుకు ప్రభుత్వ యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని సమావేశం కోరింది.

ప్రజలకు ఉపశమనం కలిగించే ప్రధాని ప్రకటించిన ఇరవై అంశాల ఆర్థిక కార్యక్రమాన్ని సమర్థిస్తూ వెంటనే మిగులు భూమిని భూమిలేని పేదలకు పంచాలని నిత్యావసరవస్తువులు చౌకడిపోలద్వారా అందాలని, ధరలను తగ్గించాలని ఈ సమావేశం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

అంతర్జాతీయ మహిళా ఉత్సవాలు

కాళహస్తి, జులై 24

కాళహస్తి పంచాయతి సమితిలో జులై 17 నుండి 20 వరకు కమ్మకొత్తూరు గ్రామంలో అంతర్జాతీయ మహిళా ఉత్సవాలు జరిగాయి.

సమితి అధ్యక్షులు శ్రీ బి. రామిరెడ్డి అధ్యక్షతన, రాష్ట్రపతి జాతీయ అవార్డు గ్రహీత శ్రీమతి పి. చెంచురత్నమ్మ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

బి.డి.వో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరరావు, శ్రీ వెంకటేశ్వరు, శ్రీ జయరామిరెడ్డి, శ్రీ వెంకటాచలనాయుడు, శ్రీమతి జగదాంబ, గ్రామసేవిక కుమారి టి. సుబ్బరత్నమ్మ, శ్రీ యం. శ్రీరామమూర్తి, రెవెన్యూ డివిజనల్ ఆఫీసరు శ్రీ ఉగ్రనరసింహంగార్లు మాట్లాడారు.

అనంతరం జరిగిన బృందగానాలలో మహిళాసంఘ సభ్యులు, విద్యార్థినులు పాల్గొన్నారు. శ్రీ ప్రకాశరావు వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

దోరనాల

దోరనాల, జులై 20

దోరనాల [illegible] మహిళా మండలి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా వారోత్సవములు జరుపబడినాయి. ముగ్గులు, ఆటలు, పాటలు, కుట్లు, [illegible] మొదలగువాటియందు పోటీలు నిర్వహించారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు మెడికల్ ఆఫీసరు డాక్టర్ శ్రీ సత్యనారాయణమూర్తి అధ్యక్షత వహించారు. స్థానిక మహిళా మండలి అధ్యక్షురాలు శ్రీమతి [illegible] జనమ్మ స్వాగతం చెప్పారు. స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ సి. అబ్దుల్ మునాఫ్, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ యం. డి. జమీల్ అహమ్మద్, శ్రీమతి పూ. కాయమ్మ, శ్రీమతి కె. రూతీ జార్జి, శ్రీమతి వై. పి. సరస్వతీదేవి, శ్రీ వేద్య, సరసమ్మ, శేషమ్మ, శ్రీ [illegible] వయోజన విద్య ముఖ్యాంశాలపై ప్రసంగించారు.

శ్రీ సి. అబ్దుల్ మునాఫ్‌గారు పోటీలలో గెలిచినవారికి బహుమతులు పంచారు.

గ్రామ ముఖ్యదయాధికారి శ్రీ పి. రామిరెడ్డి వందనసమర్పణతో సభ ముగిసింది.

వయోజన మహిళా పాఠశాలలు

కాకినాడ, జులై 22

ఈనెల 10వ తేదీ నుండి వయోజన మహిళా పాఠశాలలను పిఠాపురం తాలూకా వాగులావల్లిలోనూ, 15వ తేదీ నుండి కాకినాడ [illegible] గోలిలపేటలోను నిర్వహిస్తున్నారు.

నిరక్షరాస్యతా నిర్మూలనకై రాష్ట్ర మహిళా సమాఖ్య నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా వీటిని నిర్వహిస్తున్నారు.

పొదిలి గ్రామంలో అంతర్జాతీయ మహిళా ఉత్సవాలు

పొదిలి, జులై 20

అంతర్జాతీయ మహిళా సంవత్సరం సందర్భంగా పొదిలి పంచాయతి సమితిలో యీ నెల 19న ఉత్సవాలు జరిగాయి. ప్రకాశంజిల్లా విద్యాశాఖాధికారిణి కుమారి టి.జె. [illegible] ఈ కార్యక్రమానికి ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీమతి గుజ్జుల సరళాదేవి మాట్లాడుతూ సమాజంలో స్త్రీ జీవితం [illegible] స్త్రీలకు జరుగుతున్న అన్యాయాలను మాన్పి [illegible] స్త్రీ సంఘంలో సుఖమైన జీవితాన్ని గడపాలన్నారు. మార్కాపురం మహిళామండలి అధ్యక్షురాలు శ్రీమతి పూరి కాయమ్మ, పొదిలి సమితి బ్లాక్ డెవలప్‌మెంటు [illegible] శ్రీ ఎన్. వీరయ్య కూడా మాట్లాడారు.

ఈ సభకు శ్రీమతి [illegible] వేములపాటి అధ్యక్షత వహించారు.

స్త్రీలకు వ్యాసరచన, సంగీతం, ముగ్గుల పోటీలు జరిగాయి.

సమితి స్త్రీ సంక్షేమాధికారిణి శ్రీమతి [illegible] వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

పాల ప్యాకెట్ల ఉద్యోగుల డిమాండ్లు

చైర్మన్ అంగీకారం

విజయవాడ జులై 23

ఆంధ్రప్రదేశ్ డైరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మానేజింగ్ డైరెక్టరు శ్రీ పి. ఎం. రత్నం యిటీవల విజయవాడ పాల ఉత్పత్తుల ఫ్యాక్టరీని సందర్శించారు.

డైరీ డెవలప్‌మెంటు కార్పొరేషన్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు ప్రధాన కార్యదర్శితో ఉద్యోగుల, కార్మికుల సమస్యలను గూర్చి చర్చించి యీ క్రింది డిమాండ్స్‌ను అమలు చేయడానికి శ్రీ రత్నం అంగీకరించారు.

రెండు సంవత్సరాల సర్వీసు పూర్తిచేసిన వారికి రాజమండ్రి, కాకినాడ [illegible] ప్రదేశాలలో కంటిన్యూస్ [illegible] పేర్మనెంట్ చేసి, ఇంజనీరింగ్ సెక్షన్‌లో పనిచేసే యన్. యం. ఆర్. లకు రు. 62-100 టైమ్ స్కేల్ అమలు చేయటానికి అంగీకరించారు. ఐ. టి. ఐ. మూడుమాసాల డైరీ కోర్సు సర్టిఫికెట్ గలవారికి మెట్రిక్ లేట్ [illegible] సమానంగా టైమ్ స్కేల్ పోస్టులు ఇవ్వటానికి అంగీకరించారు.

కార్పొరేషన్ ఉద్యోగుల సర్వీసులను క్రమబద్ధం చేయటానికి అంగీకరిస్తూ యిందుకు ఒక సబ్ కమిటీని నియమించగలమన్నారు. హెచ్ క్లర్కు డ్రైవర్లకు ఎక్కువ జీతాలు ఇవ్వటానికి. ఇంజనీరింగ్ డి. ఎ. మో., ఐ. టి. ఐ. సర్టిఫికెట్ హోల్డర్లకు ఎక్కువ టైమ్ స్కేలు ఇవ్వటానికి అంగీకరించారు.

డ్రైవర్ల సంఖ్య పెంచడానికి, కార్పొరేషన్ కార్మికులందరికి వచ్చేనెలలో మిగిలిన 15రోజుల ఎక్స్‌గ్రేషియా యివ్వడానికి, ఖాళీగావున్న పోస్టులను నింపటానికి, [illegible] అమలు చేయుటానికి ఇటీవల రు. 62-100 టైమ్ స్కేల్ పొందిన వారికి ఎక్కువ వేతనాలు ఇవ్వటానికి, రెండు సంవత్సరాల సర్వీసు పూర్తి చేసుకొన్న [illegible] 14 కారం పెంచటానికి అంగీకరించారు.

అంగీకరించిన డిమాండ్లను ఎలాంటి జాప్యం లేకుండా అమలు పరచాలని యూనియన్ కోరుతున్నదని ప్రధానకార్యదర్శి శ్రీ టి. చంద్రశేఖర్ ఆజాద్ ఒక ప్రకటనలో కోరారు.

క్రూడాయిల్ ఉత్పత్తి పెంపు కార్యక్రమానికి ట్రేడ్‌యూనియన్ల మద్దతు

న్యూఢిల్లీ, జులై 22

దేశంలో క్రూడ్ ఆయిల్ ఉత్పత్తిని పెంపుచేసే కార్యక్రమానికి నూనె, సహజ వాయువుల కమిషన్‌కు చెందిన ట్రేడ్ యూనియన్లు పూర్తి సహకారాన్ని ప్రకటించాయని కమిషన్ నేడొక ప్రకటనలో తెలియచేసింది.

నూతన వేతన పునర్వ్యవస్థీకరణపై కమిషన్, ట్రేడ్ యూనియన్ల ప్రతినిధుల మధ్య డెహ్రాడూన్‌లో జరిగిన చర్చల సందర్భంగా ట్రేడ్‌యూనియన్ల ప్రతినిధులు పై హామీ నిచ్చారని ఆ ప్రకటన తెలిపింది.

వేతన పునర్వ్యవస్థీకరణ జరిగితే గుజరాత్, అస్సాములలో పనిచేసే 20 వేల మంది కార్మికులకు లాభం చేకూరుతుంది.

ఈ చర్చలలో కమిషన్ తరఫున శ్రీయుతులు ఎ.టి. వేణుగోపాల్, టి. బెనర్జి, ట్రేడ్‌యూనియన్ల తరఫున సవస్ మెహతా (గుజరాత్), ప్రమోద్‌గొగోయ్ (అస్సాం) పాల్గొన్నారు.

ధాన్యం ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధనకు కృషి

కాశ్మీర మంత్రి వెల్లడి

శ్రీనగర్, జులై 24

ఆహారధాన్యాల ఉత్పత్తిలో స్వయం సమృద్ధిని సాధించడానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేయగలదని వ్యవసాయశాఖ మంత్రి శ్రీ మీర్జా అఫ్జల్‌బేగ్ నేడు జమ్మూ-కాశ్మీర్ శాసనసభలో చెప్పారు. 12 లక్షల టన్నుల ఆహారధాన్యాల [illegible] లక్ష్యాన్ని సాధించేందుకు కృషి చేస్తున్నామని ఆయన అన్నారు. తన అధీనంలోగల వివిధ శాఖల అనుబంధ పద్దులపై జరిగిన చర్చకు ఆయన సమాధానం చెబుతూ పై విధంగా అన్నారు.

మంత్రి సమాధానం అనంతరం కోత తీర్మానాలు ఉపసంహరించబడినాయి. మొత్తం రు 30.14 కోట్ల అనుబంధ పద్దుల సభ ఆమోదించింది. ఎరువుల పంపిణీకి సంబంధించిన [illegible] వాటి వినియోగం గరిష్ట స్థాయికి చేరగలదని చెప్పారు.

సహకార ఉద్యమాన్ని క్రమబద్ధం చేయటానికి కృషి జరుగుతున్నదని చెప్పారు.

ఈ విషయంలో కేంద్ర నిపుణుల సలహా కోరడం జరిగిందన్నారు. అప్పు తీసుకొని తిరిగి చెల్లించని వారి నుండి బకాయిల వసూలుకు తీవ్ర చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

డ్రైవర్ల పనిభారం వల్ల తరచు రైలు ప్రమాదాలు

నిర్ణీత కాలానికి మించి పనిచేయించరాదని భద్రతా కమిషనర్ నివేదిక సిఫార్సు

న్యూఢిల్లీ, జులై 24

డ్రైవింగ్ సిబ్బంది చేత నిర్ణీతమైన గంటలకు మించి పనిచేయించరాదని యీ దేశ ప్రధాన రైల్వే భద్రతా కమిషనర్ సిఫార్సు చేశారు.

భద్రతాదృష్ట్యా ఈ పరిగణనలు [illegible] అత్యంత ఆవశ్యకమని తెలిపారు. 1973-74 రైల్వే భద్రతా పరిస్థితిపై నివేదిక నేడు రాజ్యసభ ముందుంచబడింది.

డ్రైవరు విపరీతంగా అలసి పోవడం వల్ల రైలు ప్రమాదాలు జరిగిన ఘటనలను కమిషనర్ పేర్కొన్నారు. ఖరగ్‌పూర్, హౌరా [illegible] 1973 సెప్టెంబర్ 8న జరిగిన గూడ్సు ప్రమాదాన్ని ఉదహరిస్తూ 44 గంటలు పైగా పనిచేసిన డ్రైవరు రెండు సిగ్నల్స్‌ను చూడలేకపోయాడని చెప్పారు. ఆలాగే అలసిపోయినందువల్ల ప్రమాదం జరిగిందన్నారు. 1973 ఆగస్టు మొదటి పక్షంలో ఆ డ్రైవర్ ఒక ట్రిప్‌లో 44 గంటల 4 నిమిషాలు, మరొక ట్రిప్‌లో 26 గంటలు 45 నిమిషాలు పనిచేశాడు.

అందుకే రైల్వే సిబ్బంది మొత్తం పనిగంటలను 10 గంటలకు తగ్గిస్తూ ఇటీవల రైల్వేబోర్డు నిర్ణయించినందువల్ల ఇలాంటి ఘటనలు ఇకమీద నివారించవచ్చునని కమిషనర్ ఆశాభావం ప్రకటించారు.

ఒంగోలులో మహిళా వయోజన పాఠశాలలు

ఒంగోలు, జులై 21

ఒంగోలు తాలూకాలో మహిళా సమాఖ్య ఆధ్వర్యాన 9 మహిళా వయోజన పాఠశాలలు ప్రారంభమైనాయి.

ముక్తినూతలపాడు, వల్లూరు [illegible] పాడులలో ఒక కేంద్రం చొప్పున, కొత్తపట్నం, మద్దిరాలపాడు, పెదకొత్తపల్లిలో రెండేసి కేంద్రాలు అన్నిటికీ తొమ్మిది పాఠశాలలు ప్రారంభమైనాయి.

ఇంకా 4 కేంద్రాలలో ప్రారంభించటానికి సన్నాహాలు చేస్తున్నారు.

అన్ని పాఠశాలలకు 30 మందికి తగ్గకుండా విద్యార్థులు హాజరవుతున్నారు.

కొన్ని పాఠశాలలకు మహిళాసమాఖ్య నాయకురాలు శ్రీమతి నల్లూరి వరలక్ష్మి హాజరై అంతర్జాతీయ మహిళా సమాఖ్య ప్రాముఖ్యతను వివరిస్తూ మహిళలకు విద్యావసరాన్ని గురించి మహిళలను ఉద్దేశించి ప్రసంగించారు.

మహిళలకు క్రీడాభివృద్ధి కార్యక్రమం

న్యూఢిల్లీ, జులై 21

అంతర్జాతీయ మహిళా సంవత్సరం పాటింపు సందర్భంగా మహిళలకు ప్రత్యేకంగా క్రీడల అభివృద్ధి కార్యక్రమాలను రూపొందించడానికి [illegible] కేంద్ర విద్యామంత్రిత్వశాఖ ఆమోదించిందని అధికారవర్గాలు వెల్లడించాయి.

ఈ కార్యక్రమం మేరకు ఈ సంవత్సరం నవంబరులో జాతీయ స్థాయిలో మహిళా క్రీడోత్సవాలు నిర్వహిస్తారు.

తర్వాత ఇవి [illegible] జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో జరుగుతాయి. ఈ కార్యక్రమ అమలుకు కేంద్రం ప్రతి రాష్ట్రానికి రు. 10 వేల వరకు అందచేస్తుంది.

కార్యక్రమాన్ని ప్రతి రాష్ట్రం నిర్వహిస్తుంది.

“అసాధారణ మహిళ”

న్యూఢిల్లీ, జులై 23

భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ “అసాధారణ మహిళ” అని ప్రస్తుతం ఇక్కడ పర్యటిస్తున్న మెక్సికో అధ్యక్షుడు లూయీ ఎచెవెరియా అన్నారు.

పది రోజుల [illegible] ఇంటర్వ్యూలో ఆయన పై విధంగా వ్యాఖ్యానించారు.

ఏ సమస్యనైనా పరిష్కరించే శక్తి సామర్థ్యాలు ఆమెకు వున్నాయని ఆమె వ్యక్తిత్వం నన్ను ముగ్ధుణ్ణి చేసిందని ఆయన అన్నారు.

ఇటీవల మెక్సికోలో జరిగిన అంతర్జాతీయ మహిళా సంవత్సర సమావేశానికి ఆమె హాజరు కాలేకపోయినందుకు విచారం వ్యక్తం చేస్తున్నానన్నారు.

కుమారి సంధ్యకు బహుమతి

మాస్కో, జులై 23

ఇక్కడ జరుగుతున్న అంతర్జాతీయ బాలల చిత్రోత్సవాల సందర్భంగా “బాలక్” చిత్రంలో నటించిన కుమారి సంధ్యకు [illegible] బహుమతి ఇచ్చారు.

ఈ చిత్రాన్ని బాలల చిత్ర [illegible] ప్రదర్శించారు.

అంతర్జాతీయ బాలల చిత్రోత్సవాలు నేటితో ముగిశాయి.

భా.త్‌కు ఐ.డి.ఎ.చే 15 కోట్ల డాలర్ల రుణం సంపాదింపుల పూర్తి

న్యూఢిల్లీ, జులై 23

భారత రైల్వేలకు అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ (ఐ.డి.ఎ.) 15 కోట్ల డాలర్ల సహాయం అందచేయడానికి సంబంధించి ప్రపంచ బ్యాంకు బృందంతో చర్చలు ముగిశాయి.

రైల్వేబోర్డు చైర్మన్ శ్రీ యం. యన్. బెహ్రి నాయకత్వాన ఒక ప్రతినిధివర్గం గత వారం వాషింగ్‌టన్‌లో ప్రపంచ బ్యాంకు అధికారులతో రైల్వే అభివృద్ధి కార్యక్రమాలకు 11 కోట్ల డాలర్ల రుణాన్నిచ్చే విషయంపై చర్చలు జరిపింది.

యు.పి. విద్యుత్ పథకానికి 4 కోట్ల డాలర్ల రుణమిచ్చే విషయంపై కూడా చర్చలు ముగిశాయి.

ఈ సంవత్సరం ఆగస్టు మాసాంతంలో యీ రెండు రుణాలకు అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ డైరెక్టర్లు ఆమోదించగలరని భావించబడుతుంది.

గాంకాల్వెస్ రాజకీయ స్థితికి భంగం ఉండదు

లిస్బన్ జులై 24

పోర్చుగల్ ప్రధాని వాస్కో-డావ్ గాంకాల్వెస్‌కు అధికారంలోని [illegible] పూర్తి తోడ్పాటు ప్రకటించింది.

దీనిబట్టి ఆయన తన ప్రత్యర్థులపై విజయం సాధించినట్లు భావించబడుతున్నదని అమెరికా వార్తా సంస్థ యు.పి.ఐ. వ్యాఖ్య.

“వాస్కో-గాంకాల్వెస్ రాజకీయ స్థితికి భంగం ఉండదు” అని పోర్చుగల్ సైన్య సేనాధిపతి జనరల్ కార్లోస్ ఫాబియావో నిన్న సైనిక మండలి సమావేశానికి ముందు ప్రకటించారు.

ఆరోజు అన్ని పత్రికలు మొదటి పేజీలో గాంకాల్వెస్ చిత్రాలు [illegible] పోర్చుగల్‌లో సంక్షోభ [illegible] ఆయన రూపొందించిన పథకం [illegible] ప్రభుత్వం [illegible] రాజకీయ [illegible] తర్వాత [illegible] జరగనున్నాయి.

పోర్చుగల్ రాజకీయాలకు కేంద్రమైన గాంకాల్వెస్ ప్రమాదమిస్తూ అన్ని విధాలా సాయం చేస్తున్నామని, గాంకాల్వెస్‌ను తొలగిస్తే మాత్రం ప్రభుత్వంలో తాము చేరేది లేదని సోషలిస్టులు ప్రకటించిన విషయం పాఠకులకు విదితమే.

సోషలిస్టు, డెమొక్రాట్లకో భిన్నాభిప్రాయాలు

పోర్చుగల్ ప్రధాని వాస్కో-గాంకాల్వెస్ ఉన్న ప్రభుత్వంలో సోషలిస్టులు, పాపులర్ డెమొక్రాట్లు [illegible] పార్టీ [illegible] గాంకాల్వెస్ ఉన్నంత వరకు [illegible] అభ్యంతరం లేదని పాపులర్ డెమొక్రాట్లు ప్రకటించారు.

గాంకాల్వెస్ ప్రభుత్వంలో పార్టీ సభ్యులు [illegible] సోషలిస్టు పార్టీ తిరస్కరించింది. ప్రధాని గాంకాల్వెస్‌ను తొలగించి జాతీయ ఐక్యతా ప్రభుత్వం ఏర్పడినట్లైతే [illegible] సోషలిస్టులు [illegible] సాంప్రదాయిక [illegible] సోషలిస్టు కార్యదర్శివర్గం ఒక ప్రకటన చేసింది.

ప్రతిపాదిత ప్రభుత్వ [illegible] గురించి తాము పెట్టిన షరతులు [illegible] ప్రభుత్వంలో చేరబోమని పాపులర్ డెమొక్రటిక్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎమిలియో గిరో చెప్పారు.

ప్రధాని గాంకాల్వెస్‌పట్ల పోషిస్తున్న [illegible] తమకు కలిగిన ప్రమేయముందని చెప్పారు.

గాంకాల్వెస్‌ను [illegible] తొలగించాలనే డిమాండ్ [illegible] అధికారంలో [illegible] ఉద్యమాన్ని స్పష్టం చేసిన విషయం విదితమే.

భారత్‌లో మార్పులు: పోర్చుగల్ ఆసక్తి

న్యూఢిల్లీ, జులై 24

భారత్‌లో ప్రస్తుతం అమలు జరుగుతున్న సామాజిక ఆర్థిక తక్షణచర్యలపట్ల పోర్చుగల్‌లో ఎంతో ఆసక్తి [illegible] ఉన్నదని ఇక్కడి పోర్చుగీస్ ఛార్జ్‌డ్ ఎఫైర్స్ డాక్టర్ [illegible] నేట రాత్రి చెప్పారు.

భారత పోర్చుగల్ సంబంధాల [illegible] అంకితమైనందుకు ఆయన ప్రశంసించారు. పూర్వ [illegible] సంబంధాలను పునరుద్ధరణకు [illegible] పోర్చుగల్ సమాజ స్థాపనకు తాము కృషి చేస్తున్నామన్నారు.

[illegible] అనేక దేశాల విస్తృత సంబంధాలను చెంది నవభారత్, పోర్చుగల్. 400 ఏళ్ళ క్రితం రెండు దేశాల మధ్య మార్పు తిరిగిపారంభమయింది. గత ఏడాది రెండు దేశాలు [illegible] ఇప్పుడు సాంస్కృతిక సంబంధం రూపొందించబడుతుంది, ఆర్థిక, వాణిజ్య సంబంధం జరుగుతుంది.

ఆ విధాలలో పోర్చుగీసు వలసపాలన ఇటీవల అంతమయింది. [illegible] స్వతంత్ర దేశాలు [illegible] భారత్‌తో, పోర్చుగల్‌తో వాటి సంబంధాలు ఇంకా పటిష్టమౌతాయని అన్నారు.

విద్యుత్ రేట్లు పెంచకూడదు

సుప్రీంకోర్టు తీర్పు

న్యూఢిల్లీ, జులై 23

విద్యుత్‌ను పరిశ్రమలకు సప్లయి చేయటానికి ఒప్పందం కుదుర్చుకున్న ఏ విద్యుత్ సంస్థ అయినా విద్యుత్ రేట్లను ఏకపక్షంగా పెంచటానికి వీలు లేదని సుప్రీంకోర్టు నేడు తీర్పు ఇచ్చింది.

ఇందుకు సంబంధించిన దావాలో కేరళ హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఒప్పందంలో పేర్కొన్న [illegible] రేట్ల విషయమై [illegible] వరకు పెంచే అధికారం విద్యుత్ సంస్థకు లేదని కోర్టు తీర్పు ఇచ్చింది.

విమానశాఖ సిబ్బంది దాడులు

పెదవడ్లపూడిలో

విజయవాడ జులై 24

విజయవాడ పౌర సరఫరాల శాఖ [illegible] డి యస్ పి. రాయకట్టాయ నిన్న గుంటూరుజిల్లా పెదవడ్లపూడిలో విమానాశాఖ సిబ్బంది దాడులు జరిపారు.

[illegible] వెంకటనారాయణకు చెందిన గోదాంపై దాడిచేసి 17½ వేల ఏఖరగల 114½ బస్తాల్ని, [illegible] అనుమతి లేకుండా [illegible] చేస్తున్నందుకుగాను వెంకటనారాయణను అరెస్టు చేశారు.

అదే గ్రామానికి చెందిన జారికొండ [illegible] చెందిన గోదాన్‌పై అధికారులు దాడిచేసి రు 24,400 విలువగల 91 బస్తాల వడ్లను, బెల్లం [illegible] స్వాధీనం చేసుకున్నారు. రామయ్య, అనే వ్యక్తి [illegible] ఆయన దత్తపుత్రుడు సూర్యనారాయణను అరెస్టు చేశారు.

వీరిపై మంగళగిరి పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదు చేశారు.

కిరాణా వర్తకుల విజ్ఞప్తి

విజయవాడ జులై 23

విజయవాడ కాపి [illegible] అండ్ జనరల్ మర్చంట్సు అసోసియేషన్ సర్వసభ్య సమావేశము శ్రీ పలపోలు శ్రీరామమూర్తి అధ్యక్షతన జులై 19న జరిగినది.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ దేశ సమైక్యతకు, పురోభివృద్ధికి తీసుకుంటూ వున్న చర్యలకు తమ మద్దతు ప్రకటిస్తూ తీర్మానించారు.

[illegible] వర్తకులు తాము ప్రదర్శించవలసిన ధరల పట్టీలను “ఫారం 200” [illegible] వీటి అమ్మకాలు [illegible] ఎవి [illegible] సరుకుల [illegible] తాము ప్రదర్శించవలసిన సరుకుల జాబితాను అమ్మకం చేయుచున్న రేట్లు ప్రదర్శించడం కే [illegible] వర్తకులు ప్రభుత్వానికి [illegible] ప్రభుత్వమువారిని కోరుచూ సభ ఏకగ్రీవముగా తీర్మానించింది.

వియత్నాం ప్రజలకు, రోటరీ ఫౌండేషన్ విద్యార్థులకు విరాళం

—విజయనగరం రోటరీ క్లబ్ చే

విజయనగరం, జులై 24

విజయనగరం రోటరీ క్లబ్ అంతర్జాతీయ సంబంధాల కమిటీ తరఫున శ్రీ అప్పన సూర్యనారాయణమూర్తి వియత్నాం ప్రజలు విజయానికి అభినందనల్ని తెలియచేస్తూ ఆ దేశ ప్రజల అభివృద్ధిని కాంక్షిస్తూ రు. 500 లు విరాళం ప్రకటించారు.

ఈయన వియత్నాం రాయబారికి రు. 500 ల చెక్కును అంతర్జాతీయ రోటరీ ఫౌండేషన్ [illegible] విద్యార్థుల సహాయార్థం రు. 1000 ల చెక్కును రోటరీ క్లబ్ అధ్యక్షుని ద్వారా రామమోహన [illegible] అందజేయుటకు నుద్యావాడు.

ఈ నెల 14వ తేదీన జరిగిన రోటరీ క్లబ్ సభకు డా॥ రామమోహనరావు అధ్యక్షత వహించారు.

సభలో అకౌంటెంట్ విశాఖపట్టణం కేంద్రం [illegible] అనంతసూర్యనారాయణమూర్తి సంగీత [illegible] బాధ్యతలు స్వీకరించి [illegible] చేయనున్నారు.

ఆయన్ను క్లబ్ అధ్యక్షులు శ్రీ బి. గోపాలరావు మాట్లాడుతూ విశాఖపట్టణంలో [illegible] నిర్వహిస్తున్న [illegible] విజయనగరం రోటరీ క్లబ్‌వారు వేసిన రూపాయల [illegible] కృతజ్ఞతలు తెలియచేశారు.

సంస్థకొత్త సభ్యుల సెక్రటరీ శ్రీ సురేష్ కుమార్ ప్రవేశ పెట్టారు.

రానున్న సంవత్సరానికి అధ్యక్షులుగా డా॥ రామమోహనరావు, ఉపాధ్యక్షులుగా శ్రీ యస్. బోస్, కార్యదర్శిగా శ్రీ ఎ. ఆర్. నరసింగరావు కోశాధికారిగా శ్రీ నాక్. [illegible] కమ్యూనిటీ సర్వీసు కమిటీకి శ్రీ మామిళ్ళ లింగమూర్తి, అంతర్జాతీయ సంబంధాల కమిటీకి శ్రీ అప్పన సూర్యనారాయణమూర్తి ఎన్నికైనారు.

శ్రీ ఎం. జగన్ ప్రకాశరావు వందన సమర్పణతో సభ ముగిసింది.

ఆర్. కె. నికేతన్

విజయనగరం, జులై 24

ఇటీవల ఇక్కడి ఆర్. కె. నికేతన్ బాలికల సమాజ సర్వసభ్య సమావేశం డాక్టర్ కె. వి. రామారావు అధ్యక్షతన జరిగింది.

డాక్టర్ కె. వి. రామారావు అధ్యక్షులుగా, శ్రీయుతులు పెన్మెత్స అప్పారావు, పి. హెచ్. [illegible] యం. నారాయణరావు ఉపాధ్యక్షులుగా, శ్రీ యం. రామ్మూర్తి కార్యదర్శిగా శ్రీ ఎ. వి. ఆర్. కృష్ణాజి సంయుక్త కార్యదర్శిగా, శ్రీ డి. వి. [illegible] మూర్తిరాజు అసిస్టెంట్ శ్రీ ఎ. సూర్యనారాయణ కోశాధికారిగా శ్రీమతి రత్నరావు, కుమారి సూర్యకుమారిలతోపాటు 9 మంది కార్యనిర్వహక సభ్యులుగా ఎన్నికయ్యారు.

హోటల్ రేట్ల తగ్గింపుకు విజ్ఞప్తి

హైదరాబాద్, జులై 24

ఆంధ్రప్రదేశ్ వినియోగదార్ల సంఘం అధ్యక్షులు శ్రీ కె. వాసుదేవరావు, ఉపాధ్యక్షులు శ్రీ కె. ఎస్. నారాయణ్, ప్రధాన కార్యదర్శి శ్రీశ్యామరావు, కార్యదర్శి శివరామ్ అగర్వాల్, ఎం. ఎల్. సి. శ్రీ ప్రభాకర్ రెడ్డి నిన్న ఇక్కడ హోటల్ యాజమాన్య ప్రతినిధులను కలిసి టీ కాఫీ తదితరపదార్థాల రేట్ల వ్యత్యాసం దిండా కనీసం 20 శాతం తగ్గించాలని విజ్ఞప్తి చేశారు.

హోటల్ యాజమాన్యం తరపున తాజ మహల్ గ్రూప్ హోటల్స్, న్యూ మైసూర్ కెఫ్ [illegible] హోటల్, అన్నపూర్ణ, ఆనంద భవన్, వసంత హోటల్, శ్రీ బృందావన హోటల్స్ ప్రతినిధులు చర్చల్లో పాల్గొన్నారు.

రేట్ల తగ్గింపు ప్రతిపాదనను వచ్చే ఆదివారం జరగబోయే జనరల్ బాడీ సమావేశంలో పరిశీలించి హోటల్ యాజమాన్య ప్రతినిధులు తెలిపారు.

కాసా హట్లు మాస్కో రాక

మాస్కో, జులై 23

సోమాలీ [illegible] కాస్మోనాట్లు అలెగ్జీ లియొనోవ్ [illegible] కాస్మోడోమ్ నుండి మాస్కో చేరుకున్నారు.

మాస్కోలో వారికి వైద్య పరీక్షలు జరిపారు.

విమానాశ్రయంలో కాస్మోనాట్లకు వారి కుటుంబసభ్యులు అభినందించారు.

కాలేజీ విద్యార్థుల అరెస్టు

దొంగతనం కేసులో

బెంగళూరు జులై 23

మైసూరు, చిత్రదుర్గ, బెంగళూర్లలో జరిగిన దొంగతనం కేసులపై నేడిక్కడ ఇద్దరు కాలేజీ విద్యార్థులను అరెస్టు చేశారు.

విద్యార్థుల నుండి బంగారు నగలు, కారీదు [illegible] అనుమతి లేకుండా సాధనం చేసుకున్నారని పోలీసు కమిషనర్ శ్రీ చంద్రశేఖర్ తెలిపారు.

రాజ్యసభకు మీర్ ఖాశిం పోటీ

శ్రీనగర్, జులై 24

జమ్ము కాశ్మీర్ శాసనసభ నుండి రాజ్యసభకు జరుగనున్న ఎన్నికలలో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శ్రీ మీర్‌ఖాశిం కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేస్తారని పార్టీ వర్గాలు తెలిపాయి.

డి. పి. ధార్ ను సోవియట్ రాయబారిగా నియమించిన తరువాత ఖాళీ ఏర్పడింది.

ఖైదీల విడుదలకు గుజరాత్ ప్రభుత్వ నిర్ణయం

గాంధీనగర్, జులై 24

వల్లభాయ్ పటేల్ శత జయంతి సందర్భంగా ఎంపిక చేసిన కొన్ని కేటగిరీల శిక్షను అనుభవిస్తున్నవారిని విడుదల చేయాలని గుజరాత్ ప్రభుత్వం నిర్ణయించింది.

రాష్ట్ర జైళ్ళ శాఖామంత్రి శ్రీ రతిలాల్ అసెంబ్లీలో ఈ విషయాన్ని ప్రకటించారు. ఈ నిర్ణయం ఆగస్టు 9 నుండి అమలులోకి వస్తుంది.

ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలకుగాను ఐ. పి. సి. 121, 130 నిబంధనల క్రింద శిక్షలు అనుభవిస్తున్న వారికి ఈ నిర్ణయం వర్తించదు. బెయిలు [illegible] అనుభవిస్తున్న వారికి కూడా ఈ నిర్ణయం వర్తించదు. 1976 సంవత్సరంలో జరిగిన [illegible] కూడా నిర్ణయించింది.

పగడ కోటయ్య షష్టిపూర్తి

విజయవాడ, జులై 24

వేదాంత నాయకుడు శ్రీ పగడ కోటయ్య షష్టి పూర్తి ఉత్సవం నిన్న ఇక్కడ జరిగింది.

శ్రీ యస్. ఆర్. రంగాచారి సభకు అధ్యక్షత వహించారు. మాజీ మంత్రి శ్రీ కోట అన్వర్‌ఖాన్, శ్రీ [illegible] అధ్యక్షులు శ్రీ [illegible] దివాకరరావు ప్రసంగించారు. శ్రీ పగడ కోటయ్యకు ఒక సీరకు సన్మానం చేశారు.

కర్ణాటకలో రుణ విముక్తి బిల్లు!

బెంగళూరు, జులై 24

అర్ధికరంగా బలహీనమైన కర్ణాటక రుణగ్రస్తులను రుణ విముక్తులను చేసే రుణ విముక్తి బిల్లును కర్ణాటక ప్రభుత్వం వచ్చే శాసన సభ సమావేశంలో ప్రవేశ పెట్టనుంది.

ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ్ అర్స్ నేడు విలేఖరులకు చెప్పారు. మంత్రివర్గ సమావేశానంతరం మాట్లాడుతూ ఇది ఏకరాల లోపువున్న చిన్నరైతులు, వృత్తి పనివారు, ఆదాయం రు. 2400 లోపు సంపాదించేవారికి ఉపకరిస్తుందన్నారు.

ఈ చర్య క్రింద రుణం చేసిన వారిపై సూట్ వేయడానికి వీల్లేదు. ఇప్పటికే వేయబడిన సూట్లపై ఈ చర్య అమలులోకొచ్చే తేదీనుండి స్టే వస్తుంది.

జులై 28న ప్రారంభం కానున్న రాష్ట్ర శాసనసభ వర్షాకాల సమావేశం మూడు వారాలపాటు జరుగుతుంది.

రేడియో

ఆదివారం జులై 27

[illegible] 1897 [illegible] శ్రావణ 5

హైదరాబాద్ - (ఎ)

405.4 మీ. 740 కి.హె.

6.00 వందే మాతరం; 6.10 భక్తిరంజని - గీతాంజలి, [illegible]; 6.40 [illegible] - పి. కౌశల్ [illegible]; 7.10 “అమరవాణి”; 8.20 [illegible]; 9.30 [illegible] పాటలు - 1.10 చిత్రగీతాలు. మీనా, [illegible] మహోత్సవము - ఉపన్యాసం, [illegible] 1.30 తరంగవల్లి - ఈ తరంగిణి. పీయూష్ నాటిక 4 వ భాగం; 2.10 [illegible] “రాజీ కుదుర్చేది” పీయూష్ నాటిక 4 వ భాగం; 3.00 [illegible] (విజయవాడ వలె); 6.30 [illegible] బాన్ - సరోద్; 7.45 ఈ మాసపు పాట. ఎన్. పి. రామలక్ష్మి; 8.30 జానపద గేయాలు; 8.40 లలిత సంగీతం - డి. వసంత; 9.30 “హారిక” [illegible] వర్తే; 10.30 [illegible] ప్రసార సమాప్తి.

విజయవాడ

457.1 మీ. 656 కి.హె.

6.00, వందేమాతరం, ఉషోదయం, ప్రసార విశేషాలు; 6.05 భక్తిరంజని - దేశభక్తి గేయం, ఏకాంతసేవ, [illegible] అష్టకము, విష్ణుగీతాలు, 4.30 [illegible]; 7.45 హిందీ పాఠం; 9.10 కోటిపల్లి ప్రకాశరావు - వయొలిన్, [illegible] కృష్ణమూర్తి - మృదంగం; 11.45 చిత్రతరంగిణి; 1.30 చిత్రతరంగిణి; 4.10 టి. వి. వెంకటేశ్ - గాత్రం, అన్నవరపు రామస్వామి - వయొలిన్, దండమూడి రామమోహనరావు - మృదంగం; 8.00 “మంచు తాకిడి” నాటకం; 6.30 హైదరాబాదు వలె; 6.30 యువవాణి; 8.00 ఈ మాసపు పాట; 8.05 చిత్రతరంగిణి; 8.15 సమర్పణ; 8.30 జానపద గేయాలు; 9.30 వార్తలు; 10.30 ప్రసార సమాప్తి

విశాఖపట్టణం

ప్రసారము - I

6.00 వందేమాతరం, మంగళధ్వని; 6.05 భక్తిరంజని - పారాయణం, నవగ్రహ స్తోత్రం [illegible] నవరత్నగేయాలు; 6.30 పుష్పాంజలి - [illegible] భక్త ప్రహ్లాద

ప్రసారము - II

1.20 మధురిమ - పుణ్యకథ. (11 ప్రసారాలలో మిగతా కార్యక్రమాలు విజయవాడ వలె).

ప్రసారము - III

6.30 గిరిజన కార్యక్రమం; 6.45 చిత్రరంజని - అర్పణము, ఉషస్సు, [illegible] విహారం; 8.00 [illegible] 8.45 & 9.15 మనోరంజని - కోరిన కోరిన పాటలు; 9.30 “[illegible]” కథకులు: ఎస్. [illegible]; 10.30 వాతావరణవార్తలు ప్రసార సమాప్తి (మిగతా కార్యక్రమాలు హైదరాబాదు వలె).

కడప

ప్రసారము - I

6.01 వందేమాతరం; 7.40 సంగీతామృతం - జాన్ హిగ్గిన్స్ - గాత్రం; 9.00 [illegible] - కోరిన కోరిన పాటలు - మాయాబజారు, ముద్దుబిడ్డ, తల్లి బిడ్డలు, అగ్గిబరాటా, [illegible], రాముడు భీముడు, వెలుగు నీడలు, ఇంటికి దీపం ఇల్లాలు.

ప్రసారము - II

1.10 చిత్రలహరి - [illegible], పిల్లల వచ్చ, మనుషులు మట్టిబొమ్మలు, కోడెనాగు.

ప్రసారము - III

6.30 రాగరంజని - కన్నెకాని కథలు, సువరన్న, మల్లీశ్వరి, చిత్రాంగి [illegible], శ్రీ వేంకటేశ్వర మహాత్మ్యం, మహామంత్రి తిమ్మరుసు. (మిగతా కార్యక్రమాలు హైదరాబాదు వలె).

విశాలాంధ్ర

1975 జులై 26 శనివారం

జాతీయం చేయబడిన బ్యాంకుల నిర్వహణ

దేశంలోని 14 బడా బ్యాంకుల జాతీయకరణ ఆరవ వార్షికోత్సవ సందర్భంగా ఢిల్లీలో ఏర్పాటైన ఒక సమావేశంలో మాట్లాడుతూ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ జాతీయం చేయబడిన బ్యాంకుల నిర్వహణపై కొన్ని అభిప్రాయాలను వెలిబుచ్చారు. మారిన పరిస్థితుల్లో అవసరాలకనుగుణంగా బ్యాంకింగ్ నిర్వహణ పద్ధతిలో మార్పులు రానందున జాతీయకరణవల్ల ప్రజలకు ఆశించినమేరకు ప్రయోజనాలు చేకూరలేదని ఆమె పేర్కొన్నారు. జాతీయం చేయబడిన పరిశ్రమల ప్రభుత్వరంగ పరిశ్రమల సమర్థవంతమైన నిర్వహణపట్ల ఆసక్తి కలిగి సామాజిక ప్రయోజనాలదృష్ట్యా వీటికిగల ప్రాముఖ్యతను గుర్తించినవారందరూ యీ అభిప్రాయాలను శ్రద్ధగా పరిశీలించవలసిన అవసరం వుంది.

ఆరేళ్ళక్రితం జరిగిన బ్యాంకుల జాతీయకరణ మనదేశ రాజకీయాలను ప్రభావితంచేసిన కీలక ఘటన అనడంలో సందేహంలేదు. డిపాజిట్ల రూపంలో వేలకోట్ల రూపాయల్లో ప్రజాధనాన్ని కొద్దిమంది గుత్తపెట్టుబడిదారులు తమ స్వప్రయోజనాలకు వినియోగించుకోడానికి స్వస్తి చెప్పి ఆ ధనాన్ని సామాన్య, మధ్యతరగతి వర్గాలకు, వ్యవసాయదార్లకు, లఘు పరిశ్రమలకు, చేతివృత్తులవారికీ స్వయంఉపాధికల్పనార్థం రుణసహాయంద్వారా నిరుద్యోగ విద్యావంతులకు పరపతి సౌకర్యాలు, ప్రయోజనాలు చేకూర్చేఉద్దేశ్యంతో తీసుకొన్న చర్య. గత ఆరేళ్ల అనుభవాన్ని సమీక్షించుకొన్నపుడు ఆచరణలో కొన్ని లోపాలున్నా మొత్తంమీద బ్యాంకుల జాతీయకరణ సరైనదని ధృవీకరించబడింది.

జాతీయకరణ అనంతరం బ్యాంకింగ్ కార్యకలాపాలు పెద్దఎత్తున విస్తరించాయి. అంతకుముందు జాతీయంచేయబడిన 14 బ్యాంకులకు దేశమంతటా కలిపి 8 వేలకుపైగా బ్రాంచీలుంటే ఆ సంఖ్య యీ ఆరేళ్ళలోనూ 18 వేలకు దాటింది. కొత్తగా ఏర్పడిన బ్రాంచీలలో దాదాపు సగానికి పైగా అంతవరకు ఎలాంటి బ్యాంకింగ్ సౌకర్యాలులేని కేంద్రాల్లో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో నెలకొల్పబడ్డాయి. అంటే అంతవరకు పట్టణాలకు పారిశ్రామిక కేంద్రాలకే పరిమితిమైన బ్యాంకింగ్ సౌకర్యాలను విస్తరించాలనే జాతీయకరణ లక్ష్యాలలో ఒకదాన్ని సాధించే క్రమంలో జరిగిన పురోగతి గణనీయంగానే వుంది. అలాగే పరిమితంగానైనా వ్యవసాయరంగానికిచ్చే రుణాలలో పెరుగుదల వుంది. డిపాజిట్లు కూడా సుమారు 4 వేలకోట్ల రూపాయలనుండి 12 వేలకుపైగా పెరిగాయి. బ్యాంకుల జాతీయకరణ విఫలమైందని, అందువల్ల పెద్దగా సాధించిందేమీ లేదని స్వార్థపర వర్గాలు చేస్తున్న దుష్ప్రచారానికి యీ వివరాలు సమాధానం.

అయితే జరిగిన విస్తరణకు అవకాశాలకు తగువిధంగా బ్యాంకుల నిర్వహణలో రావలసినమార్పులు రాలేదన్నది కూడా వాస్తవమే. ముఖ్యంగా పరపతిసౌకర్యాల విషయంలో జాతీయం చేయబడిన బ్యాంకులు యింకా గుత్తపెట్టుబడి వర్గాలకు, లాభార్జనపరులకు వినియోగపడుతున్నాయనే విమర్శ త్రోసిపుచ్చదగిందికాదు. బ్యాంకు యాజమాన్యాల వైఖరిలో ఈ విషయానికి సంబంధించి మార్పురావాలని జాతీయకరణకు కట్టుబడ్డ ప్రగతిశీల బ్యాంకు ఉద్యోగులు, వారిసంఘాలు ఆందోళన చేస్తున్నారు. వారి ప్రతినిధులు యిందుకు తీసుకున్న అవకాశాలను జారవిడుచుకోకుండా సూచనలు చేస్తూనేవున్నారు అయినా పరిస్థితులు యింకా మారలేదు.

అలాగే జాతీయం చేయబడిన బ్యాంకుల్లో సర్వీసులు, ఉద్యోగుల ప్రవర్తనకు సంబంధించికూడా పరిస్థితి మెరుగుపరిచేందుకు తమవంతు కృషిని బాధ్యతను నిర్వర్తించడానికి బ్యాంకు ఉద్యోగుల సమరశీల సంస్థయైన అఖిలభారత బ్యాంకు ఉద్యోగుల సంఘం (ఎ. ఐ. బి. ఇ. ఎ) సంసిద్ధతను వ్యక్తంచేసింది. జాతీయకరణ ఆరవవార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఆ సంఘం ప్రధానికి వ్రాసిన లేఖలో కొన్ని సూచనలు చేసింది. జాతీయకరణ లక్ష్యాలను పూర్తిచేసేందుకు, ప్రధాని ప్రకటించిన ఆర్థిక కార్యక్రమాన్ని జయప్రదం చేయడంలో బ్యాంకింగ్ వ్యవస్థ తనపాత్ర నిర్వర్తించేందుకు పూర్తితోడ్పాటును ప్రకటించింది. ఆ కర్తవ్య నిర్వహణలో బ్యాంకు ఉద్యోగులసహకారాన్ని ప్రభుత్వం, యాజమాన్యాలువిని వినియోగించుకొంటే లోపాలు తొలగిపోయి సత్ఫలితాలు సమకూరుతాయి.

సాగుచేసుకునేందుకు అనుమతికై విజ్ఞప్తి

జారకల్లు, జులై 20

పాలకొండకు నుండి 18 మైళ్ళ దూరంలో వున్న పిడుగు దిబ్బ బంజర్లను సుమారు 7 సంవత్సరాల నుండి నిరుపేదలైన వ్యవసాయ కార్మికులు, హరిజనులు వ్యర్థంగా పోతున్న ఈ బీడును వినియోగించి సాగుచేసుకుంటున్నారు. దీనివలన ఎవరికీ ఆటంకం లేదు. రెవెన్యూ నిర్ణయం ప్రకారం ఏదు కిస్తు కూడా చెల్లిస్తున్నారు.

కానీ యిటీవల జారకల్లు పెద్దలు అడ్డుపడి ఈ భూముల్లో సాగుచేసుకోడానికి వీల్లేదని అభ్యంతరం పెడుతూ సాగుదార్లపై చర్యలు తీసుకుంటున్నారు.

దీనివల్ల ఎదురవుతున్న అనేక యిబ్బందులను గమనించి, నిరుపేదలైన వ్యవసాయ కార్మికులు ఈ భూముల్లో సాగుచేసుకునేందుకు అనుమతి నివ్వాల్సిందిగా వల్లూరు తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ బత్తుల ఎము నాగార్జున పార్లమెంటు సభ్యులు దివాన్ చేర్పి కలెక్టరుకు విజ్ఞాపన పత్రాన్ని సమర్పించారు.

భూసంస్కరణలు-అదనపు భూములు

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఈనెల (జులై) 1 వ తేదీ ప్రకటించిన 20 ఆర్థిక సూత్రాలలో భూసంస్కరణలు వెనువెంటనే అమలు జరుపవలెనని, భూగరిష్ట పరిమితుల నిర్ణయం అమలు జరుపుటవల్ల లభించే భూమిని నిరుపేదలకు, హరిజన గిరిజనులకు వెనుకబడిన వర్గాల ముఖ్యంగా అందజేయవలెనని అత్యవసర తక్షణ ప్రకటించారు. అందువల్ల ఇదివరకన్నా అతివేగంగా ఈ సంస్కరణలు అమలు జరుపవలసినవని అర్థం.

1972 సంవత్సరంలో జరిగిన ముఖ్యమంత్రుల సమావేశం నిర్ణయాల ననుసరించి ఆయా రాష్ట్రాలలో గరిష్ట పరిమితుల శాసనాలు చేయబడినవి. అప్పటికే జారీచేయబడినశాసనాలనుగాని, అవసరం కొద్ది శాసనాలుగాని మరింత ప్రగతిశీలకంగా సవరించవలెనని అయిదవ పంచవర్ష ప్రణాళికలో సూచించిన మేరకు శాసనాలు 1974-75 లో సవరణ చేయుటం జరిగింది. అంతేకాకుండా ప్రతివాదులు కోర్టుకుపోయి వివాదముల చేయుటకు వీలులేకుండా వుండేందుకు 19 శాసనాలు రాజ్యాంగం అనుబంధంలో నిబంధన చేర్చి రక్షణ కల్పించారు.

అదనంగా లభించగల భూమి 40 లక్షల ఎకరాలుండ వచ్చునని ఏప్రిల్ నెలలో పార్లమెంటుకు నివేదించిన వేదికలో ఉపమంత్రి చెప్పారు. అందులో 58,000 ఎకరాలు రాష్ట్రప్రభుత్వాల స్వాధీనంలో వున్నవని అందులో 21,000 ఎకరాలు అర్హులకు పంచబడిందని అన్నారు.

1974 ముఖ్యమంత్రుల సమావేశంనాటికి రాష్ట్రాలలో పరిమితులవల్ల లభ్యమయిన భూమి అందులో పంచింది ఈ విధంగా వుందన్నారు.

రాష్ట్రం	మిగులు	పంచింది
ఆంధ్రప్రదేశ్	25 300	0
అస్సాం	29,200	0
గుజరాత్	10,600	5,600
హర్యానా	72,900	24,000
కాశ్మీర్	1,80 000	1,80 000
మధ్యప్రదేశ్	30 200	6 000
మహారాష్ట్ర	1,52 000	46,000
పంజాబ్	79 650	24,150
తమిళనాడు	10,100	6 250
ఉత్తరప్రదేశ్	96,240	48,250
పశ్చిమ బెంగాల్	3,16,206	1,36,840

20 సూత్రాల పథకం క్రింద అధికారంలో యీ గరిష్ట పరిమితులవల్ల దేశం మొత్తాన అదనంగా దాదాపు 16.2 లక్షల హెక్టారులని కేంద్ర వ్యవసాయశాఖ (3-7-75) ప్లానింగ్ కమిషన్‌వారు 18 లక్షలని 10-4-75, 15,34,000 హెక్టారులు (హెక్టారు అంటే రెండున్నర ఎకరాలు) అంటే 34,90,000 ఎకరాలు లభించిందని ప్రభుత్వ ప్రకటన 5-7-75న

శ్రీ

వావిలాల గోపాలకృష్ణయ్య

రిపోర్ట్ లో అంతా తెలియచేశారు. అందులో రాష్ట్రాల వారీగా:

రాష్ట్రం	భూమి హెక్టారు	ఎకరాలు
ఆంధ్రప్రదేశ్	4,00,000	10,00 000
అస్సాం	1,71 200	4,48 000
బీహారు	80 000	2,00 000
గుజరాత్	20 000	50 000
మధ్యప్రదేశ్	20,000	50,000
హర్యానా	22.400	56,000
హిమాచలప్రదేశ్	58 000	1,44 000
కాశ్మీర్	18 000	47,000
కర్నాటక	1,20 000	30 000
కేరళ	42 000	1 05,000
మహారాష్ట్ర	2,48 400	6,21,000
మణిపూర్	1,600	4 000
ఒరిస్సా	40 000	1 00 000
పంజాబు	34,000	85,000
రాజస్థాన్	1,15 200	2 88,000
తమిళనాడు	32,400	81,000
త్రిపుర	800	2,000
ఉత్తరప్రదేశ్	80,000	2,00 000
పశ్చిమ బెంగాలు	80 000	2 00.000
	15,32 000	34 90000

అంటే భారతదేశంలో అదనంగా లభిస్తుందని ఆశించిన భూమిలో ఒక్క ఆంధ్రప్రదేశ్ లోనె నాల్గవవంతు వున్నట్లు తేలుచున్నది. మద్రాసు ముఖ్యమంత్రి యీ 20 సూత్రాల ప్రకటన వచ్చిన తరువాత (2 7 75)న మాట్లాడుతూ తమ రాష్ట్రంలో 1967 వరకు భూమిపంపకం చేయబడని అన్నటికి గరిష్టపరిమితి చట్టంవల్ల 24,194 ఎకరాలుమిగులుతుందని, అందులో ప్రభుత్వ స్వాధీనంలో 16,130 ఎకరాలుండని ఇప్పుడు 1,00,111 (లక్ష) ఎకరాలు అదనంగా నిర్ణయించబడిందని అందులో 78 984 ఎకరాలు ప్రభుత్వ స్వాధీనంలో వుండని అందులో 56 000 ఎకరాలు 86,485 మంది భూమిలేని పేదలకు పంచబడిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం లెక్కప్రకారం తమిళనాడులో 78 480 ఎకరాలు (32 200) హెక్టార్లమాత్రం వుండని అంచనా వేశారు.

కేంద్ర అంకెల ప్రకారం మన ఆంధ్రప్రదేశ్ లోని భూమి 4 లక్షల హెక్టార్లు. 10 లక్షల ఎకరాలుగా అంచనా వేసినది. చాలా గణనీయమైన మొత్తమే. ఇప్పుడిప్పుడే గరిష్ట పరిమితుల చట్టం క్రింద ఆయా భూ ఖామందులు తమ అదనభూముల లెక్కలు ప్రభుత్వాధికారులకు అందజేయడం జరిగింది అవి పరిశీలన చేయడం అయ్యాక విచారణాధికారులు (ట్రిబ్యునల్సు) వారు విచారణ చేయడం జరగవలసివుంది. 20 సూత్రాల పథకం అమలు జరగవలెనంటే అది వెంటనే జరగవలసివుంది. మేజరు పీటి సాగుదల క్రింద వున్న ప్రాంతాలు కొన్ని జలపీడిత ప్రాంతాలుగా యూనిఫ్కరణ చట్టం క్రింద ప్రకటించబడినందులో దాదాపు నాల్గవ వంతు భూమి అదనంగా లెక్కలోనికి రావలసింది. మినహాయింపు లేకపోతే యింకొక లక్ష ఎకరాలు అదనంగా పంపకానికి అందవచ్చు. ఇంతవర్లు దాదాపు 1,40,000 ఎకరాలు పెద్దల స్వాధీనంలో వున్న ఖాళీ చేసి బీడుగా వుంది, ఇంతవర్లు 5 లక్షల ఎకరాలు ఉంది.

ఈ అత్యయిక పరిస్థితులలో పరిమితుల నిర్ణయం, అదనపు భూమి స్వాధీనం చేసుకొని ప్రభుత్వం వెంటనే పేదలకు పంపకం జరగడం అత్యవసరం. అందుకు ప్రభుత్వం, ప్రగతిశీలురు, ప్రజాసంఘాలు శ్రద్ధ వహించి కార్యదీక్షతో అమలు జరిపి అధికోత్పత్తి సాధించుటకు పూనుకొనవలెను. ఈ మిగిలిన భూమితోపాటు మదుపులకు కొంత మొత్తాలుకూడా అందజేయుటం అవసరం.

బందరు సబ్ జైలులో దుర్భర పరిస్థితులు

(విశాలాంధ్ర విలేకరి)

బందరు జులై 22

కృష్ణాజిల్లా బందరు సబ్ జైలు జిల్లా కేంద్ర జైలు. జిల్లాలో వివిధ తాలూకాల నుండి ఖైదీలను యిక్కడకు తీసుకవచ్చి వుంచుతారు. జైలులో 39 మంది ఖైదీల మాత్రమే వుండుటకు గదులు వున్నాయి. జైలులో నిర్మించిన సంఖ్యకంటె రెండు మూడు రెట్లు ఖైదీలను వుంచుతున్నారు. గదికి కిక్కిరిసి పోతూవుంటుంది. అందులో 18మందిని నిర్బంధించిన పరిస్థితి సర్వసాధారణము

ఖైదీలకు దుప్పట్లు లేవు కంబళ్ళు అసలే వున్నా కూడా కనపడవు మంచి నీరు త్రాగుటకు గ్లాసులు లేవు పరిశుభ్రత మరుగుదొడ్లకి వెళ్ళుటకు ముంతలు లేవు.

సర్వసాధారణంగా ప్రతి రోజూ 70 లేక 80 మంది వుంటారు ఇంత పెద్ద సంఖ్య కాలకృత్యాలు ఎలా తీర్చుకోవాలో మానవమాత్రునికి అర్థం కావటంలేదు.

ఖైదీలకు పరిస్థితులు తెలుసుకొనుటకు ప్రత్యేక మిగిలిన యేర్పాట్లు యేమియూ లేవు

ఖైదీలు స్నానాలు చేయుటకు పంపు లేదు వంట చేయుటకు త్రాగుటకు కూడా పనికిరాని సన్నధారవస్తున్న చెడిపోయిన పంపు మాత్రం వున్నది. పాత పడిన మురుగు నిలిచిపోయి ప్రదేశమే స్థితిలో చుట్టూ వుంటున్న మురుగునీరు తిరిగి నూతిలో ఇంకిపోయి అనారోగ్యకరంగా తయారయిన కటక ఉన్నవీరు. స్నానాలకు ఉపయోగించాలి. ఈ నీరు స్నానం చేస్తే దురద, బురవులు దద్దుర్లు కలుగుతున్నాయి. వంటకు కూడా కొన్ని సందర్భాలలో యీ నూతి నీటితోనే చేస్తున్నారు.

గదులకు సున్నంవేసి ఎన్ని సంవత్సరాలు అయిందో తెలియదు కపిలం గోడల మీద వ్రాసిన వ్రాతలనుబట్టి 9 సంవత్సరాల పైగా అయిందని బోధపడుతుంది.

డాక్టరు వచ్చి ఖైదీలను పరీక్ష చేసే పద్ధతి మూలపడింది. ఒక ఖైదీ అంటు వ్యాధులతో లేవలేని స్థితిలో వుంటే కనీస వైద్య సౌకర్యాలు కూడా కలుగచేయ్య లేదంటే యిక్కడ ఆరోగ్యస్థితి తెలుస్తోంది

కనీసం వెంటనే జైళ్ళ మంత్రిగారు స్వయంగా జైలును తనిఖీచేసి మానవతా దృష్టితోనైనా తగిన మార్పులు తీసుకొని రావాలి.

పెండ్లి కానుక

కృష్ణాజిల్లా నూజివీడు తాలూకా పోతురెడ్డిపల్లి వాస్తవ్యులు శ్రీ అక్కినేని భగవన్నారాయణగారి కుమార్తె చి. సౌ. అన్నపూర్ణ, మంగళాపురం వాస్తవ్యులు చి॥ తంగిరాల రవీంద్రనాథ టాగూర్‌గార్లకు మే 30 న విజయవాడ విశాలాంధ్ర బిల్డింగ్సులో జరిగిన వివాహసందర్భంగా వధువు తండ్రి భగవన్నారాయణ కమ్యూనిస్టుపార్టీ నిధికి రు. 250/- లు విరాళంగా ఇచ్చారు.

భువనగిరిలో నూనె మిల్లులకై విజ్ఞప్తి

భువనగిరి, జులై 19

భువనగిరి తాలూకాలో నూనె మిల్లులు నిర్మించాలని, బీబీనగర్, పగిడిపల్లి రైల్వే లైను నిర్మాణాన్ని సత్వరమే చేపట్టాలని జులై 13 న యిక్కడ జరిగిన తాలూకా యువజన, విద్యార్థి ఫెడరేషన్ల కార్యకర్తల సమావేశం డిమాండ్ చేసింది.

శ్రీ రియాజ్ అహ్మద్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ వి. రాంనర్సింహారావు, నల్గొండజిల్లా యువజన సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ వి. ప్రభాకర్‌లు మాట్లాడారు.

ఎ. నర్సిహ్మ కన్వీనర్‌గా, వి. రామచంద్రయ్య, యస్ లక్ష్మీనారాయణలు సంయుక్త కన్వీనరులుగా మరో 11 మందితో తాలూకా కమిటీ ఏర్పడింది.

విజ్ఞాపన పత్రం

ధరలు తగ్గించాలని, భూసంస్కరణలు సత్వర అమలుకై, హరిజనులపై అత్యాచారాలు ఆపాలని భువనగిరి తాలూకా యువజనసమాఖ్య యువజన కాంగ్రెస్ ప్రతినిధులు శ్రీయుతులు, రామచందర్, సత్యనారాయణ, విద్యార్థి ఫెడరేషన్ ప్రతినిధులు ఆర్. వెంకటేశ్, ఎ. విద్యాసాగర్‌లు జులై 6 న ఆర్. డి. వోని కలసి ఒక విజ్ఞాపన పత్రాన్ని సమర్పించారు.

హోటలు ధరలకు సంబంధించి యీ మాసంలో యీ మూడు సంఘాల ప్రతినిధుల సమావేశాన్ని ఏర్పాటుచేస్తానని ఆర్. డి. వో. హామీ యిచ్చారు.

రాజోలు తాలూకా విద్యార్థి సమాఖ్య రాయబారం

రాజోలు, జులై 22

తూర్పుగోదావరిజిల్లా, రాజోలు తాలూకా విద్యార్థి సమాఖ్య ప్రతినిధివర్గం యిటీవల తహశీల్దారును కలుసుకొని వర్తకుల అక్రమ వ్యాపారం ఫలితంగా విద్యార్థులకు నోటు పుస్తకాలు దొరకటంలేదనీ, తత్ఫలితం వారి యిబ్బందుల నివారణకు తగుచర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసింది.

నోటు పుస్తకాలు కంట్రోలు ధరకు అమ్మిస్తామనీ, దుకాణాలవద్ద ధరల పట్టికతో బోర్డులు పెట్టిస్తామని హామీ యిచ్చారు.

తాలూకా విద్యార్థి సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు శ్రీ డి. సూర్యనారాయణ, శ్రీ భూపతి అజయకుమార్ తాలూకా కమిటీ సభ్యులు శ్రీ కె యస్. ఆర్. ప్రసాద్, శ్రీ యస్. సుధాకర్ యీ ప్రతినిధివర్గంలో వున్నారు.

శ్రీ బాబూభాయ్ పటేల్ ఎన్నిక

అహమ్మదాబాద్, జులై 23

గుజరాత్‌లో జనతాసంఘటన లెజిస్లేచర్ విభాగం నాయకులైన ముఖ్యమంత్రి శ్రీ బాబూభాయ్ పటేల్ జనతా విభాగం నాయకుడుగా కూడా నియమింపబడ్డారు.

నేడిక్కడ జరిగిన జనతా సంఘటన సమావేశం శ్రీ మొరార్జీ స్థానే ఈయనను ఎన్నుకుంది

గుజరాత్ శాసనసభనుండి రాజ్యసభకు జరుగనున్న ద్వైవార్షిక ఎన్నికలలో పోటీ చేసే ముగ్గురు అభ్యర్థుల ఎన్నిక చేయటం, ఇందుకు సంబంధించి ఇతరులతో చర్చలు జరిపే అధికారాన్ని సమావేశం శ్రీ పటేల్‌కు ఇచ్చింది.

5 కిలోల బంగారం స్వాధీనం

పార్వతీపురం, జులై 20

పార్వతీపురం పట్టణంలో బైపాస్ కేంద్రంగా వడ్డీవ్యాపారం చేస్తున్న శ్రీయుతులు గెంబలి లక్ష్మణస్వామి పూర్ణ సత్యనారాయణుల దుకాణాలను సోదాచేసరు. 2 లక్షల విలువ చేసే 5 కిలోల బంగారాన్ని రెవెన్యూ అధికార్లు, పార్వతీపురం తాలూకా పోలీస్ సబ్-ఇన్‌స్పెక్టర్ స్వాధీనం చేసుకున్నారు.

ఇద్దరు వర్తకులను అరెస్టుచేసి రిమాండుకు పంపారు.

ఈ నెల 18 న మరో బ్లాక్ మార్కెటు వర్తకుణ్ణి పోలీసులు అరెస్టు చేశారు.

ప్రాణాంతకంగా తయారైన ఎలక్ట్రిక్ వైరులు

పెద్దాపురం ప్రజల యాతనలు

పెద్దాపురం, జులై 22

పెద్దాపురం మున్సిపల్ ఏరియాలో సుమారు 40 ఏళ్ళ క్రితం వీధిదీపాలకొరకు ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటువారు వైర్లు వేసినారు. ఆ వైరు తుప్పుపట్టి వున్నవి. అయినా గాని ఎలక్ట్రిసిటీ ఇంజనీయరు ఆ వైరు తీసి కొత్తవి వేయటలేదు అందువల్ల నెలలో 15 రోజులు దీపాలు వెలుగుటలేదు. అంతేకాక ఈ వైర్లు గాలికి తెగిపోయి ప్రజలప్రాణాలు కూడా తీస్తున్నాయి.

రామారావుపేటలో వున్న శ్రీ దేవులపల్లి చినకాపు (ప్లీడరు) యింటికి విశాఖజిల్లా చోడవరంనుండి వారి బంధువులు శ్రీమతి రేగులగడ్డ దుర్గమ్మ శ్రీమతి రేగులగడ్డ లక్ష్మి శ్రీకాంత యింటికి వచ్చినారు. ఈ నెల 8 వ తేదీ రాత్రి వీధిలో చీకటిగా అక్కడ కరెంటుతో పడివున్న వైరుతగిలి, ఇద్దరూ చనిపోయినారు. ఈ విధంగా తుప్పుపట్టిన వైరు అన్ని వీధులలోను వున్నవి ఎప్పుడు ఎక్కడ తెగిపడిపోయి ప్రజల ప్రాణాలకు ముప్పు వచ్చునోయని ప్రజలు భీతి చెందుతున్నారు ఎలక్ట్రికల్ డివిజనల్ ఇంజనీయరు వెంటనే చర్య తీసుకొని ఈ విధంగా ప్రజల ప్రాణాలకు ముప్పు రాకుండా పెద్దాపురం వద్ద వున్న మొత్తం వీధిదీపాలకు వేసిన తుప్పుపట్టిన వైరు తీసివేసి కొత్త వైర్లు వేయవలసిందిగా ప్రజలు కోరుతున్నారు

లేఖలు

చేజెర్ల వరకూ ఆర్. టి. సి బస్సు నడపాలి

అయ్యా!

నర్సరావుపేట తాలూకా కంకణాలగుంట గ్రామానికి నర్సరావుపేటనుండి కొద్దిరోజులనుండి ఆర్. టి. సి. బస్సు ప్రయోగాత్మకంగా నడుపుతున్నారు. ఉదయం, సాయంత్రం రెండుసార్లు మాత్రమే కంకణాలగుంట వరకు నడుపుతున్నారు ఈబస్సును చేజెర్ల వరకు నడపాలి అలాగే దీన్ని శాశ్వతంగా మార్చాలి. చేజెర్లకు నర్సరావుపేట నుండి అలూపాలెం, ఇక్కుర్తి, అన్నారం, సంతగుడిపాడు, అవనంద్యపాడు నుండి కూడా రెండు బస్సులు నడుపుతున్నారు. ఈ బస్సులు ఉండి కూడా నిరుపయోగమే అవుతున్నవి. నర్సరావుపేట నుండి నడిపే ప్రైవేటుబస్సుల వలన అనేకఇబ్బందులు ప్రయాణికులకు కలుగుతున్నవి. సరియైన కాలంలో రాకపోవడం, దర్శిన మార్గమధ్యంలో చెడిపోవడం లాంటి అనేక ఇబ్బందులను కల్గిస్తున్న ఈ బస్సులను ప్రభుత్వము జాతీయం చేసి ఆ రూట్లలో ఆర్. టి. సి బస్సులను నడుపవలసినదిగా కోరుచున్నాను.

ఇట్లు,
షేక్ జుబేర్,
నర్సరావుపేట ఏరియా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి

సాంఘిక సంక్షేమ హాస్టలుకై విజ్ఞప్తి

మహాశయా!

అద్దంకిలో గత సంవత్సరమే జూనియర్ కాలేజీ ఏర్పాటు చేశారు. ఈ కాలేజీలో యీ సంవత్సరం దాదాపు 1100 మంది విద్యార్థినీ విద్యార్థులు చదువుతున్నారు. వీరిలో చాలా ఎక్కువ భాగం గ్రామాల నుండి యీ కాలేజీలో చేరిన వారే. క్రొత్తగా తాలూకా కేంద్రమైన అద్దంకిలో భోజన వసతులు, గృహవసతులు కష్టంగా వున్నాయి. అవి కూడా హరిజన గిరిజన వెనుకబడిన వర్గాలు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన విద్యార్థులకు అందుబాటులో లేనందున చాలా యిబ్బందులకు గురియౌతున్నారు. చదువు సాగించడం దుర్భర మౌతూ వుంది. విద్యార్థుల సౌకర్యార్థం సోషల్ వెల్ఫేర్ అధికారులు, జిల్లా కలెక్టరుగారు వెంటనే అద్దంకిలో సోషల్ వెల్ఫేర్ హాస్టలును పెట్టి పేద, వెనుకబడిన వర్గాల విద్యార్థులను ఆదుకోవలసినదిగా విజ్ఞప్తి చేయుచున్నాము

ఇట్లు,
తాలూకా యువజన విద్యార్థి సమాఖ్యలు
అద్దంకి.

బస్సు షెడులు నిర్మించాలి

అయ్యా,

వందలాది ప్రయాణీకులతో రద్దీగా వుండే ఖమ్మం. ఇల్లెందు రూటులో వున్న స్టేజీలవద్ద ఇంతవరకు ప్రయాణీకులు నిలుచువేందుకు కొద్దిపాటి షెడు కూడా నిర్మించని కారణంగా బస్సులకోసం పడిగాపులుపడే ప్రయాణీకులు చిన్నపిల్లలతోనూ, వారి సామాన్లతోనూ ఎండలో, వానలో అనేక యిబ్బందులు పడుతున్నారు

పారిశ్రామిక కేంద్రమయిన ఇల్లెందు పట్టణంలో కూడా ఇంతవరకు బస్సుస్టాండు లేని ఫలితంగా అనేక మంది ప్రయాణీకులు బాధలు పడాల్సి వస్తోంది. ఇక్కడి బస్సు స్టాండ్ నిర్మాణం కోసం స్థలసేకరణకూడా జరిగి సంవత్సరం దాటుతున్నప్పటికీ నిర్మాణానికి ఎలాంటి చర్యలు తీసుకోలేదు.

కావున ఆర్. టి. సి కార్పొరేషన్ ప్రయాణీకుల ఇబ్బందులను గమనించి వెంటనే ఖమ్మం - ఇల్లెందు రూటులో కనీసం ప్రయాణీకులు అధికంగా వుండే రఘునాధపాలెం, మంచుకొండ, వండితాపురం, లింగాల (దోర్నకల్లు అడ్డరోడ్డు), బొక్కలగూడెం, కారేపల్లి క్రాసురోడ్డు, గాంధీనగరం, సీతారాంపురం, మరియు లలితాపురం స్టేజీల వద్ద ప్రయాణికులు కూర్చొనేందుకు షెడ్లు నిర్మించాలి దీంతో పాటుగా ఇల్లెందు పట్టణంలో వెంటనే బస్‌స్టాండ్ నిర్మించాలని కోరుతున్నాము.

ఇట్లు
కె అచ్యుతన్.
ఇల్లెందు తాలూకా కమ్యూనిస్టుసమితి,
కార్యదర్శి.

మొదటి సంవత్సరం పరీక్షలో రెండవసంవత్సరం పోర్షనులోని ప్రశ్నలు

మహాశయా!

వెంకటేశ్వర యూనివర్శిటీ డిగ్రీ మొదటి సంవత్సరపు తెలుగు పరీక్షలో రెండవ సంవత్సరమునకు సంబంధించిన గద్యభాగములో 10 మార్కుల ప్రశ్న యొకటి, 2½ మార్కుల విలువ గలిగిన 10 సందర్భ వాక్యములలో ఐదింటికి మాత్రమే జవాబు వ్రాయవలసిందిగా ప్రశ్నాపత్రములో వున్నది కాని ఆ పదింటిలో కూడా అదే సందర్భ వాక్యము రెండవ సంవత్సరపు గద్యభాగములోనివి. ఈ విధంగా 25 మార్కుల విలువైన ప్రశ్నలు కొత్తవి వచ్చుటవల్ల విద్యార్థుల ఆశ్చర్యానికి అంతేలేకుండా పోయింది ప్రశ్నాపత్రమును పరిశీలించకుండా యూనివర్సిటీ వారు ముద్రించి తప్పులను సరిదిద్దక అదేవిధంగా విద్యార్థులకు పరీక్షా పత్రము పంపారు. వెంటనే ప్రభుత్వము, యూనివర్సిటీ అధికారులు కల్పించుకొని తగు చర్యలు తీసుకొని విద్యార్థుల భయాందోళనలను పోగొట్టాలి.

ఇట్లు
జె కేశవరెడ్డి
జిల్లావిద్యార్థి ఫెడరేషన్ కార్యదర్శి
కడప

గోకవరానికి రాత్రి బస్సు సౌకర్యంకై విజ్ఞప్తి

మహాశయా!

రాజమండ్రికి ఉత్తర దిశగా 19 మైళ్ళ దూరములో 'గోకవరం' గ్రామము కలదు. రంప ఏజన్సీకి యీ గ్రామము ముఖద్వారమై వున్నది. ఇంతేగాకుండా ప్రసిద్ధి పొందిన యాత్రాస్థలం 'వెంకటగిరి' 'తంటికొండ'కు ఈ గ్రామము నుంచి మాత్రమే వెళ్ళవలసి వున్నది. రాజమండ్రి నుంచి, మా గ్రామమునకు, ఈ గ్రామము మీదుగా రంపచోడవరము, దేవీపట్నం, మారేడుమిల్లి ప్రదేశాలకు బస్ సర్వీసు కలదు. రాజమండ్రి నుంచి రాత్రి 7½ గంటలలో గోకవరం గ్రామమునకు బస్ సర్వీసు ఆఖరు తర్వాత మరల తెల్లవారు ఝాముకు 4½ గంటలవరకూ బస్‌సర్వీసు లేదు.

ఇటీవలి వరకు రాత్రులు ఫారెస్టు కూపు కంట్రాక్టర్ల లారీల ద్వారా ప్రయాణాలు సాగేవి. ప్రభుత్వం కూపు పాటలు రద్దు చేయుటతో లారీల రాకపోకలు బంద్ అయినవి రాత్రి 7½ గంటలు దాటితే ప్రయాణీకులు ముఖ్యముగా బీదా, బిక్కీ, పసిపిల్లలతో, వృద్ధులతో నానా అగచాట్లు పడవలసి వస్తున్నది. రాజమండి నుంచి సీతానగరం, కోటికేశవరం, గోవేద వంటి చిన్న గ్రామములకుకూడా రాత్రి 10 గంటల వరకు ఆఖరి బస్సు సదుపాయమువుండి గోకవరం గ్రామానికి లేకపోవడం శోచనీయము.

ప్రభుత్వమువారు సానుభూతితో ప్రయాణీకుల యిక్కట్లు దృష్టిలో వుంచుకొని రాత్రి 10 గంటలకు గోకవరమునకు ఆఖరి బస్ సదుపాయమును కల్గించ ప్రార్థన.

ఇట్లు
టి. వి. రత్నాకరరావు,
గోకవరం.

ఉపాధ్యాయ శిక్షణా కేంద్రాలలో ఉర్దూకుకూడా ప్రాతినిధ్యం యివ్వాలి

మహాశయా!

1975-'76 విద్యా సంవత్సరంనుండి రాష్ట్రంలో 12 సెంటర్లలో సెకండరీ గ్రేడు టీచర్ ట్రైనింగ్ తెలుగులో ప్రారంభించుచున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ఒక్క సెంటరుకూడ సెకండరీ గ్రేడు టీచరు ట్రైనింగ్ ఉర్దూకు కేటాయించలేదు ఈ 12 సెంటర్లలో కనీసం 4 సెంటర్లనుంచి ఉర్దూ టీచర్ ట్రైనింగ్ కోసం కేటాయించవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇట్లు,
మజార్‌ఖాన్,
వదమూడి.

ప్రయాణ సౌకర్యాలు లేని అద్దంకి తాలూకా

మహాశయా!

అద్దంకి తాలూకా ఏర్పడి ఐదు సంవత్సరాలు అయినది. నేటికికూడ తాలూకాలోని కొన్ని ఫిర్కాల గ్రామాల నుండి తాలూకా కేంద్రమైన అద్దంకి రావడానికి ప్రజానీకం బాధలు చెప్పనలవి కావు దుద్దుకూరు ఫిర్కాలోని తిమ్మనపాలెం, ధేనువకొండ, యామమూడి, పమిడిపాడు, ముప్పవరం ప్రాంతాల గ్రామాల నుండి తాలూకా కేంద్రమునకు రావాలన్న ప్రజానీకం ఒక రోజు ముందుగా బయలుదేరి చీరాల, ఒంగోలు మీదుగా అద్దంకి రావలసి వుంది, మారూరు ఫిర్కాలోని పూసూరు, గన్నవరం యద్దనపూడి, యనమదల, ఏయా గ్రామాలనుండి తాలూకా కేంద్రానికి రావాలన్నవారి యిబ్బందులు వర్ణనాతీతం. ఆయా గ్రామాల ప్రజలు కోర్టులకు, ఆఫీసు పనులకు ప్రతిరోజు వస్తూ పోతూ అందుకోలేక ఒక రోజు ముందుగా ప్రయాణం ప్రారంభించాల్సివుంది. రాత్రికి కొందరు చేరగలుగుచున్న సమయానికి బస్సులు వుండవు.

సాగా 50 సంవత్సరాల క్రితం జిల్లా బోర్డువారు రోడ్డు వేయించుటకు పెదకొట్ల, పమిడిపాడు, దుద్దుకూరు మీదుగా చీరాలకు కలిపే పాతగుంటూరు రోడ్డు వరకు స్థలాలను కొనియున్నారు. అనాటి జిల్లాబోర్డు మెంబర్లుగాని, నేటి జిల్లాపరిషత్ అధికారులుగాని యీ రూటులో బస్సులు వచ్చేవిధంగా రోడ్డు వేయించుటకు తగిన చర్యలు తీసుకోలేదు.

ప్రభుత్వ ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులైన సమితి పరిపాలకులు, జిల్లా పరిషత్ పాలకులు పై ఏరియాలో రోడ్డును బాగుచేయించి వెంటనే ప్రజల ప్రయాణ సౌకర్యార్థం బస్సు సదుపాయం కల్పించవలసినదిగా కోరుచున్నాము.

ఇట్లు,
వై. వి. శంకరరావు,
అధ్యక్షుడు,
జిల్లా యువజన సమాఖ్య
ప్రకాశంజిల్లా.

పారిశ్రామిక సమస్యలపై 29 న సమావేశం

న్యూఢిల్లీ, జులై 24

దేశంలో పారిశ్రామిక సంబంధాల సామరస్య సమస్యలను చర్చించేందుకు ప్రైవేట్ రంగ ఉన్నతస్థాయీ సంఘ సమావేశం జులై 29 న జరుగుతుంది.

నూతనంగా ఏర్పరచిన ఈ సంఘం సమావేశానికి కార్మిక మంత్రి శ్రీ రఘునాధరెడ్డి అధ్యక్షత వహిస్తారు.

పారిశ్రామిక శాంతి కార్మిక - యాజమాన్య సంబంధాలు, ఉత్పత్తి పెంపుపై సమావేశం చర్చిస్తుంది 21 మంది హాజరయ్యే ఈ సమావేశంలో ఐ. యస్. టి. యు. సి. (5), ఎ ఐ టి యు సి. (5) హింద్ మజ్దూర్ సభ (1) భారత యాజమాన్యాల ఫెడరేషన్ (4), అఖిల భారత యాజమాన్యాల సంఘం (4). అఖిల భారత ఉత్పత్తిదారుల సంస్థ (2) పాల్గొంటారు.

భద్రతాసభ ఒప్పందంపై ఫోర్డ్ సంతకం

వాషింగ్టన్, జులై 24

వచ్చేవారం హెల్సింకిలో యూరప్ భద్రతామహాసభ ఒప్పందంపై అమెరికా అధ్యక్షుడు ఫోర్డ్ సంతకంచేస్తారని వైట్‌హౌస్ ప్రతినిధి వెల్లడించారు.

ప్రాక్ పశ్చిమ దేశాలమధ్య, వాణిజ్య, ఆర్థిక, మానవతా రంగాల సహకార దృష్ట్యా ఆయన ఇలా సంతకం చేస్తారన్నారు.

బస్సులు నడపాలని విజ్ఞప్తి

అయ్యా!

మా తాలూకాలో 150 మైళ్ళ పొడవుగల పక్కా రోడ్డు కలదు. కొండ్రాపోల్ నుంచి, ఏటూరు నాగారం వరకుగల రోడ్డుకుగాను ఏపాక నుండి మోరంచపల్లి బంగ్లా వరకు, మరియు మోరంచపల్లి బంగ్లా నుండి భూపాలపల్లి వరకు మాత్రమే సుమారు 20 కిలోమీటర్ల రోడ్డు వున్నది. ఇప్పుడే కొత్తగా ములుగు అడ్డరోడ్డు నుండి పసుగూరు వరకు మెటల్ రోడ్డు వేయించుచున్నారు, కాని అక్కడక్కడ పూర్తి కాలేదు. అందువలన ప్రయాణికుల బస్సులు తిరుగుటకు కష్టంగా వున్నది. అదియుగాక ఆ తిరిగే బస్సులు కూడా వర్షాకాలంలో శాశ్వతంగా తిరగపోవటము వలన, ఆయా గ్రామ ప్రజలు కొంతమంది లారీలమీద ఎక్కి వెళ్లవలసి వస్తున్నది.

ప్రభుత్వమువారు ఆ రోడ్లను పరిశీలించి గ్రామాల కష్టాలపై కొద్దిగా సానుభూతి చూపించి, అనేకంగా కొన్ని బస్సులను విస్తృతంగా నడిపి ప్రజలకు రవాణా సౌకర్యాలు కల్పించాలని, మరియు రోడ్లు త్వరలో పూర్తి చేయించాలని కోరుచున్నాము.

ఇట్లు
జి బక్కిరెడ్డి
బూర్గంపహాడ్.

చీరాల పట్టణ పారిశుధ్యానికై చర్యలు

అయ్యా!

చీరాల పట్టణమునకు పడమటి భాగాన అనుకొనివున్న పంటకాల్వలు, తూము డ్రైనేజీ కుందేరు మాగాణి వుంటుంది. వీరు దాపులో ఉండి పట్టణంలో దోమలు, ఈగలు గత కొద్దిరోజులనుండి విస్తృతమైనవి. వర్షాకాలంలో చీరాల గడియార స్తంభము వసతిదాల్లోను బస్టాండువద్ద చీరాల వాడ రేవు బజారులోను పిరు విపరీతముగా వ్యాధులు వుండి పట్టణంలో ప్రజల అనారోగ్యానికి దారితీయుటం జరుగుతోంది.

చీరాల పట్టణంలో కారంచేడు గేటువద్ద నుండి రైల్వేస్టేషన్ రోడ్డు పొడవునా రోడ్డుపై పందిమాంసము, గొడ్డుమాంసము మేకమాంసము బహిరంగంగానే బుట్టలు పోసి అమ్ముతుంటారు. రోడ్డుపైనే ఆయా జంతువులను చంపివేయుటం జరుగుతుంది, పట్టణంలో ఉన్న కుక్కలు వెంబడ తోడు పై కారణంవల్ల ఈ ఏరియాలో కుక్కలు విపరీతమై ప్రజానీకానికి యిబ్బందులు ఏర్పడినాయి. పేరాల మరియు వె. ఐరులో ఉన్న మార్కెట్టులో అమ్మబడుతున్న చేపల మాంసము మొదలయినవాటితో ఆ రోడ్డుకు దుర్వాసన వస్తున్నది. పురపాలక సంఘం తగిన చర్యలు తీసుకొని సదరు మార్కెట్టును కార్యక్రమానికి వెంటనే తరలించవలసిందిగా కోరుచున్నాను

ఇట్లు
కన్నంరెడ్డి లక్ష్మయ్య, బి.ఎ.

పి. & టి. శాఖ

ఇంటర్‌నల్, ఎక్స్‌టర్నల్ సర్వీసులతో [illegible]–533568 (ఆంధ్రప్రదేశ్) వద్ద టెలిఫోన్ ఎక్ఛేంజ్ బిల్డింగ్ నిర్మాణానికి 29–7–75 సాయంత్రం 3 గంటల వరకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సివిల్ డివిజన్ (పి. & టి.) హౌస్ నెం. 3.4.847 బర్కత్‌పుర, హైదరాబాద్–500027 (ఎ.పి.) టెండర్లు పిలుస్తున్నారు. ఇ/వి పార్టు బి. బిల్డింగ్‌వర్క్స్ రు 1,09,307, ([illegible]) (సుమారు) రు. 104 839 ([illegible]), పార్టు బి, సర్వీసు రు. 24765. ఇ./యం. రు. 3312 మొత్తము టెండరు ఫారాలు, [illegible] ఇన్‌కంటాక్స్ సర్టిఫికేటు, ఎన్‌లిస్టుమెంటు దాఖలాలు చూపించి రు. 10–00 చెల్లించి (యస్. టి. తో సహా) (తిరిగి ఇవ్వబడవు) పొందవచ్చు. వివరాలకు ఇండియన్ ట్రేడ్ జర్నల్ 18 (తేదీ 28–7–75 చూడవచ్చు.

avp 710 (280) 75

దొంగ సర్టిఫికెట్లు అమ్మే మాజీ హెడ్ కానిస్టేబుల్

విజయవాడలో అరెస్టు

విజయవాడ, జూలై 25

గత్ని సంవత్సరాలుగా ఎందరికో దొంగ పాస్ సర్టిఫికెట్లను, టి. సి. లను అమ్ముతున్న వెంకటస్వామిని పోలీసులు అరెస్టు చేశారు.

అరెస్టు కాబడినవ్యక్తి గతంలో [illegible] ఇంతకు పూర్వం పోలీస్ హెడ్‌కానిస్టేబులుగా పని చేశారు. 20 సంవత్సరాల క్రితం ఉద్యోగం నుండి తొలగించబడ్డారు.

గాంధీనగర్ హిందూ హైస్కూలులో చేరటానికి ఒక బాలిక చూపిన ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్, టి. సి. అను అనుమానించి హైస్కూలు సిబ్బంది పోలీసులకు ఫిర్యాదు చేసింది. డి. యస్. పి. శ్రీ వి. రామచంద్రుడు పర్యవేక్షణలో క్రైం ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎస్. సత్యనారాయణ దర్యాప్తు జరిపారు. ఈ విధమైన సర్టిఫికెట్లను చాలామంది [illegible] అనుమానంతో అరెస్టు చేశారు.

అభివృద్ధినిరోధక ఫాసిస్టు కుట్రలను బహిర్గతంచేస్తూ విస్తృత రాజకీయ ప్రచారం

20 అంశాల ఆర్థిక కార్యక్రమం అమలుకై వివిధ స్థాయిల్లో కృషికి

కృష్ణా, పశ్చిమగోదావరి, ప్రకాశంజిల్లా సమితుల కార్యక్రమం

విజయవాడ, జూలై 25

ప్రస్తుత పరిస్థితుల్లో మన దేశ స్వాతంత్ర్యానికి, భద్రతకు వ్యతిరేకంగా అంతరంగికంగా మితవాద అభివృద్ధి నిరోధక శక్తుల పాత్రను [illegible] పోరాటాన్ని [illegible] కుట్రలను బహిర్గతం చేసేందుకు, వారి ఎత్తుల ప్రతిఘాతుక లక్ష్యాలను [illegible] చేసేందుకు ప్రజాసమీకరణ కార్యక్రమంలో భాగంగా విస్తృత రాజకీయ ప్రచారాన్ని నిర్వహించాలని ఇటీవల సమావేశమైన కృష్ణా, పశ్చిమ గోదావరి, ప్రకాశం జిల్లా కమ్యూనిస్టు సమితులు నిర్ణయించాయి.

దానితోపాటుగా స్థానిక సమస్యలను జోడించి ప్రధాని ప్రకటించిన ఆర్థిక కార్యక్రమం అమలు జరిపించుకొనేందుకు కూడా కార్యక్రమాలను ఈ సమావేశాలు రూపొందించాయి.

కృష్ణాజిల్లా సమితి

కృష్ణాజిల్లా కమ్యూనిస్టు సమితి సమావేశం ఈ నెల 21, 22 తేదీలలో విజయవాడ [illegible] బిల్డింగ్సులో శ్రీ [illegible] దేవసహాయం గారి అధ్యక్షతన జరిగింది.

సమావేశం ప్రారంభంలో ఇటీవల గూండాలచే హత్యచేయబడిన విజయవాడ పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సభ్యులు, సిటీ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ అధ్యక్షులు అయిన అమరజీవి శ్రీ జి. రాధాకృష్ణమూర్తికి, సోవియట్‌లో భారతరాయబారి శ్రీ దార్ కు జిల్లా కమ్యూనిస్టు సమితి జోహార్లర్పించింది. సమావేశంలో ప్రదేశ్ సమితి కార్యనిర్వాహకవర్గ సభ్యులు శ్రీ దాసరి నాగభూషణరావు ప్రస్తుత పరిస్థితిపై జాతీయ సమితి కార్యవర్గ తీర్మానం, ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి నిర్ణయాలు, భవిష్యత్ కార్యక్రమంపై రాజకీయ రిపోర్టు ఇచ్చారు.

జాతీయ సమితి పిలుపు ననుసరించి జూన్ 26 నుండి జిల్లాలో సాగించిన మిగులు భూముల ఆక్రమణ పోరాటాన్ని జిల్లా సమితి సమీక్షించింది. జిల్లాలో 15 కేంద్రాలలో పెద్ద ఎత్తున ప్రజా సమీకరణ జరిగింది. మొత్తం 3000 మందికి పైగా ప్రజలు పోరాటంలో పాల్గొన్నారు. 11 కేంద్రాలలో మిగులుభూముల ఆక్రమణ, 4 కేంద్రాలలో బంజర్ల ఆక్రమణ జరిగింది. 64 మంది కామ్రేడ్స్ [illegible] నుండి 14 రోజులవరకు రిమాండుకు పంపబడ్డారు.

దేశవ్యాపిత మిగులు భూముల ఆక్రమణ పోరాటం జయప్రదం కావడానికి కృషి చేసిన కామ్రేడ్సును, పాల్గొన్న ప్రజలను జిల్లా సమితి అభినందించింది.

రాజకీయ ప్రచారం

ప్రస్తుత పరిస్థితి, ప్రధాని 20 సూత్రాల పథకం, మితవాద, మతవాద శక్తులకు వ్యతిరేకంగా పోరాటం మొదలగు అంశాలను వివరించి, కార్యకర్తలను, సభ్యులను చైతన్యవంతం చేయుటానికి జిల్లా మొత్తం మీద ఆగస్టు 15 లోగా 44 ఏరియావారీ సమావేశాలు జరపాలని నిర్ణయించింది.

వివిధ కేంద్రాలలో బహిరంగ సభలు, వీధి మీటింగులు, గ్రూపు మీటింగులు, కరపత్రాలు, పోస్టర్ల ద్వారా ప్రజానీకంలో రాజకీయ ప్రచారం సాగించటానికి కార్యక్రమం తీసుకోబడింది. జిల్లా మొత్తమ్మీద రానున్న 2 నెలలకాలంలో 320 గ్రామాలకు మన రాజకీయ ప్రచారాన్ని తీసుకుపోవాలని, 200 గ్రామాలలో స్థానిక సమస్యలు నిర్దిష్టంగా తీసుకుని పరిష్కరించటానికి [illegible] కృషి సాగించాలని నిర్ణయించబడింది.

రాజకీయ పరిస్థితులను వివరిస్తూ కరపత్రం ప్రచురించి, ప్రజలకు పంచాలని నిర్ణయించబడింది.

ప్రజా సంఘాల కార్యక్రమం

జిల్లాలోని వివిధ ప్రజా సంఘాల కార్యక్రమాన్ని గూర్చి జిల్లా [illegible] తరఫున సమావేశంలో నివేదికలు [illegible] పలు సూచనలతో ఆ నివేదికలు ఆమోదించబడ్డాయి.

జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం తరఫున ఆగస్టు 8 న జిల్లా కార్యకర్తల సమావేశం జరుపుతూ, జిల్లాలో రానున్న 4 మాసాల్లో 250 గ్రామ సంఘాలను నిర్మించాలని, కూలిసంఘ పత్రికకు 500 చందాదారులను చేర్చాలని నిర్ణయించబడింది. ప్రధాని ప్రకటించిన 20 అంశాల కార్యక్రమం ప్రాతిపదికగా జిల్లాలో ఇండ్లస్థలాలు, బంజర్లు, మిగులుభూములు, ఋణ విమోచనం విషయంలో నిర్మాణాత్మకంగా కృషి చేయాలని, ప్రజానీకాన్ని ఈ కార్యక్రమంపై సమీకరించాలని తీర్మానించబడింది.

రైతు సంఘం: [illegible] దాఖలు చేసిన [illegible] రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధర [illegible], ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి మొదలగు సమస్యలపై కేంద్రీకరించి పనిచేయాలని తీర్మానించబడినది.

మహిళా సంఘం: మహిళా [illegible] జిల్లాలో లక్ష సంతకాలు సేకరించాలని, 400 మంది మహిళలను హైదరాబాద్ ప్రదర్శనకు సమీకరించాలని, జిల్లాలో 20 [illegible] విస్తృతంగా రాజకీయప్రచారం సాగించాలని తీర్మానించబడినది.

ట్రేడ్ యూనియన్ రంగంలో అధిక మూల్యాలను తగ్గించాలి, జిల్లాలో నిర్దిష్టంగా కొనసాగించవలసిన కర్తవ్యాలను ఆగస్టు 1 న జరిగే ట్రేడ్ యూనియన్ కార్యకర్తల సమావేశంలో రూపొందించాలని తీర్మానించబడినది.

పార్టీ పత్రికల పెంపుదల

రానున్నకాలంలో రాజకీయ ప్రచారాన్ని ఉధృతం చేయడంలో భాగంగా జిల్లాలో పార్టీ పత్రికల చందాదారులను పెంచవలసిన అవసరం గుర్తించి, ఈ క్రింది విధంగా [illegible] సర్క్యులేషను పెంచటానికి తీర్మానించబడినది.

విశాలాంధ్ర–5164, న్యూఏజ్ వారపత్రిక 174 కాపీలు, కమ్యూనిజం మాసపత్రిక 278, పార్టీలైఫ్ (పక్షపత్రిక) 67 కాపీలు అదనంగా పెంచటానికి సమితి సభ్యులు కోటాలు తీసుకున్నారు.

పశ్చిమగోదావరిజిల్లా సమితి నిర్ణయాలు

ఏలూరు, జూలై 21

భారతదేశానికి, దాని లౌకిక ప్రజాతంత్ర వ్యవస్థకూ మితవాద, మతవాద శక్తులు, సామ్రాజ్యవాదం, అభివృద్ధి నిరోధకులు తెచ్చిపెట్టిన ప్రమాద నిర్మూలనానికి పరిపాలనా పరమైన చర్యలతోపాటు ప్రధానమంత్రి ప్రకటించిన 20 అంశాల ఆర్థిక కార్యక్రమం సత్వరంగా అమల్లోకి రావాలని, అన్ని దేశభక్త ప్రగతి శక్తుల [illegible] పునరుద్ఘాటిస్తూ ఆర్థిక కార్యక్రమం అమలుకై ప్రభుత్వ యంత్రాంగాన్ని కదిలించడానికి, గ్రామస్థాయిలో తగిన నిర్మాణాత్మక చర్యలకు పశ్చిమ గోదావరి జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యక్రమాన్ని రూపొందించింది.

గ్రామాల్లో వెంటనే పౌరసరఫరా డిపోలు ఏర్పాటుచేసి [illegible] వస్తువులన్నింటిని సరసమైన ధరకు అందించేందుకు, [illegible] సంతకాలు సేకరించి మెమొరాండాలు ఇవ్వాలని నిర్ణయించింది. గ్రామాలలో, పట్టణాలలో ఇండ్లస్థలాలు లేనివారి లిస్టులు తయారు చేయాలని, ఆక్రమించుకుని ఇళ్ళు వేసుకున్నవారికి, భూములపై వ్యవసాయకూలీల లిస్టులు తయారు చేయాలని, గ్రామాలలో వున్న బంజర్లు, మిగులు భూములు, [illegible] భూముల వివరాలు సేకరించి ప్రభుత్వదృష్టికి తేవాలని, సత్వర పంపిణీ ప్రభుత్వ యంత్రాంగాన్ని కదిలించాలని, అందుకు కాంగ్రెసు, కమ్యూనిస్టు, ప్రజాతంత్ర శక్తుల సమిష్టి కృషిద్వారా ప్రజా సమీకరణ పెద్ద ఎత్తున జరపాలని నిర్ణయించింది.

జిల్లా సమితి సమావేశం ఈ నెల 18, 19 తేదీలలో ఏలూరులో శ్రీయుతులు మద్దాలి వెంకటస్వామి, [illegible] రామారావుల అధ్యక్షవర్గంగా జరిగింది.

ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శివర్గ సభ్యులు శ్రీ [illegible] రాజకీయ పరిస్థితిపైనా, పార్టీ నిర్మాణ కర్తవ్యాలపైనా నివేదిక ఇచ్చారు.

జిల్లా సమితి సహాయ కార్యదర్శి శ్రీ [illegible] ప్రజా సంఘాల పని విధానం మార్గదర్శక సూత్రాలపై నివేదిక ఇచ్చారు.

స్థానిక సమస్యలపై నిర్మాణాత్మక కృషి

జిల్లాలోని పార్టీ శాఖలన్నిటి కృషి 20 అంశాల ఆర్థిక కార్యక్రమంతోపాటు స్థానిక సమస్యల పరిష్కారం మొదలగునవి కేంద్రీకరించటం, నిర్మాణాత్మక కార్యక్రమం నిరంతరం నిర్విరామంగా జరుగుటకై [illegible] పని విధానాన్ని క్రమబద్ధం చేయాలని నిర్ణయించింది. ఈ కార్యక్రమం అమలు జరిపించటానికై 100 గ్రామాలను [illegible] నిర్ణయించింది.

అభివృద్ధి నిరోధకుల కుట్రలను ఓడించటానికి ప్రభుత్వ ప్రకటిత విధానాల అమలుకై ప్రజా సమీకరణ, దాని చైతన్యం అవసరం. అందుకై ప్రజా సంఘాలను పటిష్టవంతంగా పని చేయించుటకై తగిన చర్యలను [illegible].

నూతన పరిస్థితులకు తగినట్లుగా కార్మిక లోకాన్ని సమీకరించటానికి [illegible], వ్యవసాయ కార్మికులను సంఘటిత పర్చడానికి జిల్లా స్థాయి సభ ఆగస్టు 24 తేదీన ఏలూరులో నిర్వహించాలని, [illegible] తాలూకా కార్యకర్తల సమావేశాలు జరపాలని నిర్ణయించింది.

విద్యార్థుల్ని, యువకులను యీ కార్యక్రమాల్లో భాగస్వాముల్ని చేయుటానికి తొలిదశగా ఆగస్టు 3 వ తేదీన ఏలూరులో సదస్సు నిర్వహిస్తుంది.

ఉద్యోగుల కార్యకర్తలు, మహిళా ఉద్యమ కార్యకర్తలు తమ తమ రంగాల్లో చురుగ్గా పని చేయుటకై [illegible] ప్రత్యేక కృషి చేయాలని పిలుపునిచ్చింది.

సమావేశ తీర్మానాల్లో ముఖ్యంగా యీ రోజుల్లో ప్రజా చైతన్యానికి అంకితమైన [illegible] పార్టీ పత్రికలు విశాలాంధ్ర, న్యూఏజ్, పార్టీలైఫ్, కమ్యూనిజం, [illegible] కోటాలు [illegible].

అన్ని తాలూకాల కమిటీల వెంటనే సమావేశాలు జరపాలని ఆ పైన జనరల్ బాడీ సమావేశాలు జరపాలని నిర్ణయించింది.

జిల్లాసమితికి శ్రీయుతులు [illegible], చింతల వెంకటేశ్వర్రావు, [illegible] గౌరవాధ్యక్షులుగా ఎన్నుకున్నారు.

ప్రకాశంజిల్లా సమితి సమావేశ నిర్ణయాలు

ఒంగోలు, జూలై 21

ప్రకాశంజిల్లా కమ్యూనిస్టు సమితి సమావేశం యీనెల 19, 20 తేదీలలో ఒంగోలు కళ్యాణమండపంలో శ్రీ [illegible] అధ్యక్షతన జరిగింది.

సమావేశానికి రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ సహాయ కార్యదర్శి శ్రీ [illegible] గిరిప్రసాద్ హాజరై కేంద్ర కార్యవర్గం నిర్ణయాలను వివరించారు.

ప్రజాస్వామ్య వ్యవస్థలో [illegible] పార్టీలోని జె. పి. అనుయాయులు [illegible] ప్రోత్సహించారు. [illegible] కాంగ్రెస్ [illegible] ప్రధానమంత్రి [illegible].

ఎన్నికల ప్రతిఘాతుక శక్తుల నిర్మూలనకై [illegible] అధికారాన్ని హస్తగతం చేసుకోవడానికి [illegible] అభిప్రాయపడ్డారు.

భారతదేశంలో ఫాసిస్టు అధికారాన్ని హస్తగతం చేసుకునే ప్రయత్నానికి వ్యతిరేకంగా పోరాటం జరుగుతున్న ప్రస్తుత [illegible] సోవియట్ యూనియన్, [illegible] రిపబ్లిక్, [illegible] భారతదేశంలోని [illegible] ప్రధాని ఇందిరాగాంధీకి [illegible] భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యవర్గం [illegible] వివరించారు.

ఈ అన్ని విషయాలను దృష్టిలో వుంచుకొని ప్రధాన మంత్రి, భారత ప్రభుత్వము [illegible] అభివృద్ధి నిరోధకశక్తుల [illegible] ప్రజల [illegible].

గామ ప్రధాన మంత్రి ప్రకటించిన ఆర్థిక 20 అంశాల కార్యక్రమాన్ని అమలు జరిపించుటకు గ్రామాలలో, పట్టణాలలో జిల్లాస్థాయిలను [illegible] అమలు జరిపించుటకు పోరాడాలని కోరారు. తరువాత జిల్లా సమితి కార్యదర్శివర్గం 6 గురితో ఎన్నుకోబడినది.

విజయవాడ పట్టణ కమ్యూనిస్టుపార్టీ జనరల్ బాడీ

విజయవాడ పట్టణ కమ్యూనిస్టు పార్టీ సభ్యుల [illegible] జనరల్‌బాడీ ఈ నెల 27 వ తేదీ ఉదయం 9 గంటలకు [illegible] దండ్ల హనుమంతరావు గ్రంథాలయంలో జరుగుతుంది. సమావేశానికి రాష్ట్ర కమ్యూనిస్టు సమితి కార్యదర్శివర్గ సభ్యులు శ్రీ దాసరి నాగభూషణరావు హాజరవుతారు.

జిల్లా యువజనకార్యకర్తల సమావేశం

కృష్ణాజిల్లా యువజన సమాఖ్య కార్యకర్తల సమావేశం విజయవాడలో [illegible] భవన్‌లో ఈనెల 27 వ తేదీ మధ్యాహ్నం ఒంటిగంటకు జరుగుతుంది. శ్రీ [illegible] రెడ్డి, జె. యస్. ఆర్. ఆంజనేయశాస్త్రి హాజరవుతారు.

ధరలు తగ్గుదల

అధికార వర్గాల ప్రకటన

న్యూఢిల్లీ, జూలై 25

దేశమంతటా వివిధ వస్తువుల ధరలు రెండు నుండి పదిహేను శాతం వరకు అత్యవసర పరిస్థితి ప్రకటించిన తర్వాత తగ్గినట్లు అధికారవర్గాలు తెలిపాయి.

దాదాపు 40 లక్షల మంది కుటుంబాలకు ఇది పూర్తిగా ఉపయోగపడిందని యీ వర్గాలు తెలిపాయి.

జూలై 4 వ తేదీతో ముగిసిన వారంతో పోల్చితే నిత్యావసర వస్తువుల ధరలు జూలై 11 తో ముగిసిన వారంలో రెండునుండి 18 శాతం వరకు తగ్గినట్లు రాష్ట్రాలనుండి అందిన సమాచారం తెలియచేస్తున్నది.

ఈ కాలంలో పప్పుల ధర, హర్యానాలో ఐదు శాతం, గోవాలో 7 శాతం, ఢిల్లీలో 4 శాతం, ఆంధ్రప్రదేశ్‌లో 18 శాతం తగ్గింది. [illegible] ధర కూడా [illegible] నాలుగు శాతం, ఇతర రాష్ట్రాలలో ఐదు శాతం తగ్గాయి.

వంట నూనెలు, పప్పులు, ఇతర వస్తువుల ధరలు తగ్గుముఖం పట్టాయని యీ వర్గాలు పేర్కొన్నాయి.

వివిధ వస్తువుల ధరలు తగ్గటానికి రెండు కారణాలున్నాయని ఈ వర్గాలు అంటున్నాయి.

వ్యాపారులు, బ్లాక్‌మార్కెటీర్లు, నిల్వదారులు, పన్నుల ఎగవేతదార్లు, స్మగ్లర్లు మొదలైన వారిపై గట్టి చర్యలు ఇందుకు ఒక కారణమని చెపుతున్నారు. [illegible] అని వారు తెలిపారు.

1974 జూలైలో ప్రభుత్వం తీసుకున్న వివిధ ద్రవ్యోల్బణ నిరోధక చర్యలు 1974 సెప్టెంబరు నుండే ఫలితాలు ఇవ్వడం ప్రారంభించాయి. అప్పటికి హోల్‌సేల్ ధరలసూచి 330 పాయింట్లకు చేరుకున్నది. అప్పటినుండి 1975 ఏప్రిల్ 5 వరకు ధరలు తగ్గాయి. హోల్‌సేల్ ధరల సూచిక 306 పాయింట్లకు తగ్గింది.

1975 ఏప్రిల్ [illegible] నుండి మే మొదటి వారం వరకు ధరల సూచి తిరిగి 3.9 శాతం పెరిగింది. ఆ తర్వాత తిరిగి ధరలు తగ్గడం ప్రారంభమయ్యాయి అని ఆ అధికారవర్గాలు వివరించాయి.

1300 క్వింటాళ్ళ ధాన్యం పట్టివేత

భోపాల్, జూలై 25

నర్సింగ్‌పూర్ జిల్లా గాదర్వారా పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారికి చెందిన రు 2.5 లక్షల విలువచేసే 1300 క్వింటాళ్ళ ఆహార ధాన్యాలను మధ్యప్రదేశ్ ప్రభుత్వ అధికారులు పట్టుకున్నారు.

బి. ఏ. III

సప్లిమెంటరి పరీక్షాఫలితాలు

వాల్తేరు, జూలై 25

(1975 ఏప్రిల్, మే నెల్లో ఆంధ్రా యూనివర్సిటీవారు నిర్వహించిన బి. ఏ. (యస్.యస్) మూడవ సంవత్సరాంతం డిగ్రీ సప్లిమెంటరి పరీక్ష ఫలితాలు యీ దిగువ ప్రకటిస్తున్నాం.)

ఫస్ట్‌క్లాస్ :– లేదు.

సెకండ్ క్లాస్ :– 66 1047 93 96 143 18 49 631 4069 94 4001 881 82 84 9.8 6300 7040 79 84 85 744 48 80 86 87 57 8120 587 88 94 600 02 06 07 9476 77 80 82 706 11328 74 705 90 91 94 98 14118 98 70 134.4 931 14000 01 04 05 06 07 08 09 10 11 12.

థర్డ్‌క్లాస్ : 18 14 481 1011 18 17 18 49 86 40 91 99 101 01 04 05 06 15 30 41 3380 81 386 93 4015 346 48 44 75 46 5267 69 779 6808 31 81 703 80 81 83 84 836 89 745 47 31 40 41

8146 640 81 86 98 601 08 25 23 974

9218 68 78 73 81 88 658 67 59 704 03 04 05 07 44 84 27

10471

11315 18 794 95

12193 240 44 28 49 30 31 33 31 69 714 64 68 79

13474 631 802 22 23

14002 04 62

మొత్తం పరీక్షలో ఉత్తీర్ణులు : 476

1014 88 78

1107 27 28

1806 98

3 79 918 17

5194 444 48 74 780

6135

7048.ఎ 897 711 48 38 85 88 82

8559 61 619 974

9858

11073

12208 03 40 41 42 48 379 766

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

(అటవీ శాఖ)

సామిల్లు డివిజన్–రాజమండ్రి

మారుజాతి కలప వేలము

స్థలము	తేది, కాలము	సరుకు వివరము, పరిమాణము
గవర్నమెంటు టింబరు డిపో, రాజమండ్రి.	31–8–1975 గం 10.00 లు	సుమారు 1,000 ఘనమీటర్ల మారుజాతి కలప [illegible], మరియు లాటు వారీగా
గవర్నమెంటు సామిల్లు రాజమండ్రి.	4–8–75, 11–8–75, 18–8–75 మరియు 28–8–75 గం 9.00 లు	మారుజాతి కోత సైజులు ప్రతి వారము సుమారు 200 ఘనమీటర్లు మరియు లాట్ల వారీగా.
,,	6–8–75 మరియు 20–8–75 గం 11.00 లు	మారుజాతి కలప కోత రద్దు సుమారు 145 ఘనమీటర్లు
,,	20–8–75 గం 11.00 లు	1–9–75 నుండి 30–9–75 వరకు [illegible] తీసుకొను హక్కు సుమారు రోజుకు 40.00 [illegible]

ఇతర వివరములు, షరతులు, జిల్లా ఫారెస్టు ఆఫీసరు, సామిల్లు డివిజన్, రాజమండ్రి–533102 నుండి పొందవచ్చును.

(సం) సి. సుబ్బారావు,
జిల్లా అటవీ శాఖాధికారి,
సామిల్లు డివిజన్, రాజమండ్రి.

DIPR/888/Advt/75

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ఫోను : 863 సూపరింటెండింగు ఇంజనీరు వారి కార్యాలయం,
గ్రామ్సు: సూపరు వేస్. రహదార్లు మరియు భవనములశాఖ, కర్నూలు–2.

సవరణ నోటీసు నెం. 4. తేది 14–7–75.

టెండరు 12/74–75, తేది 31–1–75, జారీచేయబడిన చిట్ టెండరు నోటీసు మరియు సవరణ నోటీసులు నెం. 1, 2 మరియు 3. తేది 14–3–75, 8–5–75 మరియు 18–6–75 వరుసక్రమ నోటీసులకు సవరణ.

పేరు వేసిన టెండర్లు పై వివరించిన చిట్ టెండరు నోటీసు మరియు సవరణ నోటీసుల ప్రకారము స్వీకరించవలసిన తారీఖును 30–7–75 మధ్యాహ్నం 4 గంటల నుండి 28–8–75 వ తేది మధ్యాహ్నము 4 గంటలకు మార్చడమైనది.

టెండరు ఫారములకొరకు దరఖాస్తులను 18–8–75 వ తేదీ సాయంత్రము 5 గంటలవరకు తీసుకొనబడును.

అర్హతగల కంట్రాక్టర్లకు టెండరుఫారములు తేది 19–8–75 నుండి 22–8–75 వరకు ఆఫీసు పనిచేయు కాలములో అమ్మబడును.

పై తెలిపిన చిట్ టెండరు నోటీసులోని మిగతా నిబంధనలలో ఎలాంటి మార్పు లేదు.

(సం.) యస్. మల్లిఖార్జునుడు,
సూపరింటెండింగు ఇంజనీరు,
రహదార్లు మరియు భవనముల శాఖ, కర్నూలు.2.

DIPR/872/Advt/75.

చీరాల మునిసిపాలిటి

ప్రకటన

ఈ క్రింద తెలియపరచిన షెడ్యూలులోని హద్దులలో వున్న చీరాల టౌను సర్వే వార్డు నెం. 3 లోని సర్వే నెం. 495 పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు ట్రెజరీ ఆఫీసు ముందు గల [illegible] రాజారామమోహన్‌రాయ్ రోడ్డులో గల 418 చదరపు గజముల స్థలమును పబ్లిక్ టాక్సీ స్టాండుగా తే 1–10–1975 నుండి ఏర్పాటు చేయుటకు, చీరాల మునిసిపల్ ఏరియాలో ఇతర స్థలములలో టాక్సీలు నిలుపుట నిషేధించుటకు కౌన్సిలువారు తమ తీర్మానము నెం. 106 తే 21–7–1975 తేదీగా 1965 సంవత్సరము ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీ చట్టములో 291 మరియు 294 సెక్షనుల క్రింద ప్రతిపాదించిరి.

పై నిర్ణయము వలన ఇబ్బంది కలిగినవారెవరైనా యీ ప్రకటన వెలువడిన తేదీ లగాయతు 30 దినములలోగా చీరాల పురపాలక సంఘ కార్యనిర్వహణాధికారికి ఏ విధమైన అభ్యంతరాలు లేక సలహాలు దానికి సంబంధించినవి వ్రాతపూర్వకముగా తెలియపరచవలెను.

షెడ్యూలు

1. ఉత్తరము : మహాత్మా గాంధీ రోడ్డు
2. దక్షిణము : [illegible] రోడ్డు
3. తూర్పు : పి. డబ్ల్యు. డి. ట్రెజరీ ఆఫీసు
4. పడమర : రాజా రామమోహన్ రాయ్ రోడ్డు

(సం.) పి. బాలకృష్ణారావు
కార్యనిర్వహణాధికారి
పురపాలక సంఘ కార్యాలయము
చీరాల, తే 28–7–1975.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ హెల్తు మరియు మునిసిపల్ ఇంజనీరింగ్ డిపార్టుమెంటు

టెండరు కాలపరిమితి పొడిగింపు నోటీసు

వరుస నెంబరు	పని పేరు	టెండరు షెడ్యూలుకొరకు దరఖాస్తు చేయుటకు కడపటి తేదీ	టెండరు తెరుచు తేదీ
1.	కావలి నీటి సరఫరా పథకం ఒక లక్ష గాలనుల ఆర్ సి సి. రిజర్వాయర్ కట్టుట	14–8–75	19–8–75

మొదటి టెండరు నోటీసులోని మిగతా అన్ని షరతులతో మార్పు లేదు.

(సం.) సి. రాధాకృష్ణయ్య
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,
పబ్లిక్ హెల్తు, తిరుపతి.

DIPR/874/ advt/75

పిడుగురాళ్ళ పంచాయతి

టెండరు నోటీసు

పల్నాడు తాలూకా, పిడుగురాళ్ళ గ్రామ పంచాయతీకి ఈ క్రింది వివరములు ప్రకారము సప్లయి చేయుటకు సీలు టెండర్లు తే. 31–7–75 సాయంత్రం 3 గంటల వరకు ఈ క్రింది సంతకము చేయబడిన వారిచే తీసికొనబడి అదే రోజు 3–10 నిముషములకు హాజరుగానుండు టెండరుదారుల సమక్షములో తెరువబడును. మిగతా వివరములు ఆఫీసు పనిచేయు కాలమందు తెలుసుకొనవచ్చును.

	వివరములు	చెల్లించవలసిన డిపాజిట్టు
1.	1975–76 సంవత్సరపు స్టేషనరీ సామానులు సప్లయి చేయుటకు.	రూ. 100.00
	1975–76 సంవత్సరపు P. H సామానులు సప్లయి చేయుటకు	100.00
2.	సిమెంటు పైపులు : 1 అ. డయా మీటరు ,, 1½ అ. ,,	100.00

అప్లికేషను టెండరుదార్ల వద్ద నుండి టెండరు తీసుకొనబడును.

(సం.) కె. పుల్లా రెడ్డి
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్,
పిడుగురాళ్ళ గ్రామపంచాయతీ

చిట్ టెండరు నోటీసు

1. స్కీము పేరు :

బోధన్ వాటర్‌సప్లయి అభివృద్ధి పథకం స్కీము—ఫేజి II

2. పని పేరు : (i) బోధన్ వాటర్ సప్లయి పథకం ఫేజి II — అన్ని విడి భాగాలు, పైపు కనెక్షన్లు, ఎలక్ట్రికల్ కనెక్షన్లు మొదలగువాటితో కలుపుకుని మొత్తం 80 అశ్వశక్తి [illegible] చేయుటకు ఒక్కొక్కటి నిముషమునకు 800 గాలన్ల డ్యూటీ కలిగిన రా వాటర్ పంపుసెట్లు 2 సప్లయి చేసి, డెలివరి ఇచ్చి, సర్విస్ చేసి, కమిషనింగ్ ట్రయల్ చేసి అప్పగించుట. పూర్తి పని.

(ii) క్లియర్ వాటర్ అన్ని విడిభాగాలు, పైపు కనెక్షన్లు, ఎలక్ట్రికల్ కనెక్షన్లు మొదలగువాటితో మొత్తం 55 అశ్వశక్తి [illegible] చేయుటకు ఒక్కొక్కటి నిముషానికి 330 గాలన్ల డ్యూటీతో 2 క్లియర్ వాటర్ పంపుసెట్లు సప్లయిచేసి, డెలివరిచేసి, బిగించి, కమిషనింగ్ ట్రయల్ చేసి అప్పగించుట. పూర్తిపని.

3. కాంట్రాక్టు పద్ధతి : యల్. యస్.
4. పని పూర్తిచేయవలసిన కాలము : పై అంశం (2) లో తెలియచేయబడిన ఒక్కొక్క పనికి 2 నెలలు.
5. రిజిష్టర్డు కాంట్రాక్టర్లు మరియు ప్రసిద్ధిచెందిన సంస్థలనుండి ఒక్కొక్క పనికి విడివిడిగా సీలువేసిన టెండర్లు సూపరింటెండింగ్ ఇంజనీర్, పబ్లిక్ హెల్తు, వెస్ట్ సర్కిల్, డోర్ నెం. 1.2.20, గగన్‌మహల్ రోడ్, దోమలగూడ, హైదరాబాదు–29 వారిచే 8–8–1975 సాయంత్రం 3 గంటలవరకు స్వీకరించబడి అదేరోజు సాయంత్రం 3–30 గంటలకు తెరువబడును.
6. అభిలాషగల టెండరుదార్లు ఒక్కొక్క సెట్టు షెడ్యూళ్ళతో కలుపుకుని రు. 15.45 మరియు పోస్టేజి చెల్లించి పూర్తి వివరాలతో ఉన్న టెండరు ఫారములు, షెడ్యూళ్ళు, స్పెసిఫికేషన్లు మొదలగువాటికొరకు సూపరింటెండింగ్ ఇంజనీర్, పబ్లిక్ హెల్తు, వెస్టు సర్కిల్, హైదరాబాదు వారికి దరఖాస్తుచేసి పొందవచ్చును. ఎట్టి పరిస్థితిలోను టెండరు షెడ్యూళ్ళకొరకు చెల్లించినమొత్తం తిరిగి ఇవ్వబడదు. టెండరు దారులు ఏ ప్రభుత్వ ట్రెజరీలోనైనా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (పబ్లిక్ హెల్తు), నిజామాబాద్ వారిపేర "యం. రెమిటెన్స్ ఎక్ఛేంజ్ రెమిటెన్స్" "834" ఎడ్జస్టబుల్ బిట్వీన్ ఆఫీసర్స్ రెండరింగ్ అకౌంట్ టు అకౌంట్ జనరల్, ఆంధ్రప్రదేశ్, హైదరాబాదువారికి పైపనికి టెండరు షెడ్యూళ్ళ ఖరీదును ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పబ్లిక్ హెల్తు, నిజామాబాద్ వారిపేర చెల్లించి, చలానా దరఖాస్తునకు జతపరచి పంపాలి. చలానుతోబాటు షెడ్యూళ్ళ ఖరీదు క్రాస్‌చేసిన డిమాండు డ్రాఫ్టు లేక పోస్టలు ఆర్డరురూపంలో కూడా చెల్లించవచ్చును. మనియార్డర్లు అంగీకరించబడవు.
7. పై టెండరు డాక్యుమెంట్ల కొరకు పెట్టుకొను దరఖాస్తులు ఈ ఆఫీసుకు 28–7–1975 న గాని అంతకుముందుగాని చేరునట్లు పంపాలి. ఆ తేదీ తరువాత వచ్చిన దరఖాస్తులు అంగీకరించబడవు. టెండరు డాక్యుమెంట్లు 1–8–1975 నుండి 4–8–1975 వరకు ఇవ్వబడును.
8. టెండరుడాక్యుమెంట్లు పోస్టుద్వారా పంపబడుటలో పోస్టలు లేక ఇతర ఆలస్యానికి దరఖాస్తుదారునికి నిర్ణీత తేదీకి చేరకపోయినచో డిపార్టుమెంటువారు బాధ్యులుకారు.
9. టెండర్లు డిపార్టుమెంటుచేత సప్లయి చేయబడిన నిర్ణీత ఫారములోనే పెట్టుకోవాలి. అవి సీలువేసిన కవరులో పెట్టి పైన "టెండరు" అనివ్రాసి, పని పేరు, తెరచు తేదీ కవరుపై వ్రాసి పంపాలి.
10. పైన తెలిపిన అంశం 2 లోని మొదటి పనికి ఎర్నెస్టుమనీ క్రింద రు. 340/- మరియు పైన తెలిపిన అంశం 2 లోని 2 వ పనికి ఎర్నెస్టుమనీ క్రింద రు. 330/- అభిలాషగల టెండరుదారు పూర్తి వివరాలతో ఉన్న టెండరు ఫారముగా తెలియజేసిన విధంగా డిపాజిట్ చేసి డిమాండ్ డ్రాఫ్ట్ యొక్క చలానును టెండరుకు తప్పనిసరిగా జతపరచి పంపాలి.
11. (ఎ) ఎగ్రిమెంటులో ప్రవేశ అయ్యే ముందు ఏ షెడ్యూలు బ్యాంకులోనైనా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (పబ్లిక్ హెల్తు), నిజామాబాద్ వారి పేర ఎర్నెస్టుమనీ డిపాజిట్‌లో 1 శాతంకు సమానంగా జారీచేయబడిన బ్యాంకు గ్యారంటీని అనగా పైన తెలిపిన అంశం 2 లోని మొదటి పనికి రు 220/- మరియు పైన తెలిపిన అంశం 2 లోని 2వ పనికి రు.221/-లు బ్యాంకు గ్యారంటీరూపంలో చెల్లించాలి.

   (బి) షెడ్యూలు బ్యాంకు నుండి బ్యాంకు గ్యారంటీ రూపంలో ఇవ్వబడిన ఎర్నెస్టు మనీ డిపాజిట్ తెరచిన తేదీ నుంచి కనీసం 6 మాసాల కాలంలో వుండాలి. ఆ తరువాత ఎర్నెస్టుమనీ డిపాజిట్ తిరిగి ఇచ్చివేయునంతవరకు రెన్యూవల్ చేయుటకు వీలుగా వుండాలి.
12. క్లాజులు 7, 9, 10, 11 లలో ఉన్న విధంగా లేని టెండర్లు పూర్తిగా అంగీకరించబడవు.
13. ఎర్నెస్టుమనీ డిపాజిట్‌కు అదనంగా గెలుపొందిన టెండరుదార్లు పని విలువలో 7½% శాతం అదనపు సెక్యూరిటీ డిపాజిట్ క్రింద చెల్లించాలి. ఈ మొత్తం పూర్తి వివరాలతో ఉన్న టెండరు షెడ్యూళ్ళలో తెలిపినవిధంగా పని సంతృప్తికరంగా ఉన్నదని అనుకున్న తరువాత ఇచ్చే బిల్లుల నుండి రికవర్ చేయబడుతుంది.
14. ఎట్టి కారణము తెలుపకనే ఏ టెండరునైనా లేక అన్ని టెండర్లు తిరస్కరించుటకు లేదా పాక్షికంగా లేదా పూర్తిగా అంగీకరించుటకు సూపరింటెండింగ్ ఇంజనీర్ (పబ్లిక్ హెల్తు) వెస్ట్ సర్కిల్, హైదరాబాద్ వారికి కలదు.

[illegible] ప్రసాద్ మాథుర్,
సూపరింటెండింగ్ ఇంజనీర్ (పబ్లిక్ హెల్త్),
వెస్ట్ సర్కిల్, హైదరాబాద్.

DIPR/858/75

ఐక్యరాజ్యసమితి 30వ వార్షికోత్సవం

ఐక్యరాజ్య సమితి త్వరలో 30 వ వార్షికోత్సవం జరుపుకోబోతుంది. ఈ 30 సంవత్సరాల కాలంలో ఐక్యరాజ్య సమితి ప్రణాళిక అనేక పరీక్షల్ని తట్టుకొని నిలబడ గలిగింది.

30 సంవత్సరాల క్రితం ఐక్యరాజ్య సమితి ప్రణాళికను ఆమోదించినప్పుడు 50 దేశాలు మాత్రమే అందులో వున్నాయి. ప్రస్తుతం సమితిలో 140 దేశాలు పైగానే సభ్యత్వం కలిగివున్నాయి. వీటిలో ఇటీవలనే స్వాతంత్ర్యం పొందిన ఆసియా, ఆఫ్రికా దేశాలు వున్నాయి.

ఐక్యరాజ్య సమితి స్వరూపంలో ఎన్ని మార్పులు వచ్చినా, దాని లాక్షితాల వరిలక్ష్యంలో ఎలాంటి మార్పు లేదు శాంతి విస్తృతానికి ముఖ్య సాధనంగా

పి. ఆర్. కృష్ణారావు

ఐక్యరాజ్యసమితి తన కార్యకలాపాలను విస్తృతం చేసింది. ఈ విషయంలో సమితి ఎన్నో విజయాలు సాధించింది.

ఆసియా, ఆఫ్రికాలలో వలసల రద్దు, స్వాతంత్ర్యం కోసం, సామాజిక ప్రగతి కోసం పోరాటాలు జరిపే ప్రజలకు వ్యతిరేకంగా సామ్రాజ్యవాదులు జరిపే జాతి ప్రాతి విచారణ మొదలైన ముఖ్యమైన అంశాలు ఐక్యరాజ్య సమితిలో ప్రస్తావనకు వచ్చాయి. ప్రపంచ వలంలో వాంఛనీయ ఉద్రిక్తతల్ని సడలింపజేసే కార్యక్రమాన్ని మరింత వేగంగా అమలు జరపడానికి సమితి నిర్ణయాలు ఎంతగానో దోహదం చేశాయి.

సమితి ప్రయత్నాల మూలంగానే సిరియా నుంచి, లెబనాన్ నుంచి బ్రిటన్, ఫ్రెంచి సైన్యాలు ఉపసంహరించుకున్నాయి. ఇండోనేషియా పై హాలెండ్ 1949 లో జరిపిన వలసవాద యుద్ధాన్ని నివారించడంలో ఐక్యరాజ్య సమితి కృతకృత్యురాలయింది. అదే విధంగా 1956 లో సూయజ్ కాలువ జాతీయం చేసిన తరువాత ఈజిప్టుపై బ్రిటన్, ఫ్రెంచి, ఇజ్రాయిల్ దేశాల దాడిని కూడా ఐక్యరాజ్యసమితి నిరోధించ గలిగింది. లెబనాన్, జోర్డాన్ నుంచి అమెరికా, బ్రిటన్ సైన్యాల ఉపసంహరణ జరగాలని సమితి తీర్మానించింది. అరబ్ దేశాలలో ఆక్రమిత ప్రాంతాల నుంచి ఇజ్రాయిల్ సైన్యాలను ఉపసంహరించాలని 1967 లో ఐక్యరాజ్యసమితి మరొక తీర్మానం చేసింది.

ఇటీవలి కాలంలో సోషలిస్టు దేశాల, తృతీయ ప్రపంచ దేశాల బలం సమితిలో బాగా పెరిగింది. సామ్రాజ్యవాదాన్ని, వాటి వలస విధానాన్ని అంతమొందించడంలో యీ దేశాలు ఎంతో దృఢమైన వైఖరి అవలంబిస్తున్నాయి. దేశాలమధ్య ఆర్థిక సంబంధాలు పునర్నిర్మించడానికి గాను ఐక్యరాజ్య సమితి ఆర్థిక ప్రణాళికను రూపొందించింది. దురాక్రమణ అన్న పదానికి నిర్వచనాన్ని కూడా సమితి ఆమోదించింది.

ఐక్యరాజ్య సమితి జరుపుతున్న ప్రయత్నాల్ని భంగపరిచేందుకు, అవరోధాలు సృష్టించేందుకు కొన్ని దేశాలు ప్రయత్నిస్తున్నాయి. ఐక్యరాజ్య సమితి ప్రణాళికను తిరగరాయాలని యీ దేశాలు డిమాండ్ చేస్తున్నాయి.

ఈ సాకుతో సమితిపునాదులనే పెకలించాలని వారి ఎత్తుగడ. సోషలిస్టు దేశాలు, అనేక వర్ధమాన దేశాలు ప్రణాళికను తిరగ రాయటాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి.

ప్రణాళికలో అనవసరమయిన సవరణలు చేసి, అనవసరమయిన అంశాలు చేర్పడంవల్ల ఐక్యరాజ్యసమితి పటిష్ఠం కాదు

వినిమయదారుల సభ

మార్టేరు, జూలై 21

శాంతి, సంఘీభావ సంఘం అధ్యక్షులు శ్రీ మన్నె గోపాలకృష్ణగోఖలే అధ్యక్షతను అన్ని పార్టీల సంస్థలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రతినిధులతో సభ జరిగింది.

యువజన కార్యదర్శి, శ్రీ వరకాల రమణారావు, శ్రీ టి. సూర్యారావు, దానం, బియ్యం వర్తకుల సంఘం తరపున ఉప్పులపల్లి సూర్యనారాయణ, షేక్ లాల్ సాహెబ్, నూలి సూర్యనారాయణ మూర్తి, పానుగంటి రామారావు, డాక్టరు కె. కె. రామమల్లయ్య అత్యవసర పరిస్థితి సందర్భంలో లోపాలు జరుగకుండా, ప్రభుత్వమే తగు చర్యలు తీసుకోవాలన్నారు.

అనంతరం సభ ప్రతినిధులు 20మందితో వినిమయదారుల కమిటీ ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షులుగా శ్రీ గుడిమెట్ల వెంకట రెడ్డి, కార్యదర్శిగా శ్రీ వరకాల రమణా రావు, సహాయకార్యదర్శిగా శ్రీ కండ్యాల సత్యనారాయణ ఎన్నికయారు.

మార్టేరులో సహకారసంస్థను ఏర్పర చవలసి వుంటుందాను.

అత్యవసర పరిస్థితిని ప్రకటించి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చేపట్టే నిత్యావసరాలు అందుబాటులో ఉంచవలసిన చర్యలు కోరుతూ ఇందిరాగాంధీ ప్రకటించిన 20 అంశాల కార్యక్రమానికి హర్షం వెలిబుచ్చారు.

ఫాసిస్టు వ్యతిరేక సభ

మార్టేరు జూలై 24

రాష్ట్ర శాంతి సంఘీభావ సంఘం పిలుపు మేరకు పశ్చిమ గోదావరిజిల్లా మార్టేరులో శ్రీ కర్రి వెంకటరెడ్డి అధ్యక్షతన యీనెల 20 వ తేదీ యిక్కడ సభ జరిగినది. కాంగ్రెసు, కమ్యూనిస్టు, ఇస్కస్ తదితర ప్రజాసంస్థల ప్రతినిధులు సభలో పాల్గొన్నారు.

ఇస్కస్ ఉపాధ్యక్షులు శ్రీ [illegible] రాజా కాంత్, ఆంధ్ర సంఘీభావ సంఘం అధ్యక్షులు శ్రీ మన్నె గోపాలకృష్ణ గోఖలే, శాంతి సంఘీభావ సంఘం కార్యదర్శి శ్రీ బేగం రామానుజయ్య, ఇస్కస్ కార్యదర్శి శ్రీ వరకాల రమణా రావు, కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ షేక్ లాల్, వెంగళేటి ఉపసర్పంచ్ శ్రీ మేకపాటి సత్తిరెడ్డి, ఇస్కస్ ఉపాధ్యక్షులు డాక్టరు కె. ఆర్. వి. మల్లయ్య, శ్రీ టి. సూర్యారావు, కాంగ్రెసు కార్యకర్త శ్రీ [illegible] సాహెబు ప్రభృతులు మాట్లాడుతూ ఫాసిస్టు శక్తులు ఏ రూపంలోవున్నా, సామ్రాజ్య విద్రోహ శక్తులను అణచివేసి దేశ స్వాతంత్ర్య, సమగ్రతను కాపాడాలన్నారు.

కార్మికుల సంతాపం

పెదవడపూడి జూలై 20

శ్రీ విజయదుర్గ అండ్ [illegible] మిల్లు కార్మికులు శ్రీ గోలి సీతారామస్వామి అధ్యక్షతన సమావేశమై మిల్లు వ్యవస్థాపకులు శ్రీ వల్లభనేని [illegible] మృతికి తమ సంతాపం వ్యక్తంచేసి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

మంగళగిరి కోఆపరేటివ్ బిల్డింగ్ సొసైటి

మంగళగిరి జూలై 23

మంగళగిరి కోఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్, నూతన పాలకవర్గానికి ఇటీవల ఎన్నికలు జరిగినవి.

శ్రీయుతులు గోలి వీరాంజనేయులు (అధ్యక్షులు), దామర్ల కనక మంజురావు, నూతక్కి సత్యయ్య, అంకా మల్లారావు, బొన్నబోయిన [illegible], మోతుకూరి కొండయ్య, [illegible] డైరెక్టర్లుగా ఎన్నికయ్యారు.

శ్రీ యం. వెంకటేశ్వరరావు ఈ ఎన్నికను నిర్వహించారు.

భీమవరం సిని ఉద్యోగుల సంఘం

భీమవరం, జూలై 22

సినిమా ఎంప్లాయీస్ యూనియన్ భీమవరంలో జూలై 14 న శ్రీ గుండా వీరరాఘవులు అధ్యక్షతన సమావేశమై అధ్యక్షులుగా శ్రీ హైదరీ మొహియుద్దీన్, కార్యదర్శిగా శ్రీ పెన్మెత్స [illegible], కోశాధికారిగా గుండా వీరరాఘవులుతో సహా ఏడుగురు సభ్యులతో కమిటీ ఎన్నుకొన్నారు.

ప్రధాని ఆర్థిక ప్రణాళికను [illegible] అమలు జరపాలని [illegible] కోరారు. సినిమా పరిశ్రమకు సంబంధించి [illegible] కార్మిక మంత్రిని కోరుతూ తీర్మానించారు.

రు. 3,500 విలువ గల నోటు పుస్తకాల స్వాధీనం

రాజమండ్రి, జూలై 20

జూలై 13 న దేవీ చౌక్‌లో 4 పుస్తకాల దుకాణాలపై డిప్యూటీ తాసిల్దారు శ్రీ వి. వి. రామారావు తన సిబ్బందితో దాడి జరిపారు. ఆదుకాణాలవద్ద నోటు పుస్తకాల ధరల పట్టిక, ఎలాంటి వివరాలులేని కారణంగా ఆ దుకాణాలలోగల సుమారు 3500 రూపాయల విలువగల నోటు పుస్తకాలను స్వాధీనపరచుకున్నట్లు తెలిసింది.

యువకుని మృతి

రాజమండ్రి, జూలై 21

అంకట్ కోటలో రన్నింగ్ రైలు ఎక్కబోతున్న యువకుడు జారి ప్రమాదానికి గురై అక్కడికక్కడే మరణించాడు.

యువకుడి ఆత్మహత్య

ఒక యువకుడు ఎం.టెక్ [illegible] రైలు క్రింద పడి మరణించాడు. తను పరీక్ష తప్పినందుకు ఆత్మహత్య చేసుకుంటున్నట్లు రాసుకున్న ఉత్తరం దొరికింది. అతనిది కాకినాడ అని తెలుస్తున్నది. పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ దామోదరరావు దర్యాప్తు చేస్తున్నారు.

రోటరీక్లబ్ అంతర్జాతీయ కమిషన్ సభ్యులు

గుంటూరు, జూలై 22

రోటరీక్లబ్ మాజీ ప్రెసిడెంట్ శ్రీ వి. ఉమామహేశ్వరరావును రోటరీ అంతర్జాతీయ కమిషన్ సభ్యులుగా నియమించారు.

భూసంస్కరణల సభ

మేడ్చల్, జూలై 24

మేడ్చల్ తాలూకా [illegible] గ్రామంలో జూలై 13 న కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో భూసంస్కరణల సభ జరిగింది.

ఇబ్రహీంపట్నం తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ డి. వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు.

రాష్ట్ర రైతుసంఘ కార్యదర్శి శ్రీ పూల సుబ్బయ్య భూసంస్కరణల ఆవశ్యకతను గురించి మాట్లాడారు.

ప్రధాని ప్రకటించిన 20 అంశాల కార్యక్రమంలో భాగంగావున్న భూసంస్కరణలను వెంటనే అమలుపరచాలని, పేదలకు సాగుకు భూమి పంచి పట్టాలు యివ్వవలసిందిగా సభ కోరింది.

మునిసిపల్ క్వార్టర్ల ప్రారంభం

నిడదవోలు, జూలై 22

ఈనెల 17న నిడదవోలు మున్సిపల్ సంఘానికి కాలనీలో నిర్మించిన క్వార్టర్సును పబ్లిక్ హెల్త్ చీఫ్ ఇంజనీరు శ్రీ ఎ. వి. ఆర్. కె. శర్మ ప్రారంభోత్సవం చేశారు. తొలుత మున్సిపల్ చైర్మన్ శ్రీ ఎన్. ఎ. పాండురంగనాయుడు స్వాగతం చెప్పారు.

పట్టణ ప్రముఖులు, కమ్యూనిస్టు, కాంగ్రెసు పార్టీల నాయకులు చీఫ్ ఇంజనీరును కలుసుకొని పట్టణంలో [illegible] వెంటనే ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

గ్రాంటేనా జీతాలకు నోచుకోని ఉపాధ్యాయులు

నర్సాపురం, జూలై 22

నర్సాపురం మునిసిపల్ ఉపాధ్యాయులకు గత ఏప్రియల్ నుండి జీతాలు లేవు. మే 12 వ తేదీన 6వ వేతన రూపాయల రెగ్యులర్ స్కేళ్ల టీచర్లకు జీతాల విడుదలకు ప్రభుత్వం గ్రాంటుగా రిలీజ్ చేసినప్పటికి యింతవరకు ఆ డబ్బు ఉపాధ్యాయుల వద్దకు చేరనేలేదు. దానికి సంబంధించిన కాగితాలు ఏలూరులోని డి. ఇ. ఓ. ఆఫీసునుండి జిల్లాట్రెజరీ ఆఫీసుకు, అక్కడినుండి నర్సాపురం మునిసిపల్ ఆఫీసుకు తిరుగుతున్నాయని అధికారులు చెబుతున్నారు.

ఇప్పటికి రెండు నెలలు దాటినా జీతాలు యివ్వకపోవడంలో జరిగిన యీ జాప్యాన్ని గురించి తక్షణం తీసుకొని తక్షణం జీతాలు యిప్పించాలని ఉపాధ్యాయులు కోరుతున్నారు.

ఉపాధ్యాయ ఫెడరేషన్ వినుకొండ సమితి

వినుకొండ, జూలై 22

జూలై 6 న ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ ఫెడరేషన్ వినుకొండ సమితిశాఖ శ్రీ జి. చిన్నయ్యగారి అధ్యక్షతన సమావేశమై శ్రీయుతులు అన్నపురెడ్డి వెంకటసుబ్బారావు అధ్యక్షులుగా, గుజ్జా చిన్నయ్య ఉపాధ్యక్షులుగా, బొల్లినేని కొండయ్య ప్రధాన కార్యదర్శిగా, శ్రీమతి జి. ఎ. ఎలాంజిలిన్ కార్యదర్శిగా, మరో 15 మందితో కార్యవర్గాన్ని ఎన్నుకొంది.

మీ తీర్పు ఏమిటి?
ఆపరేషన్ జరిగాకకూడా ఆమె బ్రతికిందికదా! మరి, అవే ఆఖరిక్షణాలు అని ఎలా అనుకున్నారు? డాక్టర్‌గా మీమీద నమ్మకం లేదా?
న్యాయం మీ పక్షానవున్నా మీ కేసుని సాక్ష్యంపైనే ఆధారపడి భయపడతారు! అంటే-ప్లీడర్‌గా మీమీద మీకు నమ్మకంలేదా?
ముప్పలనేని శేషగిరిరావు సమర్పించు
రవిశంకర్ ఆర్ట్ పిక్చర్స్
బలిపీఠం
ఈస్ట్‌మన్‌కలర్
నిర్మాత వై. సునీల్ చౌదరి
మాటలు స్క్రీన్‌ప్లే దర్శకత్వం దాసరినారాయణరావు
శ్రీసిరింగ్
సొంత డిస్ట్రిబ్యూటర్స్: అనిల్ ప్రభాస్ ఎంటర్‌ప్రైజెస్


జయప్రద మూవీస్
నాకూ స్వతంత్రం వచ్చింది
ఆగష్టు 1 విడుదల!
ఉదయం ఆటతో
ఈస్ట్‌మన్‌కలర్
నిర్మాత. ఎం. ప్రభాకరరెడ్డి
స్క్రీన్‌ప్లే దర్శకత్వం: లక్ష్మీదీపక్
నాలుగుడబ్బులు కొరకై నానాబాధలు పడేవారి పరిస్థితి చూస్తుంటే మీకు ఆవేదన కలుగుతుంది!
3000 సంవత్సరాల నాగరికత మాదే అని గొప్పలు చెప్పుకొనే సమాజం పేదప్రజల మనుగడకు ఏం చేసింది?
పల్లెలవారి ఆనందాలు, వెట్టి వేదాంతాలు, వీరకు ఆనందాన్ని ఇస్తాయి! పల్లెలలో ఇంత హాస్యం ఉంటుందా అని ఆశ్చర్యపోతారు!
నవయుగ

3 వ వారం
మధురమైన పాటలకు కాశ్మీరు రమణీయకతను జోడించి రమ్యంగా చిత్రీకరించిన రంగుల హరివిల్లు!
మీటిచూడు నీహృదయాన్ని పలుకుతుంది బనరాగం!
చూశాను పొద్దంతా వేచాను రాత్రంతా.
రంజిత్ మూవీస్
చీకటి వెలుగులు
ఈస్ట్‌మన్‌కలర్
డైరెక్టర్ ఆఫ్ ఫొటోగ్రఫీ వి.యస్.ఆర్.స్వామి W.I.C.A
సంగీతం చక్రవర్తి
సొంత డిస్ట్రిబ్యూటర్స్: లక్ష్మీకంబైన్స్
కథ-దర్శకత్వం: కె.ఎస్.ప్రకాశరావు
నిర్మాత: కొసూరి రంజిత్‌కుమార్
లక్ష్మీ ఫిలింస్ రిలీజ్



విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్ టి. వెంకటేశ్వరరావు, [illegible] విజయవాడ 520004 1193/67.